



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 1-8-2025 పేజీలు: 23

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


# ఉత్తరాంధ్ర అభివృద్ధికి పాటుపడతా

## జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నాగబాబు



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 31, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర వెనకబడిన ప్రాంతాలు ఉన్నందున ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి పైపు నడిపించే దిశగా జనసేన పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు అన్నారు. స్థానిక సత్య గ్రాండ్ లో అనకాపల్లి జిల్లా అరకు పాడేరు భీమిలి నియోజకవర్గం నుండి జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు తో ప్రత్యేకసమావేశం నిర్వహిం చారు. (తరువాయి 2వ పేజీలో)

## 2న అన్నదాత సుఖీభవ

### రైతుల ఖాతాల్లో నేరుగా జమ



**విశాఖపట్నం, జూలై 31, మేజర్ న్యూస్:** ఆగస్టు 2వ తేదీ జిల్లా లో అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి అన్నదాత (తరువాయి 2వ పేజీలో)

### కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు

## పూర్తి సహకారం



- డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- పేదరిక నిర్మూలనలో భాగంగా పారిశ్రామకవేత్తలంతా పీ-4లో చేరాలని విజ్ఞప్తి

**విశాఖపట్నం, జూలై 31,మేజర్ న్యూస్:** పరిశ్రమల నిర్వహణకు, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, వివిధ (తరువాయి 2వ పేజీలో)



## కలెక్టర్ సారూ.. కరుణించండి సార్..

- అధికారుల నిర్వాకంతో ప్రభుత్వ పథకాలు దూరం..
- పిల్లలకు తల్లికి వందనం అందని వైనం..
- కలెక్టరేట్ వద్ద కన్నీరు పెట్టుకున్న బ్రాహ్మణ కుటుంబం..

**(విశాఖపట్నం/ మేజర్‌న్యూస్)**

వారిది పేదరికంలో ఉన్న బ్రాహ్మణ కుటుంభం.. చాలిచాలని అదాయంతో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న కుటుంభం.. పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు వారి పేదరికానికి చేతోడుగా ప్రభుత్వ పథకాలు తోడవుతాయని కొండఅంత ఆశతో ఆ కుటుంభం ఎదురుచూసింది.. అయితే అధికారుల నిర్లక్ష్యంతో వారికి చేరాల్సిన పథకాలు దూరమయ్యాయి.. వారి ఆశలు ఆడియాశలు అయ్యాయి.. పిల్లల చదువు అవసరాలకు ఉపయోగపడుతుందని వారు బావించే తల్లికి వందనం, పీజు రియంబర్స్‌మెంట్ రానే లేదు.. దీంతో పలు కార్యాలయాలు చూట్టూ ప్రదర్శన చేసిన ఆ కుటుంభం చివరికి జిల్లా కలెక్టరేట్ వద్ద కన్నీరు పెట్టుకున్న ఘటన విశాఖలో చోటుచేసుకుంది. వివరాలు లోకి వేళితే.. సుజాత నగర్ లో నారాయణం శివరామకృష్ణ ప్రసాద్, బాగ్యలక్ష్మి దంపతులు జీవనం సాగిస్తున్నారు. శివరామ కృష్ణ ప్రసాద్ స్థానికంగా ఉన్న చిన్న రెండు ఆలయాల్లో అర్చకునిగా పనిచేస్తున్నారు. (తరువాయి 2వ పేజీలో)



## కమిషనర్ గారూ.. ఫుట్‌పాత్‌లపై దృష్టి సారించండి

- ఫుట్‌పాత్‌లపై యదేచ్ఛగా వ్యాపారాలు
- పట్టించుకోని జీవీఎంసీ అధికారులు
- నగరంలో తిరుగుతున్న వాహనాలు 13 లక్షలు
- ఇందుకు అనుగుణంగా ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయాలి

**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)**

పాదచర్లు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కోకుండా, సురక్షితంగా నడిచి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ లు నగరంలోని ఎక్కడికక్కడ అన్యాక్రాంతం అయిపోయాయి. ఫుట్ పాత్ లపై వ్యాపార కార్యకలాపాలు ముమ్మరంగా సాగిపోతున్నాయి . చాలా చోట్ల దుకాణాలు లో ఉన్న సామగ్రిని ఫుట్ పాత్ లపై పెట్టి పాదచారులు నడవటానికి వెళ్లకుండా చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. మరికొన్నిచోట్ల కనీసం చూడ్డానికి కూడా ఫుట్ పాత్ లు కనిపించడం లేదు అంటే అవి ఏ మేరకు అన్యాక్రాంతమైపోయాయో అర్థం చేసుకోవచ్చు. అధికారులకు గుర్తొచ్చినప్పుడు అంతంత అత్రంగా మాత్రంగా ఆక్రమణలను తొలగించి చేతులు దులుపుకొంటున్నారు. మళ్ళీ మరునాడు నుంచి ఫుట్ పాత్ లపై వ్యాపార కార్యకలాపాలు యధావిధిగా సాగిపోతున్నాయి. జీవీఎంసీ కి కమిషనర్లు వచ్చి వెళ్ళిపోతున్నారు.,కానీ (తరువాయి 2వ పేజీలో)



(మొదటి పేజీ తరువాయి)

## దృష్టి సారించండి




ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపలేకపోతున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. వాహనాల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. పాదచారులు రోడ్లపై నడుస్తుంటే వాహనాలు వారిని ఢీకొంటున్న సంఘటనలు అనేకం. కేవలం విశాఖ నగరంలోని రోడ్డు ప్రమాదాలు గణనీయంగా పెరిగిపోతున్నాయి. దీనికి సంబంధించి విశ్లేషణాత్మక కథనం ఇది.. రోడ్డు రవాణా అథారిటీ లెక్కల ప్రకారం, విశాఖపట్నంలో ఇప్పటివరకు 13 లక్షలకుపైగా వాహనాలు నమోదు అయ్యాయి. వీటిలో దాదాపు 9 లక్షల ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ప్రతి ఏడాది సుమారు 50,000 కొత్త వాహనాలు నగర రోడ్ల మీదకు వస్తున్నాయి. వాహనాల పెరుగుదల కారణంగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. సరైన ఫుట్‌పాత్‌లు, సురక్షిత రోడ్-క్రాసింగ్ వసతులు నగరంలో లేకపోవడం శోచనీయం. ముఖ్య కూడళ్లలో పాదచారుల మౌలిక సదుపాయాలపై విశాఖపట్నం నగర పోలీసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సబ్వేలు లేని కారణంగా వృద్ధులు, విద్యార్థులు సహా వేలాది మంది పాదచారులు ప్రతి రోజూ ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తోంది.

వాహనాల సంఖ్య వేగంగా పెరుగుతున్న నగరంలో, పాదచారుల కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో పౌర సంస్థలు విఫలమయ్యాయని పోలీసు ఉన్నతాధికారులు చెప్తున్నారు.

హనుమంతువాక, వెంకోజిపాలెం, ఇసుకతోట, మద్దిలపాలెం లాంటి జంక్షన్లలో పాదచారుల రద్దీ ఎక్కువగా ఉంది. ఇక్కడ ఫుట్ ఓవర్ లు లేకపోవడం వల్ల పాదచారులు రద్దీగా ఉన్న రహదారులను దాటి ప్రయాణించాల్సి వస్తోంది. ఇది వారి ప్రాణాలకు ప్రమాదాన్ని కలిగిస్తోంది.

'ఇప్పటికే ఉన్న ఫుట్‌పాత్‌లు కూడా ధ్వంసమైపోయాయి లేదా ఆక్రమణకు గురయ్యాయి'.అని ఒక సీనియర్ ట్రాఫిక్ అధికారి తెలిపారు. ఈ పరిస్థితే విద్యార్థులు సహా పాదచారులను ప్రమాదంలోకి నెట్టి వేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### విజ్ఞప్తులు బుట్ట దాఖలు

పోలీసు శాఖతో పాటు, జీవీఎంసీ, నగరపాలక సంస్థలు కూడా పలుమార్లు గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా లాంటి సంస్థలకు విజ్ఞప్తులు చేసినా, సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడం దురదృష్టం. పాదచారులకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటులో ఇంకా ఆలస్యం చేయడం మంచిది కాదు. సంబంధిత శాఖలు తక్షణమే స్పందించాలి. లేకపోతే మరిన్ని అమూల్య ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీస్ కమిషనర్ బాగ్చి హెచ్చరించారు. పెరుగుతున్న భద్రతా సమస్యను పరిష్కరించేందుకు పౌర సంస్థల మధ్య సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన సూచించారు. ప్రస్తుత జీవీఎంసీ కమిషనర్ నగర సమస్యలను ఆకలింపు చేసుకుని, ఆయా సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పుడు ఈ ఫుట్‌పాత్‌ల సమస్యలు కూడా ఆయన పరిష్కరిస్తారని ఆశిద్దాం!

## గున్నతోటవలస గ్రామంలో ఎమ్మెల్యే బేబినాయన చేతులు మీదుగా నూతన ఫించన్లు పంపిణీ: ఎంపిడిఓ



**బొబ్బిలి, జూలై 31: మేజర్ న్యూస్:** మండలం లోని గున్న తోట వలస గ్రామంలో నూతన ఫించన్లు ను ఎమ్మెల్యే బేబినాయన చేతులు మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఫించన్లు ను శుక్రవారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. బొబ్బిలి మండలంలో కోమటిపల్లి గ్రామంలో పి 4 నీడ్ అసెస్మెంట్ సర్వే ను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి పాటుపడతా



ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ప్రత్యేక సమావేశం నిర్వహణకు అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి భీమరశెట్టి రాంకీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతం అంటే తనకు ఎంతో ఇష్టమని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి తన వంతు కృషిగా ముందుగా ఉత్తరాంధ్రలో జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పార్టీలో సీనియర్ నాయకులు మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సలహాలు సూచనలతో అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు. రాష్ట్ర స్థాయి కమిటీల కోసం చెబుతూ ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్వయంగా కమిటీ ఏర్పాటు చేస్తారని అన్నారు నియోజకవర్గంలో కమిటీల కోసం శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జిలు చేస్తారని క్రమశిక్షణ గల పార్టీగా జనసేన పార్టీ నిలవాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. కూటమి పార్టీలైన టిడిపి ,బిజెపితో తమ పార్టీకి 15 సంవత్సరాల పొత్తు ఉంటుందని దీనికి అందరం కట్టుబడి ఉండాలని అన్నారు. కూటమి ఏర్పాటు లో భాగంగా మొట్టమొదట తాను పోటీ చేయాల్సిన అనకాపల్లి ఎంపీ సీటును బిజెపి కు కేటాయించడంతో దానికి కట్టుబడి సీటు వదులుకున్నానని అన్నారు.కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు తగిన గౌరవం లభిస్తుందని ఎక్కడైనా ఎటువంటి సమస్యలు ఉన్న టిడిపి, బిజెపి నాయకులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు ఏ రకంగా జరుగుతున్నాయో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వీటి విషయంలో నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రభుత్వ విజయాలను సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు,ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి సహకారం

విభాగాల అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం జరిగిన డీఐఈపీసీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ అండ్ ప్రమోషన్ కమిటీ) సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యంగా పారిశ్రామిక వాడల్లో మౌలిక సౌకర్యాలు కల్పించటంపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఏపీఐఐసీ ద్వారా కేటాయించిన భూముల్లో నిర్ణీత సమయంలో నిర్వాహకులు పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐలా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు స్పందించిన కలెక్టర్ ఆటోనగర్, ఐటీ హిల్స్ ప్రాంతంలో ప్రత్యేక బస్ స్టాప్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆటోనగర్ ప్రాంతంలో దుమ్ము, ధూళి రేగకుండా యజమానులు, అధికారులు సంయుక్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశ్రామికవేత్తలంతా ప్రభుత్వం సంకల్పించిన పీ-4లో చేరాలని, పేదరిక నిర్మూలనతో తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. దిగువ స్థాయిలో ఉన్న వారిని ఉత్తమ స్థాయికి తీసుకొచ్చేందుకు తోడ్పాటు అందించాలని, ఒక్కో ఇండస్ట్రీ కనీసం 50 కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు. పీ-4 అమలు, దత్తత విషయంలో ఎవరిపైనా ఎలాంటి ఒత్తిడీ ఉండదని, ఇదంతా పూర్తిగా స్వచ్ఛంద కార్యక్రమమని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ఇతర రూపాల్లో కూడా సహాయం అందించవచ్చని పేర్కొన్నారు.

## 2న అన్నదాత సుఖీభవ

సుఖీభవ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తో కలిసి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ విసి కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, అగ్రికల్చరల్ అధికారి అప్పలస్వామి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 2వ తేదీ న అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభించడానికి అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో పండగ వాతావరణం లో నిర్వహించాలని, రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయాల నుండి అన్నదాత సుఖీభవ లబ్ధిదారులను ఎంపిక చేసి వారితో సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు.

## కలెక్టర్ సారూ.. కరుణించండి సార్..

ఒక్కో ఆలయం వారు నెలకు రెండు వేలు చొప్పున్న మొత్తం నాలుగు వేలు రూపాయలు గౌరవ వేతనం అందిస్తున్నారు. నాలుగు వేల రూపాయలతోనే దినదిన గండంగా జీవనం సాగిస్తున్నారు. ఆయన పెద్ద కుమారుని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని, చిన్న అబ్బాయిని ప్రభుత్వ పాఠశాలోనూ చదివిస్తున్నారు.. అయితే శివరామ కృష్ణ తండ్రి నారాయణం పద్మనాభశర్మ నీటిపారుదల శాఖలో ఉద్యోగిగా పనిచేశారు. ఆయన మరణం అనంతరం పెన్షన్‌ను శివరామ కృష్ణ తల్లి అన్నపూర్ణకు వచ్చేది. ఆమె గత ఏడాది మరణించడంతో ఆమె మరణ ధృవీకరణ పత్రాన్ని బాధ్యతగా శివరామకృష్ణ అధికారులకు అందజేసి తన తల్లికి వచ్చే పెన్షన్ నిలిపివేయాలని కోరారు. దీంతో పెన్షన్‌ను నిలిపివేశారు. అలాగే రేషన్‌కార్డులో పేరును తొలగించారు. అంతవరకు బాగానే ఉంది. అయితే ప్రభుత్వ పథకాలు వర్తించే విషయానికి వస్తే స్క్రీనింగ్‌లో అన్నపూర్ణ పేరు తొలగించనట్టు చూపిస్తుంది. దీంతో గత ఏడాది నుంచి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఎటువంటి ఫలితం దక్కలేదు. చివరికి వారి పిల్లలకు ప్రభుత్వం నుంచి వచ్చే తల్లికి వందనం, ఫీజు రియంబర్స్ నిలిచిపోవడంతో శివరామ కృష్ణ సతీమణి కలెక్టరేట్ వద్ద కన్నీరు పెట్టుకున్నారు. సోంత ఇల్లు కూడా లేదని, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమను కలెక్టర్ కరుణించాలని వారు మొరపెట్టుకుంటున్నారు.

# గుక్కెడు నీటి కోసం అలమటిస్తున్న గిరిజనులు

**గుమ్మలక్ష్మీపురం, జూలై 31 (మేజర్ న్యూస్).** గుక్కెడు నీటి కోసం ఆ గ్రామస్తులు పడే వేదన వర్ణనాతీతం. గ్రామంలో ఉన్న ఒకే ఒక్క ఊటబావే వీరందరికీ ఆధారం. వేసవిలో అయితే మరి దారుణంగా ఉండేది వీరి పరిస్థితి. గ్రామానికి దూరంలో ఉన్న గేడ్డలు, సెలముల నీటిని అప్పుడప్పుడు వాడుకునేవారు. అయితే ఇదే నేలబావి వేసవిలో పూర్తిగా ఎండిపోతుంది. వర్షాకాలంలో బురద మయమైన నీటితో నిండుతుంది. గ్రామస్థులకు ఎలాంటి ప్రత్యామ్నాయం లేకపోవడంతో ఆ నీటినే ప్రస్తుతం వినియోగిస్తున్నారు. ఇదంతా గుమ్మలక్ష్మీపురం మండలం, లోవ ముఠా ప్రాంతంలో ఉన్న బాలేసు గూడ గ్రామ గిరిజనుల ఆవేదన. అయితే బాలేశు గూడ గ్రామ గిరిజనులు ఆ బావినే నమ్ముకుని బతుకుతున్న గిరిజనులు ఇప్పుడు జ్వరాల బాధతో మంచాన పడుతున్నారు. గ్రామంలో ప్రతి ఇంటిలోనూ ఒకరు ఆరోగ్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కలుషిత నీటిని తాగడం వల్ల చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.






## చనిపోయిన వారి భార్యలకు పెన్షన్ల మంజూరు



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 31, మేజర్‌న్యూస్:** జిల్లా పరిధిలో ఏప్రిల్ 2019 నుండి నేటివరకు ఎన్టీఆర్ భరోసా పించను పొందుతూ చనిపోయిన వారి భార్యలకు వితంతువు పించను మంజూరు చేసామని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లాకి జూలై 2025 నెల నుండి కొత్తగా 4,596 మందికి వితంతు పింఛన్లు మరియు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న 26 మందికి కలిపి రూ. 1.86 కోట్లులతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ కొత్త పింఛన్లతో పాటు, ఇప్పటికే పింఛన్లు పొందుతున్న 2,53,498 మందికి వివిధ సామాజిక భద్రతా పింఛన్ల రూపంలో రూ.107.04 కోట్లు విడుదల చేశారని తెలిపారు . అనకాపల్లి జిల్లా మొత్తం మీద 2,58,120 లబ్దిదారులకు రూ. 108.91 కోట్లు విడుదల కావడం జరిగిందన్నారు. ఈ పింఛన్లను ఆగస్టు 1వ తేది శుక్రవారం ఉదయం 6.30 గంటలకు మీ ఇంటి వద్దకు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తీసుకుని వచ్చి పంపిణీ చేస్తారని తెలిపారు. ఏదైనా కారణంతో ఆ రోజు పింఛన్ పొందలేని లబ్దిదారులకు ఆగస్టు 2వ తేదీ నాడు కూడా పంపిణీ కొనసాగుతుందని అన్నారు.

# సంక్షేమ హాస్టల్ సమస్యలపై సమరం తప్పదు

**- అనకాపల్లి హాస్టళ్ల బాటలో పానుగంటి చైతన్య హెచ్చరిక**

**- నేడు జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాల సమర్పణ**



**పరవాడ, జూలై 31, మేజర్‌న్యూస్:** అరచేతిని అడ్డు పెట్టి సూర్యకాంతిని ఎలాగైతే ఆపలేరో.. అలాగే తలుపులకు తాళం వేయించి సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారానికై తాము మొదలెట్టిన యుద్ధం ఆపలేరని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య స్పష్టం చేశారు. సంక్షోభంలో కూరుకుపోయిన సంక్షేమ హాస్టళ్ల బండారం బయటపడి ఎక్కడ ప్రజాగ్రహం పెల్లుబుకుతుందోనన్న భయంతోనే కూటమి ప్రభుత్వం తమ కార్యక్రమాన్ని అడ్డుకుంటుందని ఆరోపించారు. తలుపులు మూసినా పోలీసు కేసులు పెట్టినా విద్యార్థులను కలవకుండా, వారి సమస్యలపై పోరు బాట పట్టకుండా తమను ఆపడం ఎవరి తరం కాదని ఆయన ప్రకటించారు. సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పెందుర్తి లంకెలపాలెం లో గల బీసీ హాస్టల్‌ను గురువారం పానుగంటి చైతన్య సందర్శించారు. వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్ ఆధ్వర్యంలో తొలుత హాస్టల్‌ను సందర్శించి తర్వాత అక్కడి విద్యార్థులతో భేటీ అయ్యారు. అక్కడి సమస్యల గురించి స్వయంగా వారినే అడిగి తెలుసుకున్నారు. ఎవరూ అధైర్యపడవద్దనీ సమస్యలు పరిష్కరించేవరకు రాజీ లేని పోరాటం చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పరవాడ వైసిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో పానుగంటి చైతన్య మీడియాతో మాట్లాడుతూ, సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించడం చేతగాని కూటమి ప్రభుత్వం - తమ హాస్టళ్ల బాటకు మాత్రం ఆటంకం కలిగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ తమను హాస్టళ్లలోకి ప్రవేశించనీయ కుండా తలుపులు మూయించేస్తుం దని మండిపడ్డారు. ఆర్డీవో, ఎమ్మార్వో అనుమతి కావాలంటూ జీవో పేరిట అడ్డుకుంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల్లోని సంక్షేమ హాస్టళ్లలో సమగ్రంగా సమస్యలను అధ్యయనం చేసినట్లు పానుగంటి వెల్లడించారు. వాటన్నింటినీ పొందుపరిచి శుక్రవారం ఆయా జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో అయినా కూటమి ప్రభుత్వం సవ్యంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రాజీ లేని సమరం తప్పదని పానుగంటి చైతన్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 85వ వార్డు అధ్యక్షులు పూర్ణానంద శర్మ,సుందరపు అప్పారావు,కర్రి నరసింగ రావు,గంజి సురేష్,అనకాపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు రాయ్ రాజు,హరి హేమంత్,మురళి,తదితరుల విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ దొరల సమాధుల స్థలాలపై వాడి వేడిగా మున్సిపల్ సమావేశం

**- నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి 5 కోట్ల రూపాయల మంజూరు**

**- స్పీకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిల్ సమావేశం**

**నర్సీపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీ సాధారణ సమావేశం గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 సంవత్సరానికి గాను నర్సీపట్నం మున్సిపాలిటీ ఓడిఎఫ్ ప్లస్ కేటగిరీలో రాష్ట్రంలో 30వ స్థానం, జాతీయ స్థాయిలో 553వ స్థానాన్ని సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ జంప సురేంద్ర గారికి సిబ్బందికి కౌన్సిలర్ల తరపున ధన్యవాదాలు తెలిపారు. జరగబోయే స్వచ్ఛ సర్వేలో టాప్ 10లో స్థానం సాధించాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఐదు కోట్ల రూపాయల పనులకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు శాంక్షన్ ఆర్డర్ తీసుకువచ్చారని పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ , వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ కు ధన్యవాదాలు తెలిపారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ అనకాపల్లి వారి నిధులతో సుమారు కోటి రూపాయల అభివృద్ధి పనులకు మంజూరు చేసినందుకు వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ బ్రిటిష్ దొరల సమాధుల వద్ద తలెత్తిన వివాదంపై మాట్లాడుతూ సమాధుల స్థలాలలో నిర్మిస్తున్న కట్టడాలకు మున్సిపల్ పర్మిషన్ ఉందా లేదా అని కమిషనర్ను అడిగారు. దానికి బదులుగా కమిషనర్ మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం అక్కడ పరజాలను తొలగించామని స్థలాలు కు పట్టాలు ఉన్నాయంటూ కొంతమంది హైకోర్టును ఆశ్రయించగా లంచ్ మోషన్ లో చర్చించారని మున్సిపల్ స్టాండింగ్ కమిటీ ఉత్తర్వుల



మేరకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దని తెలియజేయగా చర్యలు తీసుకోలేదని కోర్టు ఉత్తర్వులు వచ్చిన వెంటనే చట్టప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సురేంద్ర తెలిపారు. కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు మాట్లాడుతూ, బ్రిటిష్ సమాధుల వద్ద 2010లోనే అధికారులు 19 సెంట్లను సమాధుల కోసం కేటాయించారని, పూర్తి అవగాహన లేకుండా వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు అనవసర ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం అక్కడ వ్యాపారస్తులు ఒక్క సెంటు అదనంగా వదిలిపెట్టి మిగిలిన స్థలంలోనే నిర్మాణం చేపట్టారని తెలిపారు. గతంలో రోడ్డు వెడల్పు పేరుతో అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం అన్యాయంగా షాపులు తొలగించిందని, ఎన్టీఆర్ స్టేడియం వద్ద మున్సిపల్ షాపులు కూడా అలాగే తొలగించారని గుర్తు చేశారు. ఈరోజు అదే నేతలు వ్యాపారులకు షాపులు కట్టకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. అంతేగాక, టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా పై అంతస్తులు నిర్మించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు సమావేశంలో డిమాండ్ చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే అనేక భవనాలు టౌన్ ప్లానింగ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ దొంగ ప్లాన్లతో నిర్మించబడ్డాయని ఆరోపించారు.

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు**

# అరుగుల్ల కొండబాబు మృతి



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 31, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలం బిఆర్టి కాలనీలో నివాసం ఉంటున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఆరుగుళ్ల కొండబాబు గురువారం తెల్లవారుజామున బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. ఈయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. 35 సంవత్సరాలుగా కాలనీలో కాన్వెంట్ నిర్వహిస్తున్నారు. అలాగే బిజెపి పార్టీలో జిల్లా స్థాయిలో కీలకంగా వ్యవహరించేవారు. ప్రస్తుతం ఆయన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. అలాగే ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల నిర్వహించేవారు. ఈయన భగవంతుడు సాయి బాబా భక్తులు కావడంతో ప్రతియటా నవంబర్ 23న భారీగా అన్న సమారాధన నిర్వహించేవారు. కొండబాబు పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు, బిజెపి నాయకులు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ విక్రమ్, కొణతాల అప్పలరాజు, పీల మురళి, రమేష్ గొర్లి రామ్ నాయుడు ఓరుగంటి నాగమణి, స్వరూప్, నర్సింగ్ యాదవ్, మారిసెట్టి భాస్కరరావు, దొడ్డి భరత్, కర్రీ లీలా నాయుడు, ఆళ్ల గౌతం, స్థానిక నాయకులు ఎల్లపు వెంకట్రావు, మల్ల శ్రీను, భద్ర సత్యనారాయణ, బుద్ధ నాగేష్, బెజవాడ బాబ్జి పాల్గొన్నారు.

## 2,19,503 మందికి అన్నదాత సుఖీభవ



- **రైతుల ఖాతాల్లో జమ కానున్న రూ.148.35 కోట్లు**
- **ఆగస్ట్ 2న జిల్లా వ్యాప్తంగా పంపిణీ**
- **అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమీక్ష**

**విజయనగరం, జూలై 31, మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకం క్రింద జిల్లాలోని 2,19,503 మంది రైతులకు లబ్ది పొందనున్నారు. ఆగస్టు 2వ తేదీన జిల్లా వ్యాప్తంగా పంపిణీకి ప్రభుత్వం 148.35 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. ఇందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకంపై గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పంపిణీకి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకంలో రాష్ట వాటా కింద రైతులకు 5 వేల రూపాయలు చొప్పున, కేంద్రం వాటా కింద పిఎం కిసాన్ ద్వారా 2 వేల రూపాయలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేసారు. జిల్లాలో ప్రతి గ్రామ సచివాలయంలో సభ పెట్టి లబ్ది దారులకు అందజేయాలని చెప్పారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం ఉద్దేశ్యం గురించి వివరించాలని, ప్రభుత్వం రైతులకు చేస్తున్న సహాయాన్ని, వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వల్ల కలిగే లబ్ది, మారుతున్న ఆహారపు అలవాట్లకు తగ్గట్లు పంటలు పండించడం వంటి విషయాలను విస్తృతంగా ప్రచారం చేయుటానికి కరపత్రాలను పంపిణీ చేయాలని సూచించారు. నియోజకవర్గంలో జరగబోయే కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. జిల్లాస్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో కేఆర్ఆర్సి ప్రత్యేక కలెక్టర్ మురళి, జిల్లా వ్యవసాయాధికారి తారక రామారావు, లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ రమణమూర్తి, జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ అధికారిణి శారద, జిల్లాపరిషత్ సిఈఓ బివి సత్యనారాయణ, సిపిఓ పై.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఖేల్ కూద్ పోటీల్లో శిశుమందిర్ విద్యార్థుల ప్రతిభ



**నెల్లిమర్ల, జూలై 31, మేజర్ న్యూస్:** విద్యాభారతి, శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి విజయనగరం జిల్లా ఖేల్ కూద్ పోటీల్లో నెల్లిమర్ల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మామిడిపల్లి పాఠశాలలో ఈనెల 29న నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచారు. పతివాడ పైడినాయుడు 600 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, హై జంప్, యోగా పోటీల్లో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. మీసాల లావణ్య 400 మీటర్ల పరుగు పందెం, హై జంప్ లో ప్రథమ, లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానంలో నిలిచారు పెదకాడ రిషి 400 మీటర్ల పరుగు పందెంలో, నక్కాన వినయ్ 100 మీటర్ల పరుగు పందెంలో, కోలా సుధీర్ 200 మీటర్ల పరుగు పందెంలో, అదపాక వెంకటేష్ లాంగ్ జంప్, ముదుమంచి కుర్మారావు కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించారు. బాలికల విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో బొద్దాల పూజిత ప్రథమ, 200 మీటర్ల రన్నింగ్ లో తాళ్ళపూడి దీక్ష ద్వితీయ, తుపాకుల యశోద హై జంప్ లో ద్వితీయ స్థానంలో నిలిచారు. యోగాలో నడుపూరు మోక్షాయని ప్రథమ, గడిదీసి ఆశదీప్తి ద్వితీయ, ఖోఖోలో ఇక్షిత జట్టు ద్వితీయ స్థానం సాధించారు. వీరిని పాఠశాల హెచ్ ఎం శ్రీనివాసరావు, పాఠశాల సమితి ప్రబంధకారిణి కార్యదర్శులు కందర్ప మురళీకృష్ణ, రొంగలి సత్యం, ఉపాధ్యాయులు అభినందించారు.




## జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయ సేవలు అమోఘం: డీఈవో



**పూసపాటిరేగ, జూలై 31, మేజర్ న్యూస్:** జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుడు కమలనాబరావు అందించిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని జిల్లా విద్యాధికారి మాణిక్యాల నాయుడు అన్నారు. మండలంలోని కుమిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు విడతల్లో 16 ఏళ్ల పాటు సుదీర్ఘంగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా సేవలందించిన పద్మనాభ రావును డిఇఓ మాణిక్యాల నాయుడు, ఎంపీపీ ప్రతినిధి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కార కార్యక్రమం గురువారం ఉపాధ్యాయుల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి మాణిక్యాల నాయుడు మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుడిగా కమలనాభరావు ఎంతోమంది విద్యార్థులను ఆసక్తి ఉన్న వివిధ రంగాల క్రీడాకారులుగా తీర్చిదిద్ది గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయస్థాయి వరకు విద్యార్థులను తయారు చేయడం ఆనందదాయకమన్నారు. సుదీర్ఘకాలంగా ఎంతోమంది నిష్ణాతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దిన కమలనాభరావు పదవి విరమణ చెందినప్పటికీ వారి సేవలను ఆసక్తి ఉన్న విద్యార్థులకు అందించే విధంగా సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా కమలనాభరావుకు సూచించారు. ఎంపీపీ ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుడిగా కమలనాపరావు అందించిన సేవలు మరువలేనివి అన్నారు. పాఠశాలకు క్రమం తప్పకుండా ఉదయం 7 గంటలకే చేరుకొని విద్యార్థులకు ఆసక్తి ఉన్న క్రీడల్లో ప్రాక్టీస్ చేయించడం వారిని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి వరకు క్రీడా ప్రావీణ్యత సాధించే విధంగా తర్ఫీదులను ఇవ్వడం అమోఘం అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ పొందినప్పటికీ ఆసక్తి ఉన్న విద్యార్థులకు క్రీడా ప్రావీణ్యత సాధించే విధంగా మరికొన్నాళ్లు సేవలను అందించాలని ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతినిధి వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం సన్మాన గ్రహీత కు డీఈవో మాణిక్యాల నాయుడు తో పాటు ఎంపీపీ ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు, ఏఎంసీ ఎక్స్ చైర్మన్ ముత్యాల రెడ్డి, సర్పంచ్ మామిడి అప్పయమ్మ, సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానాన్ని నిర్వహించారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**బొబ్బిలి, జూలై 31, మేజర్ న్యూస్:** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బొబ్బిలి పట్టణ సిఐ కె. సతీష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు విజయనగరం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ వకుల్ జిందాల్ వారు సంకల్ప రథం ను బొబ్బిలి పోలీస్ స్టేషన్ కి పంపించి కాలేజ్ లు స్కూల్ వద్ద పిల్లలకు గంజాయి మాదక దృవ్యాల వినియోగం వలన కలుగు చెడు ప్రభావాల గురించి తెలియ పరచమని ఆదేశాలు ఇచ్చారు. బొబ్బిలి పట్టణ సిఐ కె. సతీష్ కుమార్ గురువారం ఉదయం బొబ్బిలి పట్టణం లో గల శ్రీచైతన్య కాలేజీ వద్ద మరియు మున్సిపల్ హైస్కూల్, గొల్లపల్లి లో సంకల్పం రథం ద్వారా వీడియో క్లిప్ ద్వారా మాదక ద్రవ్యాలు పై పోరాటం చేయు దిశగా గంజాయి, మత్తు పదార్థాలు వాడడము వలన యవత తన బంగారు భవిష్యత్ ను ఏ విధముగా పాడు చేసుకుంటున్నది తెలిపారు. గంజాయి మత్తుపదార్థాలు బారిన పడకుండా తగు జాగ్రత్త ల గురించి తెలియపరిచారు.

## ఎయిర్‌పోర్టు రావడమే వారికి శాపమా?





- **విద్యార్థుల భవితవ్యంతో ఆటలా**
- **బైరెడ్డిపాలెం పాఠశాల స్థల సేకరణలో అధికారుల వింత పోకడలు**

**భోగాపురం, జూలై 31, మేజర్ న్యూస్:** భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రాకతో కొన్ని ప్రాంతాల్లో విద్యార్థుల భవితవ్యం అగమ్య గోచరంగా మారింది. మండలంలోని బైరెడ్డిపాలెంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తొలగింపు పై ఇటు ఉపాధ్యాయులు, అటు రెవిన్యూ అధికారులు సైతం బిత్తర చూపులు చూడడమే తప్ప వారికి ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి ఎదురైంది. అదే గ్రామంలో ప్రభుత్వ స్థలాలు కరువడంతో విమానాశ్రయ నిర్మాణానికి కేటాయించిన భూములో ఈ పాఠశాల తొలగింపునకు ఆదేశాలు జారీ అయిన సంగతి తెలిసిందే. అయితే అప్పటి రెవిన్యూ అధికారులు ఇదే గ్రామంలో పాఠశాల నిర్మాణానికి సుమారు 20 సెంట్లు పైగా స్థలాన్ని కేటాయించడం వాస్తవమే. అయితే ఆ స్థలం గెడ్డ పోరంబోకుగా రికార్డుల్లో నమోదవడంతో భవిష్యత్తులో భవన నిర్మాణం జరిగితే వాల్టా యాక్ట్ క్రింద ఎవరైనా పిటీషన్ పెట్టినట్లయితే అప్పుడు భవన నిర్మాణం పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదే క్రమంలో ఇలా జరిగిన సందర్భాలు అనేకంగా ఉండడంతోనే విద్యాశాఖ అధికారుల ఆలోచనలు ఏమి చేయాలో అర్థం కావడం లేదు. దీనిపై రెవెన్యూ అధికారులు సైతం ఒక క్లారిటీగా స్థలం మీదే దీనిపై భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు అన్న హామీ ఇవ్వకపోవడంతో విద్యార్థుల భవితవ్యంపై ఆటలాడు కుంటున్నారా అన్న సందేహాలు రాక తప్పడం లేదు. ఇప్పటికైనా రెవిన్యూ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించి ఒడిదుడుకుల మధ్య ఉన్న విద్యారంగాన్ని కొలిక్కి తీసుకురావాల్సిన అవసరం రెవెన్యూ శాఖపై ఎంతైనా ఉంది.

## ఊరిస్తూ.. ఉసురుమంటూ

- **అందని ద్రాక్షలా మారిన తపాలా శాఖ స్థల సేకరణ**
- **నిధులు కేటాయించినా స్థల సేకరణపై వీడని సందిగ్ధత**



**భోగాపురం, జూలై 31, మేజర్ న్యూస్ :** భోగాపురం మండల కేంద్రంలో తపాలా శాఖకు కేటాయించిన పది సెంట్లు స్థలాన్ని జిల్లా తపాలా శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. ఏడాది నుంచి ఆయా శాఖాధికారులు వస్తున్నారు వెళ్తున్నారే తప్ప స్థల నిర్ధారణ ఎంతవరకు జరిగిందనే ఆలోచనలో మదన పడుతున్నారు. ఇప్పటికే ఆయా శాఖ ద్వారా భవన నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు జరిగిందంటూ చెప్పుకొస్తున్న తపాలా శాఖాధికారులకు స్థల సేకరణ తలనొప్పిగా మారిందంటూ మరోసారి సంబంధిత అధికారులే ఆ నోటా ఈ నోటా చెప్పుకొస్తున్నారు. ఏది ఏమైనా గురువారం మండల సర్వేయర్ మధుకేశ్వరరావు తాసిల్దార్ రమణమ్మ ఆదేశాలు మేరకు ఆ స్థలాన్ని మరొక్క మారు ఆయా జిల్లా శాఖ అధికారులకు చూపించి హద్దులు తేల్చి చెప్పారు. భోగాపురం లో విమానాశ్రయం రాకతో అన్ని హంగులతో కూడిన అధునాతన తపాలా శాఖ కార్యాలయం కట్టేందుకు అధికారుల నిర్ణయం ఎంతవరకు సఫలం అవుతుందో వేచి చూడాల్సిందే.




## రైతులను, మహిళలను,యువతను మోసం చేసిన చంద్రబాబు: తిలక్

**- నౌపడలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ**

**- బాబూ మోసాలపై ర్యాలీ**





**సంతబొమ్మాళి, జులై 31, మేజర్‌న్యూస్:** రైతులను,యువతను, మహిళలకు చంద్రబాబు నాయుడు మోసం చేసి తీవ్రమైన ఇబ్బందుల్లోకి నెట్టారని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. గురువారం సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామంలో స్థానిక సర్పంచ్ పిలక రవికుమార్, పీరుపల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు బుడ్డ మోహన్ రెడ్డి అధ్యక్షతన బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ పేరాడ తిలక్ పాల్గొని మహిళలతో,రైతులు తో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి రైతులు,మహిళల సంక్షేమానికి నిరంతరం పాటు పడ్డారని, చంద్రబాబు ఎన్నికల్లో అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారని అన్నారు. ఎన్నికలు జరిగి సుమారు ఏడాదిన్నర గడుస్తున్నా ప్రజా సంక్షేమానికి సంబంధించిన పథకాలు ఏవి అమలు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. తెలుగుదేశం నాయకులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపైన గ్రామంలో ర్యాలీ నిర్వహించి చంద్రబాబు ఇచ్చిన హామీలు, చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి జడ్పీటీసీ సభ్యులు పాల వసంత రెడ్డి,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, జిల్లా కార్యదర్శి ఎన్ని మన్మధరావు, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపీపీ నక్క భీమారావు, మహిళా అధ్యక్షురాలు.జోగి రాములమ్మ, మార్పు నాగభూషణం, ఎంపీటీసీ లోపింటి రాములు, ఎంపీటీసీ బచ్చల సుధాకర్, వైస్ సర్పంచ్ వాడరేవు రవికుమార్,మాజీ ఏఎంసి చైర్మన్ సుగ్గు రామిరెడ్డి,జీరు బాబురావు,పాల మహేష్ , సూరాడ రాజారావు,అంగ మల్లీష్,రేయ్య ప్రసాద్ రెడ్డి,బసకల.సీతారాం,నీలాపు రామారావు, తై.నారాయణ,పంగ రామయ్య, వాడరేవు సింహాచలం,శ్రీరాములు. నీలాపు లింగరాజు, నీలకంఠం,వాడరేవు చిరంజీవిలు వాడరేవువాసు,వైస్సార్సీపీ సోషల్ మీడియా కన్వీనర్, తిప్పాన మణికంఠ రెడ్డి, వైఎస్ఆర్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీలన్నింటిని అమలుచేస్తున్నాం!

**సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి**

**సారవకోట, జూలై 31, మేజర్‌న్యూస్:** ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం క్రమంతప్పకుండా అమలుచేస్తుందని సారవకోట మండల టీడీపీ



అధ్యక్షులు %&% క్లస్టర్-6 ఇంచార్జి కత్తి'రి వెంకటరమణ అన్నారు. స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాలు మేరకు ఉదయం 6-00 గంటల నుండి 11-00 గంటల వరకు ఆవలింగి గ్రామం లో 120 గృహాలు మరియు మధ్యాహ్నం 2-15నిముషాలు నుండి 7-30 వరకు చీడిపూడి (బూత్ నెంబర్ 178) 120 గృహలకు స్వయంగా వెళ్లి "మై టీడీపీ యాప్"లో స్వపరిపాలనలో తొలి అడుగు రిజిస్ట్రేషన్ చేయటం జరిగింది. సీఎం చంద్రబాబు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమల్లోభాగంగా ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని సీఎం చంద్రబాబు దర్శిలో ప్రారంభిస్తారని చెప్పారు. ఇదే నెల 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే రూ.2,800 కోట్లు రూపాయలు వృద్ధులకు, దివ్యాంగులకు నెలకు కేటాయించి ఇచ్చిన మాట ప్రకారము అమలు చేయడము,అర్హత ఉన్న వారికీ 3 ఉచిత గ్యాస్ సిలిండర్స్ సంవత్సరానికి రూ.2601 కోట్లు కేటాయింపు,తల్లికి వందననం ద్వారా 78 లక్షలు మందికీ రూ. 15,000 ఒక్కొక్కరికి,దీంతో సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు పూర్తిగా అమలుచేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని సారవకోట కూడా మండల టిడిపి అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ అన్నారు.

## అక్రమాలకు అధికార పార్టీ నేతలు వత్తాసు

**వైసీపీ పార్టీ నేత బూర్లె శ్రీనివాసరావు**



**కొత్తూరు, జులై 31, మేజర్‌న్యూస్:** అక్రమాలకు పాల్పడుతున్న వారికి అధికార పార్టీ నేతలు వత్తాసు పలుకుతూ చర్యలు తీసుకోకుండా అడ్డుకొంటున్నారని వైసీపీ నేత బూర్లె శ్రీనివాసరావు అన్నారు. మెట్టూరు బిట్ వన్ వంశధార నిర్వాసిత కాలనీ కి చెందిన రౌతు వేనమ్మ బినామీ పేరు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు నిర్మించు కొన్నారని బూర్లె ఆరోపించారు.అక్రమ కట్టడం చేపట్టిన వ్యక్తికీ గాజుల కొల్లివలస పట్టా పొందారని అన్నారు. ఈ వ్యక్తి మెట్టూరు బిట్ వన్ లో ఆక్రమించు కొన్న స్థలంలో నిర్మించిన భవనానికి తప్పుడు పత్రాలు సమర్పించి విద్యుత్ కనెక్షన్ పొందారని అన్నారు.సమాచార హక్కు చట్టం క్రింద రెవిన్యూ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు ప్రభుత్వం పట్టా మంజూరు చేయలేదని వెళ్ళడైందని అన్నారు. మెట్టూరు బిట్ వన్ కార్యదర్శిగా పనిచేస్తూ బదిలీ పై వెళ్లిన కార్యదర్శి ఇచ్చిన విద్యుత్ మీటరు తొలగించాలని ఎలక్ట్రీకల్ ఎ ఇ కి వ్రాతపూర్వకంగా వ్రాసినా విద్యుత్ కలెక్షన్ తొలగించలేదని అన్నారు. విద్యుత్ కనెక్షన్ అక్రమమని తేలినా అధికార పార్టీ నేతల అండతో తొలగించడం లేదన్నారు.



## కూటమితోనే సంక్షేమం, అభివృద్ధి'

**మెలియాపుట్టి, జులై 31, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని శ్రీకాకుళం పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలం మర్రిపాడు కె. గ్రామములో జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే సంక్షేమాన్ని అభివృద్ధి చేశామని, మరో నాలుగేళ్లలో పూర్తిస్థాయిలో అందిస్తామని వివరించారు. త్వరలోనే ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. వైసిపి ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు మాధవరావు ,కామాక్షి పండా విష్ణు పండా, రామారావు మున్నా, కృష్ణ, సుందర్ రావు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగస్తులను సత్కరించిన జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, జూలై 31, మేజర్‌న్యూస్:** సుదీర్ఘకాలం జిల్లా పోలీసు శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి పోలీసు ఉద్యోగి ఉద్యోగ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సంతోషం గా శేష జీవితాన్ని గడపాలని, జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి కోరారు.జూలై 31, గురువారం ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీసు ఉద్యోగస్తులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఘనంగా సన్మానం చేసి, ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేసి,పూలమాలలతో సత్కరించారు.

ఇన్స్పెక్టర్ శ్రీ సిహెచ్. రాజశేఖర్( వి.ఆర్ - శ్రీకాకుళం),2)సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీ ఎన్.వెంకటరమణ (PCR- శ్రీకాకుళం),3) శ్రీ ఎం.చంద్ర రావు (కాశీబుగ్గ - శ్రీకాకుళం), అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు,4) శ్రీ ఆర్.కూర్మారావు(కవిటి - శ్రీకాకుళం), 5) డి.నిర్మల ( హిరమండలం - శ్రీకాకుళం) అను వారు సుదీర్ఘ కాలం పోలీస్ డిపార్ట్మెంట్ లో మంచి క్రమశిక్షణతో సేవలు అందించి, అధికారులచే ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సుమారు 35 ఏళ్ళు పోలీసు ఉద్యోగులు గా ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించిన వారికి సమాజం లోఎప్పుడూ గౌరవం లభిస్తుందని జిల్లా ఎస్పీ కొనియాడారు. సర్వీసులో అనేక ఒడిదుడుకులు, ఒత్తిడిలు ఎదుర్కొని, ఉద్యోగానికి, కుటుంబానికి సమాన తూకంగా వేసుకొని క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అనేది చాలా గొప్ప విషయం అని ఎస్పీ తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం లభించిన ప్రతి ప్రయోజనాన్ని, ప్రతి రూపాయిని ప్రణాళిక బద్ధంగా ఖర్చుచేసి, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. పోలీస్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా ఎస్పీ కొనియాడుతూ, హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసినారు. పదవి విరమణ పొందిన తర్వాత డిపార్ట్మెంట్ పరంగా ఏ అవసరం ఉన్నా సరే స్వయంగా వచ్చి నన్ను నేరుగా కలవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు కెవి. రమణ, పి. శ్రీనివాసరావు, పరిపాలన అధికారి సి.హెచ్ గోపీ నాథ్, ఆర్.ఐ కె నర్సింగ రావు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ కృష్ణం నాయుడు, ట్రెజరర్ భుజంగరావు, జగదాంబ, పోలీసుల సిబ్బంది,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఏడాదిలో 80 శాతం హామీలు నెరవేర్చాం

## భీమిలి ఎమ్మెల్యే గంటా



భీమిలి, జులై 31, మేజర్‌న్యూస్: ఏడాదిలోనే 80 శాతం హామీలు నెరవేర్చడమనేది ఒక చరిత్రగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారంలో భాగంగా గురువారం భీమిలి మండలం టి. నగరపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఆయన ప్రజలను కలుసుకున్నారు. నియోజకవర్గానికి కొత్తగా 768 వితంతువు పెన్షన్లు మంజూరయ్యాయని.. ఇదేవిధంగా అర్హత గల ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని చెప్పారు. 2014-19 లో మంత్రిగా, ఎమ్మెల్యేగా రూ. 4,700 కోట్లతో భీమిలిని అభివృద్ధి చేశానని.. ఈసారి కూడా అందుకు ధీటుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించేలా అన్ని చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో జెడ్.పి.టి.సి. గాడు వెంకటప్పడు, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్. రాజు, సరగడ అప్పారావు, తమ్మిన సూరిబాబు, పొట్నూరి రాము, లక్ష్మణ్, గుడ్డాల ఎల్లయ్య, పోతిన సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మిలీనియం అప్టిట్యూడ్ & కోడిరగ్ టెస్ట్ (మ్యాక్ట్) - 2025



విశాఖపట్నం, జూలై 31, మేజర్ న్యూస్: "అప్టిట్యూడ్ టెస్టులు మన అందరిలో ఉన్న సహజ ప్రతిభ, బలాలు మరియు పరిమితులను బయటపెడతాయి" అని మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరదా రవి కుమార్ అన్నారు. గురువారం నాడు ద్వారకానగర్ బ్రాంచ్లో "మిల్లేనియం అప్టిట్యూడ్ & కోడిరగ్ టెస్ట్ (మ్యాక్ట్) - 2025" పోస్టర్ను ఆవిష్కరిస్తు, ఇలాంటి పరీక్షలు విద్యార్థుల ఆలోచనా స్థాయిని పెంపొందిస్తాయని, తద్వారా వారు పోటీ పరీక్షలను సులభంగా అధిగమించగలరని తెలిపారు. ప్రొఫెషనల్ నాలెడ్జ్తో పాటు క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ను కూడా విద్యార్థులు మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. (మ్యాక్ట్) అనేది ఇప్పటివరకు మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే మిల్లేనియం అప్టిట్యూడ్ టెస్ట్ కు అప్డేటెడ్ వెర్షన్ అని వివరించారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా కంప్యూటర్ స్ట్రీమ్ విద్యార్థుల కోసమై కోడిరగ్ టెస్టు కూడా ప్రవేశపెట్టామని చెప్పారు. ఆమెజాన్, టెస్లా, టీసీఎస్, ఇన్ఫోసిస్ తదితర అంతర్జాతీయ కంపెనీలు ఇంటర్వ్యూకు ముందు అప్టిట్యూడ్ టెస్టను నిర్వహిస్తున్న నేపథ్యంలో, (మ్యాక్ట్) వంటి పరీక్షలు విద్యార్థులు తమ స్థాయిని తెలుసుకోవడానికి ఉత్తమ అవకాశం అని వివరించారు.

గత సంవత్సరం సుమారు 5500 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనగా, 1000 మంది విద్యార్థులు మెరిట్ స్కాలర్షిప్లకు ఎంపికయ్యారన్నారు మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ హెచ్.ఆర్ మేనేజర్ శ్రీమతి బి. దివ్య జ్యోతి అన్నారు. ఈ సంవత్సరం (మ్యాక్ట్) 2025 లో అర్హత సాధించిన విద్యార్థులకు రూ. 50 లక్షల విలువైన స్కాలర్షిప్లు అందించబడతాయని ఆమె ప్రకటించారు. పరీక్షలు అనుసూచించిన షెడ్యూల్ ప్రకారం కళాశాలలలో మరియు ఆగస్టు 2 నుండి సెప్టెంబర్ 28, 2025 వరకు ప్రతి శనివారం మరియు ఆదివారం మిల్లేనియం క్యాంపస్లో నిర్వహించబడతాయని వివరించారు.

పరీక్షలో పాల్గొనదలచిన అభ్యర్థులు ఆగస్టు 1 నుండి millenniumsoftsol.com/mact వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఇతర సమాచారం కోసం 92487 53106, 91540 84157 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో సంతోష్ (బిడిఎం), అశోక్ (బిడిఈ) మరియు ఇతరులు పాల్గొన్నారు.

## కేర్ హాస్పిటల్‌లో సంఘం హెల్త్ కార్డు ప్రారంభం



ఆరిలోవ, జూలై 31, మేజర్ న్యూస్: విశాఖ ప్రజలకు రాయితీలతో కూడిన మెరుగైన వైద్యం అందించడానికి ఆరిలోవ కేర్ ఆస్పత్రి 'సంఘం' పేరుతో పేషెంట్ మెంబర్ షిప్ హెల్త్ కార్డు గురువారం ఉదయం ప్రారంభించింది. ఈ కార్డు ఆవిష్కరించిన అనంతరం కేర్ ఆస్పత్రిలో ఏర్పాటును విలేకరుల సమావేశంలో కేర్ సి ఓ ఓ మైక్ చౌదరి మాట్లాడుతూ హైదరాబాద్, ఇండోర్ కేర్ ఆస్పత్రిలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ సంఘం కార్డు రోగులకు ఎంతగానో దోహద పడిందన్నారు. నేటి ఆధునిక జీవనశైలి, అలవాట్లు కారణంగా రోగాలు విజృంభిస్తున్నాయని అన్నారు. ఈ కారణంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడానికి అనువుగా ప్రత్యేక రాయతి తో కూడిన హెల్త్ కార్డును అందుబాటులో తెచ్చామన్నారు. ఈ కార్డు పొందిన లబ్ధిదారులు మొదటిసారిగా ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ పొందవచ్చని అలాగే నిరంతరంగా 20 శాతం ల్యాబ్ టెస్టులపై, మందులపై 15% రాయికి హామ్ ఇస్తామన్నారు. అలాగే ఆసుపత్రికి ఐదు కిలోమీటర్లు పరిధిలో ఉచిత అంబులెన్స్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు పాల్గొన్నారు.

## 13 వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు



ఆరిలోవ, జులై 31, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, తూర్పు నియోజకవర్గం 13వ వార్డులో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా లక్ష్మీ నగర్ లో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీ నగర్ లో జరుగుతున్న కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచిన సందర్భంగా వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని, సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాస్, అడ్డూరి రమణ, వడిసెల శ్రీను, వెంకటేష్,కనకల.శ్రీను మాధవ్ సాహు పాల్గొన్నారు.

## సమస్యలపై జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత

### - కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి




ఆరిలోవ, జూలై 31, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 10 వ వార్డులో సమస్యలపై స్థానిక వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి మధురవాడ జీవీఎంసీ జోన్ - 2 కార్యాలయంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ని కలిసి వార్డులోని 28 ,33 సచివాలయాలు వార్డు పరిధిలో కాకుండా పక్కా వార్డులో ఉండడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని సచివాలయంలో స్టాఫ్ కొరత వల్ల సచివాలయం సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కమిషనర్ స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# స్టాండింగ్ కమిటీలో జనసేనకు స్థానం లేకపోవడం అన్యాయం



విశాఖపట్నం, జూలై 31, మేజర్ న్యూస్: విశాఖ జివిఎంసి లో స్టాండింగ్ కమిటీలో జనసేన పార్టీ కు స్థానం లేకపోవడం దారుణం జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 14 సీట్లు ఉన్న కూటమి పొత్తులో భాగంగా 3 సీట్లు కేటాయించాలి కానీ ఒక్కటి కూడా ఇవ్వకపోవడం శోచనీయం జనసేన నుండి ఒకరు స్టాండింగ్ కమిటీకి పోటీ చేసేందుకు నామినేషన్ వేస్తే అది కూడా విరమించుకోవాలని కోరడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందిఅయన అన్నారు. జనసేన నాయకులకు పదవులు కల్పించడంలో కుట్ర దాగి వుందని అనుమానం వ్యక్తం చేశారు. జిల్లా నాయకత్వ లోపం కనబడుతోందని వైసిపి కోవర్టులు కారణంగా ఇలాంటి పరిస్థితి దాపురించింది తెలిపారు. పార్టీ లో ఉన్న వారికి సముచిత స్థానం ఇస్తాం. ఫ్లోర్ లీడర్ పై లేని పోనీ ఆరోపణలు చేయడం దారుణం అంటూ జనసేన కార్పొరేటర్లుగా జివిఎంసి లో జనసేన వాణి వినిపించాం. జనసేనలో జగన్ సేన నాయకులు వున్నారు. వైసిపి నాయకులు రాజకీయ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. విశాఖ కూటమిలో జనసేన కు అన్యాయం జరుగుతోంది. జనసేనకు అన్యాయం చేయాలని చూస్తే జనసైనికుడిగా ఊరుకునేది లేదు. పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉన్నవారికి పార్టీ లో స్థానం లేదు అని అయన హెచ్చరించారు.

## నెహ్రూ బజార్ పునరుద్ధరణకు ప్రణాళికలు సిద్ధం చేయండి

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జూలై 31, మేజర్ న్యూస్:** విశాఖలో పురాతనమైన నెహ్రూ బజారు శిధిలావస్థకు చేరుకుంటున్నందున, దాని అభివృద్ధికి పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్, 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు లతో కలసి జోన్ 3, 27వ వార్డులో నున్న నెహ్రూ బజార్ ను, డైమండ్ పార్కును పరిశీలించారు. ఈ పరిశీలనలో శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ నగరంలో పురాతనమైన నెహ్రూ బజార్ నగరం మధ్యలో ఉన్నందున అధికంగా ప్రజలు వస్తువుల కొనుగోలుకు వస్తున్నారని, బజార్లో పలు దుకాణాలు శిధిలావస్థకు చేరుకున్నాయని, వాటి మరమ్మతులు చేపట్టి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నెహ్రూ బజార్ ను పునరుద్ధరణ చేపట్టి, చేపలు, మాంసం, కూరగాయలు, ఇతర వ్యాపారాలకు అనుగుణంగా వ్యాపారస్తులకు ఇబ్బందులు కలగకుండా నెహ్రూ బజార్ ను పునరుద్ధరణ చేపట్టి అందంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ కు శాసనసభ్యులు సూచించారు. 27వ వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు పారిశుద్ధ్య కార్మికులు సరిపడనంతగా లేనందున వారిని ఏర్పాటు చేయాలని, సచివాలయాల్లో వార్డు కార్యదర్శులు విధులు నిర్వహణకు తగినంత స్టేషనరీ, కంప్యూటర్లు, ప్రింటర్లను మంజూరు చేయాలని వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కమిషనర్ శాసనసభ్యులు, వార్డ్ కార్పొరేటర్ తో కలిసి నెహ్రూ బజార్ ను కలియ తిరిగి పరిసరాలను పరిశీలించారు. కూరగాయలు, చాపలు, మాంసం వ్యాపారం చేస్తున్న వారితో మాట్లాడుతూ నెహ్రూ బజార్లో ఎంతమంది ఎన్ని సంవత్సరాల నుండి వ్యాపారం చేస్తున్నారని, సరుకులు ఎక్కడినుంచి కొనుగోలు చేసి అమ్మకానికి తెస్తున్నారని, చికెన్ వ్యర్థాలను ఎక్కడికి తరలిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారస్తులు స్పందిస్తూ 50 సంవత్సరాలు పైగా వారి పూర్వీకుల నుండి వంశపారపర్యంగా నెహ్రూ బజార్లో వ్యాపారం సాగిస్తున్నామని, 200 మందికి పైగా నెహ్రూ బజార్ లో వ్యాపారం చేస్తున్నామని, నెహ్రూ బజార్ నందు మౌలిక సదుపాయాలు లేవని , పలు దుకాణాలు శిధిలావస్థకు చేరుకుని ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రతి నెల వ్యాపారాలకు ఆసీలులు, షాపులకు అద్దెలు చెల్లిస్తున్నామని వాటి మరమ్మతులు చేపట్టి , మౌలిక సదుపాయాలు, కాలువలు,మరుగుదొడ్లు నిర్మాణం, తాగునీరు కల్పించాలని కమిషనర్ కు , శాసనసభ్యులకు వారు విజ్ఞప్తి చేశారు. నెహ్రూ బజార్ ను అభివృద్ధిపరిచేందుకు పునరుద్ధరణ పనులను ప్రణాళికా యుతంగా చేపట్టేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని, ప్రస్తుతం ఉన్న షాపులకు, నిర్మాణాలకు ప్రమాదాలకు గురికాకుండా మరమ్మతులు చేపట్టి, ప్రజలకు, వ్యాపారస్తులకు మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా మరుగుదొడ్లు, తాగునీరు, కాలువలు ఏర్పాటు చేసి నెహ్రూ బజార్ ను పునరుద్ధరణ పరిచి అందంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని, అందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసి నివేదికను సమర్పించాలని పర్యవేక్షక ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజుకు కమిషనర్ ఆదేశించారు. నెహ్రూ బజార్ లో నిత్యం పారిశుద్య పనులను పరివేక్షించాలని, వార్డులో పారిశుద్య పనుల నిర్వహణలో అప్రమత్తంగా వుండాలని వార్డు శానిటేషన్ కార్యదర్శికి కమిషనర్ ఆదేశించారు. అనంతరం డైమండ్ పార్క్ లో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలను పరిశీలించి వాటి లోపాలను సరి సరిచేసి వాటికి పెయింటింగ్ వేయాలని సహాయక ఇంజనీర్ కు ఆదేశించారు. పార్కులో వ్యాయామం చేస్తున్న వారు కమిషనర్ ను, శాసనసభ్యులను కలసి డైమండ్ పార్క్ కు వ్యాయామం కొరకు ప్రజలు అధికంగా వస్తున్నందున ఉన్న పరికరాలకు అదనంగా మరికొన్ని వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా, పార్కులో అందుకు తగినంత స్థలాన్ని పరిశీలించి ఏర్పాటు చేస్తామని కమిషనర్ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్లు గంగాధర్, మురళీకృష్ణ, సహాయక వైద్యాధికారి బి ప్రసాద్ రావు , అసిస్టెంట్ సిటీ ప్లానర్ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు,

## తారు రోడ్ల నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, జూలై 31, మేజర్ న్యూస్:** విశాఖ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పనే కూటమి ప్రభుత్వం లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ 4వ జోన్ 28వ వార్డు పరిధిలోని రామ్ నగర్ లో పలుచోట్ల తారు రోడ్డు నిర్మాణానికి తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, వార్డ్ కార్పొరేటర్ పల్లా అప్పలకొండతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరాభివృద్దే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. నగరంలోని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు జీవీఎంసీ అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. 28వ వార్డులో జీవీఎంసీ నిధులతో పలు ప్రాంతాలలో సుమారు రూ. 58.35 లక్షల వ్యయంతో తారు రోడ్ల నిర్మాణానికి శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. జీవీఎంసీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు అనునిత్యం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించి అనేక ప్రజలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు తోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 28వ వార్డులో సుమారు రూ.58.35 లక్షలు జీవీఎంసీ నిధులతో పలుచోట్ల తారు రోడ్ల నిర్మాణానికి మేయర్ తో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా దుర్గారావు, గొలగాని పోలారావు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, జీవీఎంసీ కార్య నిర్వాహక ఇంజనీరు, ఉప కార్య నిర్వహక ఇంజనీరు, సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## 28న 5వ జోన్‌లో బహిరంగ వేలం

**విశాఖపట్నం, జూలై 31, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలోని పలు దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు ఆగష్టు 28 ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానాపురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి.రాము గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది 28.08.2025 (గురువారం) ఉదయం 11.00 లకు 5వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 8,22,23,24,46,47,48,51, 52,55,56,57,58, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 1,2,3 మరియు ములగాడ షాపింగ్ కాంప్లెక్సు లో దుకాణము నెం.03 మరియు సుబ్బలక్ష్మి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.02 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు వార్డు నెం 51 లోని మాధవ స్వామి కళ్యాణ మండపం నకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, మార్కెట్లలో గుల్లలపాలెం దుకాణము, రోడ్ పక్కన మార్కెట్లకు (హాకర్ మండలం) ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయండి: కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జూలై 31, మేజర్ న్యూస్:** ఒప్పందం ప్రకారం నిర్ణీయత సమయంలో జీవీఎంసీ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఒప్పందం ప్రకారం జీవీఎంసీ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలోనే పూర్తి చేయాలని ఆదేశించారు. విశాఖ నగరాభివృద్ధికి కాంట్రాక్టర్లు కూడా భాగస్వాములేనని, ప్రతి కాంట్రాక్టర్ వారికి ఇచ్చిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. టెండర్ కాల్ ఫర్ చేసినప్పటి నుండి పనులు పూర్తయ్యే వరకు పనులలో ఎటువంటి జాప్యం ఉండరాదని ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు. ప్రతి పని రూల్ బుక్ ప్రకారం పూర్తయ్యే విధంగా ప్రతిరోజు పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయం పరిధిలో రెండు లేదా మూడు వర్కులు ఉంటాయని వాటిని పరిశీలించే బాధ్యత వార్డు ఎమినిటీ కార్యదర్శులను భాగస్వామ్యం చెస్తూ ప్రతిరోజు ఆయా పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. పనులు నిర్ణయించక ముందే ఆ పనిలో ఆటంకాలను గుర్తించి అన్నీ సరిపోయిన పిదప టెండర్లను పిలవాలన్నారు. పనులలో సమస్యలు ఉంటే జోనల్ కమిషనర్ లేదా పై అధికారులకు తెలియపరచాలని ఆదేశించారు. పనుల ఆలస్యంపై కార్యనిర్వాహక ఇంజనీర్లను ఆరా తీస్తూ ఇకపై పనులు సకాలంలో పూర్తి అవకపోవడానికి వేరే సాకులను చెప్పరాదని హెచ్చరించారు. ముఖ్యంగా పనులు చేసేటప్పుడే క్వాలిటీ కంట్రోల్ ప్రతినిధులు ఆ పనుల నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా పని చేయడంతో పాటు ఆ పని మొత్తం నమోదు చేయాలని ఆదేశించారు. నాణ్యతలో లోపం వలన ఎన్నో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున కాంట్రాక్టర్ వినియోగించే మెటీరియల్ లను తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. కాంట్రాక్టర్ పనులు పూర్తయిన వెంటనే వరుస క్రమంలో బిల్లులు చెల్లించేందుకు సహకరిస్తానని కమిషనర్ కాంట్రాక్టర్లకు తెలిపారు. అనంతరం కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు వారి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎప్పటినుండో వున్న ఈఎండిలును వెంటనే జారీ చేయాలని, అలాగే పనులు చేసిన పిదప బిల్లులు ప్రక్రియకు వచ్చేసరికి బడ్జెట్ లేదని ఆ బిల్లును మరల బిల్లు జనరేట్ అయ్యే వరకు ఆపుతున్నందువలన చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మను వాటిని పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సమావేశం లో పర్యవేక్షక ఇంజనీర్లు కెవిఎన్ రవి, పివివి సత్యనారాయణ రాజు, కార్యనిర్వహక ఇంజనీరులు, ఉప కార్య నిర్వహణక ఇంజనీర్లు, జీవీఎంసీ కాంట్రాక్ట్ అసోసియేషన్ సభ్యులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## 6న జోన్-1లో బహిరంగ వేలం

**విశాఖపట్నం, జూలై 31, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 1వ జోన్ పరిధిలోని కొత్తగా నిర్మించిన వాణిజ్య సముదాయమునందలి గల 3 షాపు రూములకు ఆగష్టు 06 ఉదయం 11 గంటలకు 1వ జోన్ (భీమిలి) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ ఇప్పినాయుడు గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థ, భీమిలి, జోన్-1 పరిధిలోని వార్డు నెం.1, సంతపేట సచివాలయం లో కొత్తగా నిర్మించిన వాణిజ్య సముదాయమునందలి గల 3 షాపు రూములకు తేది 06.08.2025 (బుధవారం) ఉదయం 11.00 లకు 1వ జోనల్ కార్యాలయము, భీమిలి నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.01 సంతపేట సచివాలయం లో కొత్తగా నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాపు రూము నెం.2(ఎస్.సి), 4,5(జనరల్) లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 1వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-1, భీమిలి కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## కొసలు తుంచి వరుస క్రమంలో వరి నాట్లు వేసుకోవాలి



**పాచిపెంట, జూలై 31, మేజర్ న్యూస్:** వరి నాట్లు వేసే ముందు కొసలు తుంచి నాటడం వలన ఆకు చివర పసుపు రంగు కాండం తొలుచు పురుగును నివారించుకోవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో మూల వలస గ్రామంలో ఆగ్ర పర్యవేక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామంలో వరుస క్రమం వరి నాట్లపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ పసుపు రంగు కాండం తొలుచు పురుగు వరి ఆకుల చివర గుడ్లను పెడుతుందని, నాట్లు వేసే ముందు చివర్లను తుంచి నాటుకుంటే ఈ పురుగులు సమర్థవంతంగా నివారించుకోవచ్చని తెలిపారు. అంతే కాకుండా వరుసలలో వరి నాటుకోవడం వలన వరుసల మధ్య గాలి వెలుతురు బాగా సోకుతుందని దీనివలన చీడపీడల ఉధృతి బాగా తగ్గుతుందని సస్యరక్షణ చర్యలు సులువుగా చేపట్టవచ్చని తెలిపారు. గట్లపై కూరగాయలు, కంది విత్తనాలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. గిరిజనులు సాధారణంగా తినడం కోసమే వరి పండిస్తారు కాబట్టి ఎలాంటి ఎరువులు మరియు పురుగుమందులు వాడకుండా పండించుకోవాలని, అవసరమైతే ప్రకృతి వ్యవసాయం విధానాల కోసం గ్రామ వ్యవసాయ సహాయకులు చక్రవర్తిని సంప్రదించాలని తెలిపారు.

## బీటీ రోడ్లను పరిశీలించిన ఎంపీడీవో త్రివిక్రమరావు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 31, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, మారుమూల గ్రామాలకు నిర్మిస్తున్న బీటి రహదారులను ఎంపీడీవో పి.త్రివిక్రమరావు గురువారం పరిశీలించారు. ఎగువ తాడికొండ నుండి చాప రాయిజంగిడిభద్ర రహదారిని, అడ్డంగి జంగిడిభద్ర నుండి కప్పుకల్లు వరకు నిర్మిస్తున్న తారు రోడ్లను పరిశీలించి సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులకు తమ సూచనలు చేశారు. ఈ రోడ్లు త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు. పై రెండు రహదారులు పూర్తయితే కొండ శిఖర ప్రాంతాల గిరిజన ప్రజలకు ఎంతో సౌలభ్యం ఉంటుందని ఎంపీడీవో అన్నారు. ఈయన వెంట తాడికొండ సర్పంచ్ ఏం. జగ్గారావు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన ఉండాలి




**పాలకొండ, జూలై 31, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన చేసుకోని సమాజంలో బాధ్యతగా మెలగాలని యువతకు ఎస్ఐ ప్రయోగ మూర్తి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పోస్టాఫీసు రోడ్డు లోగిడి జంక్షన్‌లో యువతకు కలిసి నేషనల్ సివిల్ డే సందర్భంగా చట్టాలపై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలు కారణంగా మనిషి మతిస్థిమితం కోల్పోయి తప్పులు చేసే ప్రమాదముందని, అందుకే గంజాయి క్రయవిక్రయాలు చేసిన, రవాణా చేసిన, సేవించిన చట్టా రీత్యా నేరమన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ పట్ల సమాన సోదరభావంతో ఉండాలని, ఎవరిని కులం పేరుతో దూషణలు చేయరాదని, ఎస్సీ, ఎస్టీల కులం దూషణ కింద కేసు నమోద్కైతే డిఎస్పీ అధికారి విచారణ జరుగుతుందన్నారు. అట్రాసిటీ చట్టానికి చట్టంలో అంతటి ప్రాధాన్యత ఉందని వివరించారు. పోకస్ చట్టంలో కేసు నమోదు అయితే.. తక్షణమే శిక్షలు విధిస్తారన్నారు. చిన్న పిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తించటం వంటివి చేస్తే.. పోకస్ చట్టం విధిస్తారన్నారు. మహిళలు ప్రతి ఒక్కరూ గౌరవ భావంతో ఉండాలని, వరకట్నం వంటి కేసులు నమోదైతే.. పురుష అంహాకారం చట్టం తీరుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొండదాడి రాజేష్, నగర పంచాయతీ ఛైర్మన్ ప్రతినిధి ఆకుల కుమార్, స్థానిక యువత పాల్గొన్నారు.




## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సంధ్యారాణి



**మక్కువ, జులై 31, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు , సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. గురువారం నాడు సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండలం, డి శిర్లాం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం సుపారిపాలన కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆమె తెలిపారు. ప్రజా అభివృద్ధి చేయంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పనిచేస్తుందని ఆమె అన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్టు ఆమె వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పన ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు ఆమె వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ నాయకులతో పర్యటించి గ్రామస్తుల నుండి సమస్యలను మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి

### ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ



**పాచిపెంట, జూలై 31, మేజర్ న్యూస్:** రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్య నారాయణ అన్నారు. మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ గిడ్డంగులను గురువారం పాలకవర్గం సభ్యులతో పరిశీలించడం జరిగినది. ఇందులో భాగంగా మార్కెట్ కమిటీ అభివృద్ధికి నూతనంగా ఏర్పాటు అయిన పాలకవర్గం అనేక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పాచిపెంట మార్కెట్ యార్డును కార్యదర్శి నరేష్ కుమార్ మరియు ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. పాచిపెంట మార్కెట్ యార్డుకు ప్రహరీ గోడ నిర్మాణం మరియు పాతబడిన గోదాం ను మరమ్మతులు, అలాగే కొత్త గోదాములను వినియోగంలోకి తెచ్చుటకు మక్కువ దుగ్గారు మార్కెట్ యార్డులకు ప్రహరీ గోడల నిర్మాణం మరియు సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రహరీ గోడల నిర్మాణం కు పాలకవర్గం తీర్మానించడం జరిగినది తెలిపారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి సహాయ సహకారాలతో రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మంత్రివర్యులు ఆదేశాల మేరకు రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం, రైతులు పంటలు నిల్వలకు గిడ్డంగులు కల్పన రైతు పంటలు ఆరబెట్టుకు ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో పాలకవర్గ సభ్యులు మరియు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెప్మా జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర




**పార్వతీపురం, జులై 31, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పట్టణంలో నూతన హంగులతో సుందరీకరించిన మెప్మా జిల్లాకార్యాలయాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గురువారం ప్రారంభించారు. సుందరంగా తీర్చి దిద్దిన మెప్మా కార్యాలయంలో రిబ్బను కత్తిరించి ప్రారంభించిన ఎమ్మెల్యే అధికారులు సిబ్బందితో మాట్లాడి సంస్థ కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టణ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో మెప్మా ఆర్పీలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఏ సమయంలోనైనా తనను కలవవచ్చునని ఆర్పిలకు సూచించారు. ఇటీవల ప్రభుత్వం ఆర్పీల పదవీకాలంపై మంచి నిర్ణయం తీసుకుందని, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ సానుకూల దృక్పథానికి ఇది నిదర్శమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆర్పీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆర్పిలు కూడా ప్రభుత్వంలో భాగస్వాములేనని, బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆర్పీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గుచ్చిమి సహకార సంఘ అధ్యక్షునిగా చిరంజీవి, డైరెక్టర్లుగా లక్ష్మణరావులు. సంజీవి నాయుడు



**సీతానగరం జూలై 31 మేజర్ న్యూస్:** పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆశీస్సులతో మండలంలోని గుచ్చిమి సహకార సంఘం (పిఎసిఎస్) అధ్యక్షునిగా బూరాడ చిరంజీవి,డైరెక్టర్లుగా మరిశర్ల సంజీవినాయుడు, బొమ్మినాయిని లక్ష్మణరావులు గురువారంనాడు ముహ ర్తానికి బాధ్యతలను చేపట్టారు. గుచ్చిమి సహకార సంఘం కార్యాలయం ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సహకార సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెర వేరుస్తామని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత తమకు ఈబాధ్యతలను అందజేసినందుకు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు, టీడీపీ మండలనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గుచ్చిమి, తాన్నసీతారాంపురం, జోగంపేట,మరిపివలస, చిన్నారాయుడిపేట నాయకులు,అభిమానులు ,రైతులు పాల్గొన్నారు. నూతన అధ్యక్ష, కార్య దర్శులకు గుచ్చిమి సహకార సంఘం సిబ్బంది అభినందనలు తెలిపారు



## జోగారావును కలిసిన వీర రెడ్డి



**పార్వతీపురం, జులై 31, మేజర్ న్యూస్ :** రాబోయే వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పార్టీ కార్యకర్తలకు పెద్దపీట వేయనున్నట్లు మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు జోగారావు పార్వతీపురం ఆయన స్వగృహం వద్ద గల క్యాంప్ కార్యాలయంలో బుధవారం రాత్రి వైఎస్సార్సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల అనుబంధ విభాగాల ఇన్చార్జ్ వీర రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసి వైఎస్సార్సీపీ అను బంధ విభాగాల కమిటీల నియామకంపై చర్చిం చారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లా డుతూ, నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ జిల్లా, మండల స్థాయి అనుబంధ విభాగాల కమిటీల నియామకం ఇప్పటికే పూర్తయిందన్నారు. గ్రామ, వార్డు స్థాయి కమిటీల నియామకం త్వరలోనే పూర్తిచేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. ముఖ్యంగా రానున్న జగన్మోహన్ రెడ్డి పాలనలో వైఎస్సార్సీపీ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి, వారే రాజు, వారే మంత్రి అనే విధంగా కార్యకర్తలను చూసుకుంటామని జగన్ మోహన్రెడ్డి తెలిపిన విషయాలను వీర రెడ్డి ప్రస్తావించారు.

## నూతన వధువును ఆశీర్వదించిన జోగారావు



**పార్వతీపురం, జులై 31, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గం, పార్వతీపురం మండలం, నర్సిపురం గ్రామంలో నేడు వైసీపీ కుటుంబం వోలేటి వారి ఇంట జరిగిన వివాహ శుభ కార్యక్రమంలో ముఖ్య ఆహ్వానితులుగా మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారు పాల్గొని చి, చిన్నారిని ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 19 జలవనరుల పనులకు 24.6 కోట్లతో ప్రతిపాదనలు : కలెక్టర్



**విజయనగరం, జూలై 31, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి కృషి సించాయి యోజన క్రింద మరమ్మత్తులు, ఆధునీకరణ కోసం జిల్లాలో 19 పనులను గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జలవనరుల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంకేఎస్ వై-ఆర్ ఆర్ ఆర్ పథకం క్రింద ఎంపిక చేసిన 19 పనుల క్రింద జిల్లా లో 6873 ఏకరాల ఆయకట్టు కు నీరందించడానికి 24.6 కోట్ల రూపాయల తో ప్రతిపాదనలు తయారు చేయడమైందని తెలిపారు. ఈ పనులకు జిల్లా స్థాయి లో ఎం.పి అధ్యక్షతన తారలో జరిగే దిశా సమావేశంలో అనుమతి తీసుకొని ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుల సాధ్యత పై రీ వెరిఫికేషన్ చేసి వారం లోగా నివేదికనివ్వాలని తెలిపారు. ఈ సమావేశం లో జలవనరుల శాఖ ఎస్.ఈ స్వర్ణ కుమార్, తోటపల్లి ఈ ఈ పి. అప్పల నాయుడు, రెగ్యులర్ ఈ ఈ ఎం.వి రమణ, టి టి పిఆర్ డి ఈ హరి, డి ఈ లు గోవింద్, రామినాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅనగా దేవిసహిత జై గురుదత్త హోమాలు



**గరుగుబిల్లి, జూలై 31, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురు వారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.అదే విధంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమంలు,తది తర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి.అదే విధంగా శ్రీషిరిడి సాయిబాబా కు విశేష అర్చనలు అభిషేక ములు తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు.అనం తరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హెూమ%శీ%లు,తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు.అదే విధ%శీ%గా ఈహెూమములు చేయించు కోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెర వేరుతాయని తెలిపారు.ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమాల్లో పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.పూజా కార్యక్ర మాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేయడం జరిగిందని తెలిపారు.

## ఆర్ఎంపీ, మందుల షాపులు తనిఖీ చేసిన తహసిల్దార్



**గరుగుబిల్లి, జూలై 31, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సామల భాస్కరరావు ఆదేశాల మేరకు గురువారం వైద్య రెవిన్యూ పోలీస్ అధికారులు మందుల షాపులతోపాటు ప్రైవేటు క్లినిక్ లను తనిఖీ చేశారు.ఈసందర్భంగా మండల తహసిల్దార్ పి బాల తో పాటు, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం ఎం కె తిరుమల ప్రసాద్, పోలీస్ అధికారులు మండల కేంద్రంలో మందుల షాపులను తనిఖీ చేయడంతో పాటు, ప్రైవేట్ క్లినిక్ లను తనిఖీ చేశారు.అనంతరం మండల తహసిల్దార్ పి బాల తో పాటు, వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ లు మాట్లాడుతూ పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు తనిఖీలను చేపట్టడం జరిగిందన్నారుఅదేవిధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రైవేటు క్లినిక్ లను నిర్వహించకూడదని పేర్కొన్నారు.గ్రామాల్లోని ప్రజలు ఆర్ ఎం పి మరియు నాటు వైద్యులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవాలని కోరారు. మలేరియా, డెంగ్యూ ,తదితర వ్యాధులకు సంబంధించిన మందులు, కిట్స్ ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.ఈ తనిఖీలలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## సిడిపిఓలుగా పదోన్నతి శుభ పరిణామం



**భోగాపురం, జూలై 31, మేజర్ న్యూస్:** భోగాపురం మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఇద్దరు సూపర్వైజర్లకు సిడిపిఓలుగా పదోన్నతి రావడం శుభ పరి ణామం. భోగాపురం సెక్టార్ పరిధిలో పనిచేస్తున్న కె.మంగమ్మను సాలూరు, జె.రేఖావాణి కి పార్వతీపురం ప్రాంతాలకు పదోన్నతి పై వెళ్ళనున్నట్లు భోగాపురం సిడిపిఓ టి. లావణ్య తెలిపారు. పనిలో నిబద్ధత కలిగి, వృత్తి పట్ల అంకితభావం ఎవరికైతే ఉంటుందో వారికి తప్పనిసరిగా మంచి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని వ్యక్తం చేశారు. తమ పరిధిలో ఒకేసారి ఇలా పదోన్నతలు రావడం ప్రాజెక్టు కే గర్వకారణమని ఆమె వారికి అభినందనలు తెలియజేశారు.

## ఉద్యోగ సమయంలో అందించిన సేవలే మంచి గుర్తింపునిస్తాయి



**గరుగుబిల్లి ,జూలై 31, మేజర్ న్యూస్:** ఉద్యోగులు పనిచేసిన సమ యంలో అందించిన సేవలే మంచి గుర్తింపు నిస్తాయని మండల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు,నాగూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీషలు అన్నారు.మండల పరిధిలో ని నాగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంట్ గా పని చేస్తూ గురువారం పదవీ విర మణ చేసిన మిరియాల సత్యన్నారా యణనాయుడును ఘనంగా సన్మా నించారు.ఈసందర్భంగా పదవీ విర మణ చేసిన ఉపాధ్యాయులు మిరియాల సత్యనారాయణనాయు డు దంపతులను మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావుతోపాటు,నాగూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీషలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన సమావేశంలో మండల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుత రావుతోపాటు గ్రామ పంచాయతీ సర్పంచ్ శిరీషలు మాట్లాడుతూ ఉద్యోగము అనేది ఒక బాధ్యత మాత్రమేనని అయితే ఉద్యోగ బాధ్య తలు నిర్వహించిన సమయంలో అందించిన సేవలే మంచి గుర్తింపు నిస్తాయని పేర్కొన్నారు.పదవీ విరమణ చేసిన సత్యన్నారాయణ నాయుడు మాస్టారు తన ఉద్యోగ బాధ్యతలను ఎంతో బాధ్యతగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందా రని ఈసందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కేతిరెడ్డి చంద్రశేఖరరావు,నాగూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కేతిరెడ్డి కూర్మినాయుడు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవీవిరమణ తప్పదు

### ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనువాసులు నాయుడు



**గరుగుబిల్లి ,జూలై 31, మేజర్ న్యూస్:** ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని....అయితే వారు పనిచేసిన సమయంలో అందించిన సేవలే మంచి గుర్తింపు నిస్తాయని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు.మండల పరిధి లోని తోటపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న బొత్స సత్యమునాయుడు గురు వారం పదవీ విరమణ సందర్భంగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడుతో పాటు పలువురు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈసంద ర్భంగా పదవి విరమణ చేసిన సత్యం నాయుడు మాస్టర్ కు ఎమ్మెల్సీ శ్రీనివాసులునాయుడుతో పాటు పలువురు ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనం తరం జరిగిన సమావేశంలో ఎం ఎల్ సి శ్రీనువాసులునాయుడు మాట్లా డుతూ ఉద్యోగము అనేది ఒక బాధ్యత మాత్రమేనని ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన సమయం లో అందించిన సేవలే మంచి గుర్తిం పునిస్తాయని పేర్కొన్నారు.పదవి విరమణ చేసిన సత్యంనాయుడు మాస్టారు తన ఉద్యోగ బాధ్యతలను ఎంతో బాధ్య తగా నిర్వహించారని ఈసందర్భంగా పేర్కొన్నారు.ఈకార్య క్రమంలో పి ఆర్ టి యు నాయకులు బొత్స రవికుమార్, గొట్టాపు ప్రభాక రరావు ,మర్రాపు రామారావు,తది తరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు శాఖ అధికారులు
# నిర్లక్ష్యమా! కాదా!



- గర్భాం - మానాపురం రోడ్డుపై ప్రాణాంతకంగా మారిన ముళ్ళ చెట్లు.!
- వాహన దారులారా! బహు పరాక్! ఆదమరిచారా! అంతే!
- భయం గుప్పెట్లో, ప్రజలు ప్రయాణీకులు.!

**మెరకముడిదాం/దత్తిరాజేరు, జూలై 31 మేజర్ న్యూస్:** దత్తిరాజేరు మండల విద్యుత్ శాఖ ఉద్యోగుల తీరు చూస్తుంటే ,"ఇంట్లో చెత్తను తెచ్చి వీధిలో వేసిన చందంగా ఉందన్న" విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెట్రోలింగ్ పేరుతో తొలగించిన చెట్లను ఎవరికీ ఇబ్బంది కలగని ప్రదేశంలో వేయాల్సిందిపోయి, రోడ్డు పైనే వదిలేయడంపట్ల వాహనదారులు, పాదచారులు మండిపడుతున్నారు. విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ఎక్కడైనా హెచ్ టి, లైన్లకు, ఎల్టీ లైన్ల కు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, లైన్ పెట్రోలింగ్ చేసి లైన్లు కింద ఉన్న చెట్లు, మొక్కలు తొలగించడం పరిపాటి. దిన చర్యల్లో ఒక భాగం. ఒక విధంగా ఇది జంగిల్ క్లియరెన్స్ లాంటిదే. ఇంతవరకూ బాగానే ఉన్నా, తొలగించిన ఆ చెట్లను వేరేచోట డంపు చేయకుండా తొలగించినచోటనే వదిలేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోసారి వారి నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారే అవకాశాలున్నాయి దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గర్భాం- మానాపురం రోడ్డు మార్గంలో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగకుండా ఇటీవల పొరలి జంక్షన్ నుండి దత్తిరాజేరు వరకు లైన్ పెట్రోలింగ్ లో బాగంగా లైన్ కింద ఉన్న చెట్లను తొలగించారు. అయితే ముళ్ళతో కూడిన ఆ చెట్లను కొన్ని చోట్ల రోడ్డుపైనే వదిలేశారు. అవి పెద్ద, పెద్ద ముళ్ళతో ఆ మార్గం మీదుగా రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలకు ప్రాణాంతకంగా దాపరించాయి.ముఖ్యంగా మండల కేంద్రానికి అతి సమీపంలో రోడ్డుపై ఉన్న ముళ్ళ పొద మరీ ఇబ్బందిగా ఉన్నట్లు వాహన దారులు గోలపెడుతున్నారు. పగటిపూట ఎలాగోలా సర్దుకుపోతున్నప్పటికీ, రాత్రి సమయాల్లో ప్రయాణం చేసేవారికి ప్రమాదానికి గురిచేసేవిగా ఉంటున్నాయి. ఏమాత్రం ఆదమరచి ఉన్నా అంతే సంగతులు. సదరు ముళ్లచెట్లు చూపరులను భయపెట్టేలా ఉంటున్నాయి. మండల కేంద్రానికి రాకపోకలు సాగించేవారికి ఇబ్బందులను తెచ్చిపెడు తున్నాయి. ఇవి మండల కార్యాలయాల సముదాయానికి కూతవేటు దూరంలోనే ఉండడం మరో విశేషం. రోడ్డు పక్కన తొలగించినవి, తిరిగి అక్కడే వదిలేయడమేంటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుపై ఉన్న ఈ తుమ్మచెట్లు కారణంగా ఆ మార్గం లో వెళ్ళే వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ప్రయాణం సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. " తాళం వేసితిని- గొళ్ళెం మరిచిన" సామెత చందంగా అధికారుల తీరు ఉందన్న సెటైర్లు కూడా పేలుతున్నాయి. ఈ వ్యవహారం విద్యుత్ శాఖ ఉద్యోగుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉద్యోగులు దీనిపై స్పందించి రోడ్డుపైన వదిలేసిన ముళ్ల చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాలి మరి.

## రావుపల్లిలో లోఓల్టేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు



**గరుగుబిల్లి, జూలై 31, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో వ్యవసాయ మోటార్లకు సరఫరా చేస్తున్న విద్యుత్తు లైను పరిధిలో లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తగు చర్యలు చేపట్టారు. గ్రామము సమీపంలోని పంట పొలా లకు ఏర్పాటు చేసుకున్న విద్యుత్తు మోటార్లకు విద్యుత్ సరఫరా నిమి త్తం విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేకంగా లైన్ ఏర్పాటు చేశారు. అయితే విద్యుత్తు లైన్ పరిధిలో లోవోల్టేజ్ సమస్య కారణంగా ఎప్పటి కప్పుడు మోటర్లు కాలిపోతుండేవని తెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారాయణ మాస్టారు తెలిపా రు.పంట పొలాలకు వెళుతున్న విద్యుత్తు లైన్ లోవోల్టేజ్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్న విషయమును ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని సత్యనారాయణ మాస్టారు పేర్కొన్నారు.ఈమేరకు లోవోల్టేజ్ సమస్యను అధిగమిం చేందుకు 63 కె వి ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేయించడం జరిగింద న్నారు.ప్రస్తుతం విద్యుత్ శాఖ అధి కారులు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యుత్ సమస్యను పరిష్కరించేం దుకు చర్యలు చేపట్టడంతో ఈసందర్భంగా శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి సత్యనారాయణ మాస్టారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీని త్వరగా తెరిపించాలి
### ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**సీతానగరం జూలై 31 మేజర్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై మూతబడిన సీతానగరం మండలం లచ్చయ్యపేటలో గల ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని సంబంధిత అధికారులు, యాజమాన్యానికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సూచించారు. చాలా కాలంగా మూతబడి ఉన్న సీతానగరం షుగర్ ఫ్యాక్టరీని జాతీయ న్యాయ సేవా సాధికార సంస్థ సభ్యులు (ఆర్పీలు) గురువారం పరిశీలించారు. షుగర్ ఫ్యాక్టరీ స్థితిగతులు ఉద్యోగుల సంఖ్య ఆర్థిక వనరులు ముడిసరుకు తదితర అంశాలపై ఆర్పీలు సమీక్ష నిర్వహించగా, కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ మూతపడటంతో చాలామంది కార్మికులు రోడ్డును పడ్డారని, పలువురు కార్మికులు మరణించారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ భూములను వైసిపి నాయకులు ఆక్రమించుకున్నారని అప్పట్లో దీనిపై అధికారులు పట్టించుకోకపోవడంతో కంపెనీ దివాలా తీసింది అన్నారు. అలాగే కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కారణంగా ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. షుగర్ ఫ్యాక్టరీని త్వరగా తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించడంతోపాటు మరణించిన కార్మికులకు ఆర్థిక సాయం, పిఎఫ్ అందించాలని అధికారులను, కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రభుత్వం నుండి తగిన మద్దతు అందేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని లాభనష్టాలను పక్కనపెట్టి ఫ్యాక్టరీలో వెంటనే పునరుత్పత్తి ప్రారంభించాలని సూచించారు. అక్కడ ట్రాన్స్ఫార్మర్ దొంగలించబడిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే స్టేషన్ హౌస్ ఆఫీసర్ తో మాట్లాడి త్వరగా నిందితులను పట్టుకుని, రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీఎల్టీ టీం సభ్యులు కే శివలింగ. మాధవ ప్రసాద్. సూర్యనారాయణ. శ్రీరామ్ షుగర్ లేబర్ యూనియన్ నాయకులు చెలికాని గోపాలకృష్ణ. సాల కొండలరావు. మాజీ ఎంపిటిసి సబ్బాన శీను. నీటిపారుదల సంఘ అధ్యక్షులు తెంటు .వెంకటప్ప నాయుడు. టిడిపి పార్టీ మండల కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడు. పెంట సత్యం కొల్లి సురేష్.తేలు శేఖర్. బలగ శీను. బుడితి శీను. కార్మిక సంఘ నాయకులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు వరం
## శ్రీ గోపినాధం సాంస్కృతిక సేవా సంస్థ: శాంతారావు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 31, మేజర్ న్యూస్:** శ్రీ గోపినాధం సాంస్కృతిక సేవా సంస్థ, విజయనగరం ద్వారా మూడు జిల్లాలైన విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలో కూడా శ్రీ గోపినాధం సాంస్కృతిక సేవా సంస్థ పేరుతో నిరుద్యోగ యువతీ యువకుల కొరకు గ్రంధాలయం స్థాపించ తలపెట్టినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాడిశెట్టి శాంతారావు తెలిపారు. ఈ మేరకు మొదట విజయనగరం జిల్లాలో గ్రంధాలయం స్థాపన కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ను కోరగా..సదరు పై గ్రంధాలయం విషయమై స్థల సేకరణ చేయాలని తహశీల్దార్, విజయనగరం వారికి సిఫార్సు చేస్తూ ఆదేశాలు జారీ చేశారన్నారు. ముఖ్యంగా ఈ మూడు జిల్లాల్లో దళిత, వెనుక బడిన అనేక వర్గాల వారు గ్రూప్ – I, II, III, IVతో పాటు ఇతరత్రా క్వాంటిటేటివ్ ఎగ్జామ్స్ లకు హాజరు అగుటకు సంబంధిత పుస్తకాలు లేని కారణంగా, చదువలేక పరీక్షల్లో ఫెయిల్ అవుతున్నారనీ, వీటిని దృష్టిలో ఉంచుకుని శ్రీ గోపినాధం సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాడిశెట్టి శాంతారావు కొవ్వూరు పబ్లికేషన్స్ నుండి పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి తగు పుస్తకాలను రప్పిస్తుండడం ఆనంద దాయకమని నిరుద్యోగ యువతీ యువకుల నుండి ఫోన్ కాల్స్ వస్తున్నందుకు శాంతారావు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదేకాకుండా ఎవరైనా చాలా మంది ఐ.ఏ.ఎస్/ ఐ.పి.ఎస్ పోటీ పరీక్షలో అర్హత సాధించిన వారు వారి పాత పుస్తకాలు చినిగి పోయిన, మాసిపోయిన ఆ పుస్తకాన్ని కూడా పై నిరుద్యోగ యువతీ యువకుల కోసం వాటికి తగు ఖరీదు కట్టి తీసుకుంటామని శ్రీ గోపినాధం సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాడిశెట్టి శాంతారావు అన్నారు. అటువంటివారు ఈ ఫోన్ నెంబరు 6300978436 నకు సంప్రదించ వలసిందిగా కోరారు.

## ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిందే



**భోగాపురం, జూలై 31, మేజర్ న్యూస్:** భూముల కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన సేవలు ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారమే చేయాలని, లేదంటే ఎలాంటి వారైనా సరే చర్యలకు వెనకాడేదే లేదని జిల్లా రిజిస్ట్రారు టి.ఉపేంద్ర సూచించారు. గురువారం భోగాపురం సబ్ రిజిస్ట్రారు కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించి రిజిస్ట్రేషన్ కు వచ్చిన కచ్చిదారులతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్క కక్షిదారులతో సేవా భావంతో మెలిగి సేవలను అందజేయాలని సబ్ రిజిస్ట్రారు పి . రామకృష్ణకు సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరితో సిబ్బంది స్నేహభావంతో మెలగాలని, వారి పనిని నిర్ణీత కాలపరిమితి లోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రారు కార్యాలయ సీనియర్ సహాయకుడు బంగారురాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా 354 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**విజయనగరం టౌన్, జూలై 31, మేజర్ న్యూస్:** విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో కొత్తగా 354 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరైనట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ పత్రిక ప్రకటన లో తెలిపారు. ఆగస్టు ఒకటో తేదీ శుక్రవారం నాడు ఈ మేరకు మంజూరైన కొత్త పింఛన్లను ఆయా లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. 354 మంది వితంతువులకు 14,16,000 మొత్తాన్ని అందించనున్నట్లు చెప్పారు. 61 సచివాలయాల పరిధిలో మొత్తం పింఛన్ల లబ్ధిదారులు 22,848 మంది ఉన్నారన్నారు. పింఛన్ల మొత్తం 9,97,19,000 రూపాయలను శుక్రవారం ఉదయం నుండి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# చోడమ్మ అగ్రహారం శుద్ధ జలాల ప్లాంట్‌కు నిధులను వినియోగించాలంటూ ఎమ్మెల్యే పట్టు







- **తన నిధుల నుంచి శుద్ధ జలాల ప్లాంట్‌కు నిధులు వినియోగించాలని ఎమ్మెల్యేకు సంబంధమేమిటంటే సర్పంచ్**
- **సర్పంచు ముందుకు రాకపోవడంతో అధికారులపై ఒత్తిడి తెస్తున్న ఎమ్మెల్యే మాధవి**
- **ఎమ్మెల్యే ఒత్తిడితో నలిగిపోతున్న అధికారి యంత్రాంగం**

**పూసపాటిరేగ, జూలై 31, మేజర్ న్యూస్:** చోడమ్మ అగ్రహారం శుద్ధ జలాల ప్లాంట్ మరమ్మతుల విషయంలో అటు ఎమ్మెల్యేకు ఇటు సర్పంచుకు ప్రతిష్టాత్మక సమస్యగా మారింది. గతంలో లక్షల వ్యయంతో మహిళా పరిశ్రమ సిఎస్ఆర్ నిధులతో నిర్మించారు. కానీ మెయింటినెన్స్ కు పరిశ్రమ నిర్వాహకులు ముందుకు రాకపోవడంతో ప్లాంట్ మూలకు చేరింది. ఈ సమస్యను ఆ పార్టీ చెందిన ఓ నాయకుడు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దృష్టికి తీసుకువెళ్లడంతో ఎమ్మెల్యే మినరల్ వాటర్ ప్లాంట్ కు సంబంధించి మరమ్మత్తులకు ఎంత మేర నిధిలో అవసరమని అంచనా వేయించారు రూ. మూడు లక్షల మేర మరమ్మత్తులకు అవసరం ఉంటుందని చెప్పడంతో ఈ విషయమై ఎమ్మెల్యే నేరుగా ఎంపీడీవో రాధిక తో పాటు చోడమగ్రహారం పంచాయతీ కార్యదర్శి జ్యోతి పై పంచాయతీ నిధుల నుంచి మరమ్మతులు చేయించాలంటూ ఎమ్మెల్యేతో పాటు స్థానిక జనసేన ఓ నాయకుడు కూడా ఒత్తిడి తీసుకురావడంతో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులకు తలనొప్పిగా మారింది. ఎమ్మెల్యే ఎంపీడీవోకు పంచాయతీ నిధుల నుంచి మరమ్మతులు చేయాలని ఒత్తిడి తీసుకురాగా, ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి పై ఒత్తిడి తీసుకువచ్చి గ్రామసభ నిర్వహించి పంచాయితీ నిధులను శుద్ధ జలాల ప్లాంట్ కు వినియోగించేలా పనులు చేయించే బాధ్యత నీదేనంటూ పంచాయతీ కార్యదర్శి పై ఎంపీడీవో ఒత్తిడి తీసుకురావడంతో కార్యదర్శి కి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతోంది. కిటి ఎమ్మెల్యే అటు ఎంపీడీవో ఒత్తిడిలను తట్టుకోలేక శుద్ధ జలాల్ ప్లాంట్ మరమ్మతులు విషయమే స్థానిక సర్పంచి వైసిపి కి చెందిన కొత్తకోట శ్రీరాములను పంచాయతీ కార్యదర్శి సంప్రదించినప్పటికీ శ్రద్ధ జలాల ప్లాంట్ కు నిధులను వినియోగించేందుకు పంచాయతీకి ఏం సంబంధం అంటూ సర్పంచ్ శ్రీరాములు ససేమురా అనడంతో సమస్య జటిలంగా మారింది. తన పంచాయతీ నిధుల నుంచి శుద్ధ జలాల ప్లాంట్ కు మరమ్మత్తులు చేయించాలంటూ ఆదేశించే అధికారం ఎమ్మెల్యే లోకం నాగమధుడికి ఎక్కడ ఉందని, అంత అవసరమనుకుంటే ఎమ్మెల్యేకు ఏమైనా ప్రత్యేక గ్రాండ్లు ఉంటే ఆ గ్రాండ్ల ద్వారా పనులు చేయిస్తే తనకు అభ్యంతరం లేదని సర్పంచ్ తనదైన శైలిలో చెబుతున్నారు. పంచాయతీ సర్పంచి నుంచి ఎటువంటి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో పంచాయతీ నిధుల నుంచి శుద్ధ జలాల ప్లాంట్ కు నిధులు వినియోగించేలా గ్రామసభ అయినా ఆమోదించాలి లేకపోతే పంచాయతీ తీర్మానం ద్వారానైన నిధులు వినియోగించి పనులు చేయించే బాధ్యత పంచాయతీ కార్యదర్శి దే నని కార్యదర్శి పై ఎంపీడీవో మెడపై కత్తి పెట్టినట్లు ఒత్తిడి తీసుకురావడం కార్యదర్శికి ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఇదే విషయమై సర్పంచు తన నిధుల నుంచి ఇవ్వలేనంటూ సర్పంచు చెప్పిన విషయాన్ని ఎమ్మెల్యే తో పాటు ఎంపీడీవోకు చెప్పినప్పటికీ మరమ్మత్తులు చేపట్టవలసిందేనంటూ మరింత ఒత్తిడి తీసుకురావడంతో కార్యదర్శి మింగుడు పడని సమస్యగా మారింది. మండలంలోని కొన్ని శుద్ధ జలాల ప్లాంట్లు అరబిందో పరిశ్రమ సి ఎస్ ఆర్ నిధులు కింద ఏర్పాటు చేయగా, నిర్వహణ కింద కూడా వారే ఆ బాధ్యతలను తీసుకొని ఖర్చు చేస్తున్నారు. కానీ మైలాన్ పరిశ్రమ సారధ్యంలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్లకు నిర్వహణకు ఇటువంటి నిధులు ఇవ్వకపోవడంతో చాలావరకు శుద్ధ జలాల ప్లాంట్లు మూలకు చేరాయి. అందులో భాగంగా చోడమగ్రహారం శుద్ధ జలాలు ప్లాంట్ కూడా మూలకు చేరడంతో ఆ ప్లాంట్ మెయింటినెన్స్ అధిక భారం కావడంతో పంచాయతీ పక్కన పెట్టింది. దీనితో స్థానిక ఓ నాయకుడు ఎమ్మెల్యే దృష్టి తీసుకు వెళ్ళడంతో ఆమె పంచాయతీ నిధుల నుంచి ఖర్చు చేయాలని సర్పంచ్ కు చెప్పకుండానే అధికారులపై ఒత్తిడి తేవడంతో సర్పంచ్ నా నిధుల నుంచి మరమ్మత్తుల నిర్వహించాలని ఎమ్మెల్యే కి ఏం సంబంధం అంటూ ససేవర అనడం తో అధికారులకు అంతు పట్టని సమస్యగా మారింది. సర్పంచు తనకు సంబంధం లేదని చెప్పడంతో ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇంకేమైనా ప్రత్యేక నిధులలో పనిచేస్తారా అన్నదే మిస్టరీగా మారింది. మరి ఈ సమస్య ఇటు దారితీస్తుందో వేచి చూడాలి మరి.

# ఆర్ఎంపిల ముసుగులో నిలువుదోపిడి

### నకిలీ వైద్యున్ని పట్టుకున్న తహసీల్దార్ రవి బృందం, నకిలీ వైద్యుని వద్ద మందులు సీజ్

**పాచిపెంట, జూలై 31, మేజర్ న్యూస్:** అమాయక గిరిజన గిరిజనేతరులును వైద్యం ముసుగులో నిలువు దోపిడీ చేస్తున్న నకిలీ వైద్యుని పాచిపెంట తహసిల్దార్ డి రవి బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తహసిల్దార్ రవి వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలో తాసిల్దారు తో పాటు ఒక బృందాన్న ఏర్పాటు చేసారు. ఈ బృందంలో గురువు నాయుడుపేట ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యాధికారి సురేష్ చంద్రదేవ్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకట సురేష్, డిప్యూటీ తాసిల్దార్ ఉంటారు. ప్రజలకు వైద్యం సక్రమంగా అందుతుందా..? లేదా అన్నది తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు ఉన్నాయి. గురువారం తాసిల్దారు, వైద్యాధికరి సురేష్ చంద్ర దేవ్, తదితరులు హాజరై బీసీ కాలనీలో బంధాన వెంకటరమణ వైద్యం చేస్తుండగా దాడులు నిర్వహించారు. ఒక అమాయక గిరిజనుడికి జ్వరం రావడంతో ఎటువంటి రక్త పరీక్షలు నిర్వహించకుండా జ్వరం అనగానే క్లోరోక్విన్ ఇంజక్షన్, డైక్లో ఫెనైక్ సోడియం ఇంజక్షన్ ఇవ్వడంతో తాసిల్దారు, డాక్టరు పట్టుకొని నువ్వు ఏ నిర్ధారణ చేత ఈ ఇంజక్షన్లు ఇచ్చావని నకిలీ వైద్యున్ని ప్రశ్నించగా ఆ లేదండి జ్వరము అన్నాడు అందుకే ఇంజక్షన్లు ఇచ్చానని సమాధానం చెప్పడంతో ప్రభుత్వ వైద్యాధికారి అవాక్కయ్యారు. సరే నువ్వు ఏమి చదువుకున్నావు, నీకు ప్రభుత్వం ఇచ్చిన సర్టిఫికెట్లు చూపించమని అడుగగా ఆయన దగ్గర ఏటువంటి ప్రభుత్వం నుంచి వచ్చిన సర్టిఫికెట్ లేకపోవడంతో కనీసం ఆర్ఎంపి సర్టిఫికెట్ కూడా లేకపోవడంతో అతనిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ రవి విలేకరులకు తెలిపారు. ఈ



విధంగా పాచిపెంట మండలంలో ఎంతోమంది వైద్యం ముసుగులో అమాయక గిరిజనులు గిరిజనతరులని మోసం చేస్తూ అధిక మొత్తంలో(పీజులు) డబ్బులు గుంజుతూ మోసం చేస్తున్నారు. గిరిజన గ్రామాల్లో సంచి వైద్యం పేరుతో గిరిజనులను మోసం చేస్తూ వీరి జేబులు నింపుకుంటున్నారు. వాస్తవాలు చూసిన తాసిల్దార్ రవి జిల్లా కలెక్టర్కు నివేదిక తయారుచేసి ఇక్కడ జరుగుతున్న వైద్యం పేరుతో అక్రమాలు ను అరికట్టేందుకు జిల్లా అధికారులతో కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఆర్ఎంపీ గాని పీఎంపీ గాని ఎటువంటి సర్టిఫికెట్ లేకుంటే ఎంతోమంది చలామణి అవుతూ వైద్యం పేరిట పేదలను దోచుకుంటున్నారు. గురువారం నాడు స్థానిక వైద్యులు కేసి నాయుడు, నాని తదితరుల వైద్య శిబిరాలలో తనిఖీలు నిర్వహించారు. ఇకపై ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ హెచ్చరించారు. ప్రభుత్వ వైద్యాధికారి సురేష్ చంద్ర దేవ్ మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న దారుణాలను జిల్లా వైద్యాధికారికి తెలియజేస్తానని విలేకరులుకు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు మేలు

### సుజయకృష్ణ రంగారావు



**రామభద్రపురం, జూలై 31, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తుందని మాజీ మంత్రి వర్యు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ సుజయకృష్ణరంగారావు అన్నారు. మండల పరిధిలోని బూసాయవలస గ్రామంలో గురువారం సాయంత్రం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ప్రజా సవ = స్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేసు న్నారన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ను అగ్రగామిగా నిలపడానికి పీ4 అనే కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారని తెలిపారు. పేదరిక నిర్మూళనకు ఈ పథకం ఎంతగానో ఉపకరిస్తుందని అన్నార . ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తున్నారని, అలాగే తల్లికి వలందనం ద్వారా ప్రతీ విద్యార్థికి రూ.15వేలు, దీపంపథకంద్వారా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఏటా 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నారన్నారు. అలాగే డీఎస్సీ ద్వారా 16వేల 347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ఎంతోమంది పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. బీసీ సంక్షేమంలో భాగంగా 34 శాతం రిజర్వేషన్లు నామినేటెడ్ పోస్టులను కేటాయించారని, మహిళా సంక్షేమం కోసం డ్వాక్రా మహిళలకు రూ.28 వేల కోట్లతో బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేశారన్నారు. ఇరిగేషన్ అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలి పారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిపోయిందని, కోట్లాది రూపాయలు అవినీతి చేసి రాష్ట్రాన్ని ఇబ్బందులకు గురిచేశారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహ కల్పిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రాష్ట్రంలో పరిపాలన సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, జిల్లా టీడీపీ బీసీ సంక్షేమం ఉపాధ్యక్షుడు కర్రోతు తిరుపతిరావు, మండల టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయి, పాతరేగ మాజీ సర్పంచ్ గొర్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తుల పాదరక్షలకు వెంకటపద్మ హాస్పిటల్ చైర్మన్ రూ.50 వేలు విరాళం



**విజయనగరం టౌన్, జూలై 30, మేజర్ న్యూస్:** కుష్టువ్యాధి బాధితులకు ప్రత్యేక పాదరక్షలు నిమిత్తం డా. వెంకటేశ్వరావు, పీడీ, పిడియట్రిసిన్ & చైర్మన్ వెంకటపద్మ హాస్పిటల్, ఎక్స రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మరియు డా. పద్మకుమారి, గైనకాలజిస్ట్, రూ.50 వేలు లెప్రా సొసైటీ ఫండ్ రైసింగ్ ఎగ్జిక్యూటివ్ లెంక రమణకు ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా కుష్ఠ వ్యాధిగ్రస్తులకు సహాయ సహకారాలు అందించించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. వారిపై వివక్ష చూపకుండా ప్రేమతో ఆదరించాలని చెప్పారు. లెంక రమణ మాట్లాడుతూ జిల్లాలో లెప్రా సొసైటీ జిల్లా ప్రభుత్వ మహారాజ ఆసుపత్రిలో జిల్లా కుష్ఠ నివారణ అధికారి సహకారంతో బాధితులకు అంగవైకల్యం నివారణకు రిఫరెల్ సెంటర్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా కుష్ఠువ్యాధి బాధితులకు ఉచితంగా ప్రత్యేక పాదరక్షలు, సెల్ఫ్ కేర్ కిట్లు, ఫిజియో థెరపీ సేవలు అందించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా దాతలు నుండి విరాళాలు సేకరిస్తున్నట్లు చెప్పారు.

# విద్యుత్ ఛార్జీల నిలువు దోపిడీ ఆపాలి

## ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి



**బొబ్బిలి, జూలై 31, మేజర్ న్యూస్:** 2014 నుండి 2019 వరకు వాడుకున్న కరెంటుకు మళ్ళీ అదనంగా 3 వేల కోట్లు చార్జీలు గత 36 నెలలు నుండి వసూలు చేస్తున్నారని ప్రజావేదిక నాయకులు పి. శంకర్రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల అధనంగా 40 పైసలు ఇంధన సర్దుబాటు చార్జీలు బాదుడు సాగుతూనే ఉంది. ఈ ఒక్క సంవత్సరంలోనే 2 వేల787 కోట్లు అదనపు భారం వేశారు. ఒకవైపు మిగులు ఉందని చెబుతూనే అదనపు సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అన్నారు. వ్యాపారులు చిన్న పరిశ్రమలపై విద్యుత్తు సుంకం యూనిట్ 6 పైసలు నుండి 100 పైసలకు వైసీపీ ప్రభుత్వం పెంచింది. కూటమి ప్రభుత్వం దానిని తగ్గించకపోగా చట్ట సవరణ చేసి భారం కొనసాగిస్తున్నది. అదనపు లోడు పేరుతో డెవలప్మెంట్ చార్జీలు, వినియోగదారిని డిపాజిట్లు సాకుతో వేల రూపాయలు దొడ్డిదారిన వసూలు చేస్తూనే ఉన్నారు. ఈ భారాలు అన్నింటిని కప్పిపుచ్చి రూ 450 కోట్లు చార్జీలు ట్రూ డౌన్ ద్వారా తగ్గిస్తున్నట్లు నమ్మబలుకుతున్నారు. ఆదాయాలు పెరగక కరెంటు బిల్లులు కట్టలేక జనం అవస్థలు పడుతున్నారు. చిన్నా, మధ్యతరగతి వ్యాపారులు, పరిశ్రమలు దెబ్బతింటున్నాయి. కొన్ని మూతపడుతున్నాయి. ఉపాధి కోల్పోతున్నారు. అభివృద్ధి కుంటుపడుతున్నది. ఈ సర్దుబాటు చార్జీల భారం మీది అంటే మీదిని టిడిపి, వైసిపి, ఒకరి మీద ఒకరు నేపం నెట్టుకుంటున్నారు. ఈ పాపం బిజెపి, టిడిపి, వైసిపి జనసేన అందరివాటా ఉన్నది. అందరూ దోషులే ఆదాని స్మార్ట్ మీటర్లు ఆపాలి పెట్టిన మీటర్లు తొలగించాలి ఇంధన సర్దుబాటు చార్జీలు విధానాన్ని పూర్తిగా తొలగించాలి అదనపు భారాలు తగ్గించాలి. ఇప్పటి వరకు వసూలు చేసిన సర్దుబాటు చార్జీలు ప్రజలకు తిరిగి చెల్లించాలి. ఉద్యమంలో కలసి రండి స్మార్ట్ మీటర్లను అడ్డుకుందాం. విద్యుత్తు చార్జీలు తగ్గించుకుందాం, కలిసి రండి ఆగస్టు 5న బొబ్బిలి డివిజనల్ ఆఫీసు వద్ద జరిగే ఆందోళనలో సంతకాలు వినతి పత్రాలతో తరలిరండని ప్రజా వేదిక పిలుపు నిచ్చింది.

# ఆర్ ఎం పి, ప్రైవేట్ క్లినిక్ లు, మందుల షాపులు తనిఖీ చేసిన తహసిల్దార్ బృందం



**గుమ్మలక్ష్మీపురం, జూలై 31, (మేజర్ న్యూస్) :** జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సామల భాస్కరరావు ఆదేశాల మేరకు గురువారం వైద్య ఆరోగ్యశాఖ, రెవిన్యూ, పోలీస్ అధికారులు మండలంలో ఉన్న మందుల షాపులతోపాటు ప్రైవేటు క్లినిక్ లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా మండల తహసిల్దార్ ఎన్. శేఖరంతో పాటు, తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అభిలాష్, ఎల్విన్ పేట సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, మండల కేంద్రంలో మందుల షాపులను తనిఖీ చేయడంతో పాటు, ప్రైవేట్ క్లినిక్ లను తనిఖీ చేశారు. అనంతరం మండల తహసిల్దార్ శేఖరం మాట్లాడుతూ.. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు ప్రైవేట్ క్లినిక్లను ఆర్ఎంపి పి.ఎం.పి ల క్లినిక్లను తనిఖీలను చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రైవేటు క్లినిక్ లను నిర్వహించకూడదని పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రజలు ఆర్ ఎం పి మరియు నాటు వైద్యులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవాలని కోరారు. మలేరియా, డెంగ్యూ ,తదితర వ్యాధులకు సంబంధించిన మందులు, కిట్స్ ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ తనిఖీలలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాన్లపై అప్రమత్తతే ఆయుధం



**బొబ్బిలి, జూలై 31, మేజర్ న్యూస్:** తుఫాన్లు వచ్చే సమయంలో తీర ప్రాంతంలో ఉండే మత్స్యకారులకు అప్రమత్తతే ఆయుధం గా మారాలని భోగాపురం రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్ సూచించారు. మండలంలోని ముక్కాం తీర ప్రాంత గ్రామంలో మత్స్యకారులకు అవగాహన కల్పించి మాక్ డ్రిల్ నిర్వహించారు. గతంలో వచ్చినటువంటి హుద్ హుద్, నీలం, పెథాయ్ వంటి తుఫానులతో తీరం భారీగా కోత పడిందని తీరం వద్దన ఉండేవాళ్లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తాసిల్దార్ రవణమ్మ ఆదేశాల మేరకు తీర ప్రాంత గ్రామాలైన చేపలకంచేరు, కొండరాజుపాలెం, ఎర్రముసలయ్య పాలెం వంటి ప్రాంతాల్లో రెవిన్యూ సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు ముందస్తు తుఫానులపై హెచ్చరికలు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తదితర సిబ్బంది మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన సాంఘీక సంక్షేమ శాఖ డీడి



**చీపురుపల్లి, జూలై 31, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా ఉపసంచాలకులు అన్నపూర్ణమ్మ గురువారం సందర్శించారు. వసతి గృహంలోని విద్యార్థుల హాజరు, విద్యార్థుల విద్యా సామర్థ్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహంలో అమలు చేస్తున్న మెనూ, రికార్డులను పరిశీలించి విద్యార్థులకు వండిన ఆహారపదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణదశలో ఉన్న వసతి గృహ పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయించి విద్యార్థులను సొంత భవనానికి తరలించమని సూచించారు. ఆమె తో పాటు వసతి గృహసంక్షేమ అధికారి మంగళగిరి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## రక్షా బంధం ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలి: బ్రహ్మ కుమారీస్



**బొబ్బిలి, జూలై 31: మేజర్ న్యూస్:** రాఖీ ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం బొబ్బిలి బ్రహ్మ కుమారీస్ సేవా కేంద్రానికి ' బాల బ్రహ్మ చారి' మరియు బొబ్బిలి లో ప్రముఖ యోగా శిక్షకులుగా ఉన్న శ్రీ ప్రసాద్ గురువు గౌరవ అతిథిగా విచ్చేసారు. అనేకమంది స్థానిక బ్రహ్మ కుమారీ కుమారుల సమక్షంలో ఈ రోజు, సంస్థ ముఖ్యకేంద్రం మౌంట్ అబు నుండి బహుకరించబడిన ప్రత్యేక రాఖీని శ్రీ ప్రసాద్ వారి స్వాహస్తాలతో ఆవిష్కరణ చేశారు. తదనంతరం బొబ్బిలి సెంటర్ నిమిత్త అక్కయ్య బికె రాజేశ్వరి ఈ రక్షాబంధన యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. విషయ వికారాలకు, వ్యసనాలకు బానిసలైన వారిని వాటినుండి విముక్తులుగా చేయటమే ఈ రాఖీ ఉత్సవ ముఖ్య ఉద్దేశ్య మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఈ రోజు ప్రారంభమై ఆగష్టు 9 వ తేదీ వరకు మన 5 మండలాల్లో నిర్వహిస్తామని తెలియజేసారు. తరువాత అతిథులకు రాఖీని ధరింపచేసి వారికి ఈశ్వరీయ కానుకను అందజేశారు. ఈ కార్యక్రమానికి పిరమిడ్ యోగ గురువు శ్రీ చంద్రమౌళి ఇంకా 40 మంది పైగా రాజయోగ సాధకులు హాజరయ్యారు.

# సాయిబాబా ఆలయంలో భారీ అన్నదానం



**రామభద్రపురం, జూలై 31, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అరికతోట గ్రామానికి చెందిన కోమటిపల్లి సత్యం, అమ్మదమ్మల జ్ఞాపకార్థం వారి కుమార్తె బర్ల మీనాక్షి . తిరుపతి ఈ కార్యక్రమం నిర్వహించారు. సాయిబాబాకు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు..

# దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



**రామభద్రపురం, జూలై 31, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రంలో గురువారం సమగ్ర శిక్షా సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిళ్ళు, వీల్చైర్స్, వినికి యం త్రాలను మండల విద్యాశాఖాధికారి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా దివ్యాంగులకు ఎస్కార్టులు, రవాణా భత్యం, బాలికలకు స్టైఫండ్, ఫిజియోథెరఫీ, ఫెన్షన్లు వంటి సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. వీరిని దివ్యాంగులు సక్రమంగా వినియోగించు కొని అభివృద్ధి పథంలో నడవాలని కోరారు. దివ్యాంగత్వం అనేది శరీరానికే తప్ప మనసుకు కాదని, ఈ లోపాలను అధిగమించి అందరితోపాటు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రవ ఎంలో భవిత ఐఈఆర్పులు చింతల రాజేశ్వరి, గండి తేజశ్విని, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆశా సమస్యల పరిష్కార వేదిక



**పార్వతీపురం,జూలై31, మేజర్ న్యూస్ :** ఆశా సమస్యల పరిష్కార వేదికను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్రంలో ఎన్జీఓ హోం లో గురువారం నిర్వహించిన ఆశా గ్రీవెన్స్ కు ప్రతీ పిహెచ్సీ నుండి ఒక ఆశా కార్యకర్త ప్రతి నిధిగా హాజరయ్యారు. వారి సమస్యలను గ్రీవెన్స్ లో ప్రస్తావించి ఫిర్యాదులను డిఎంహెచ్ఓ కు అందజేశారు. వీటిలో ప్రధానంగా వారి విధి విధానాలకు సంబంధించి ఆశ జాబ్ చార్ట్ మేరకు విధులు అమలయ్యేలా ఉండాలని పలు సమస్యలను నివేదించారు. గ్రీవెన్స్ లో అందజేసిన ఫిర్యాదులను పరిశీలించి తగు పరిష్కారం చూపుతామని డిఎంహెచ్ఓ వారికి తెలియజేశారు. ప్రతీ ఆశా కార్యకర్తకు గుర్తింపు కార్డు ఉండేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, ఎపి డిమియలజిస్ట్ దా కౌశిక్, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, డిసిఎం విజయలత,హెచ్ఈ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో ఒకరు పారిశ్రామిక, వ్యాపారవేత్తగా ఎదగడం చంద్రబాబు లక్ష్యం



**పార్వతీపురం, జులై 31, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి కుటుంబంలోనూ ఒకరు పారిశ్రామిక వ్యాపారవేత్తగా ఎదగడం ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని ఆ దిశగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పార్వతీపురంలో గురువారం శుభమస్తు కళ్యాణ మండపంలో నిరుద్యోగులు యువకుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో 95% మంది ఉద్యోగులు కేవలం ఐదు శాతం మంది పారిశ్రామిక, వ్యాపారవేత్తల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. అందరూ బాగా చదువుకుని ఉద్యోగం సంపాదించాలని తాపత్రయపడటం సరికాదని పారిశ్రామికవేత్తలుగా వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. రోడ్డు పక్క చిరు వ్యాపారం చేసుకునే వ్యక్తి రోజుకు వేలాది రూపాయల సంపాదిస్తారని ఏ ఉద్యోగి అంత మొత్తం సంపాదిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నిరుద్యోగులు యువకుల ఆలోచనలో మార్పు రావాలని కోరారు. పారిశ్రామిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు సీడాఫ్ సంస్థ అనేక అవకాశాలను కనిపిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సు తర్వాత పార్వతీపురం లోని చాలామంది యువకులు పారిశ్రామిక వ్యాపారం రంగాల వైపు ముగ్గు చూపుతారని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడాప్ – సర్ప్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రతినిధులు, సెంట్యూరియన్ యూనివర్సిటీ ప్రొఫెసర్స్,నియోజకవర్గ , పట్టణ మరియు మండల ఔత్సాహిక యువత , కార్యకర్తలు పాల్గొన్నారు

## కొత్త పింఛన్లు మంజూరిలో గోప్యత ఎందుకో!!

### కొత్త పింఛన్లు మంజూరితో అవ్వలో ఆనందం.!



**మెరకముడిదాం జూలై 31మేజర్ న్యూస్:** కొత్త పింఛన్లు మంజూరి లో అధికారులు గోప్యత పాటించడంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఏదైనా ఒక కొత్త కార్యక్రమం జరిగే తప్పుడు ముందుగా పత్రికలు ద్వారా ఆ విషయం అందరికి తెలిపే భాధ్యత అధికారులుపై ఉంది. ఎందుకో, ఏమో గానీ అధికారులు దీనిపై ఉత్సుకత చూపలేదు. గత ఆరునెలలుగా పౌజ్ కోటా కింద పింఛన్లు మంజూరు కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పింఛన దారులకు శుభవార్త అందింది. గత ఆరు నెలలుగా పెండింగులో ఉన్న పాజ్ కోటా పింఛన్లు ఆగస్టు నెలకు మంజూరి అయినట్లు అధికార యంత్రాంగం బయటకు చెప్పక పోయినా, విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇది వరిలో పింఛను కోసం దరఖాస్తు చేసిన విడోలుకు ఆగస్టు ఒకటవ తేదీ నుండి ప్రభుత్యం కొత్త పింఛన్లు మంజూరుచేసినట్లు తెలియడంతో విడోల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. అయితే ఈ కొత్త పింఛన్లు మంజూరు పై మండల పరిషత్ అధికారులు కనీసం కిమ్మనలేదు. అంతా గోప్యతగా ఉంచారు. చిన్న, చిన్న విషయాలకు పత్రికల్లో ప్రెస్ మీట్స్, ప్రకటనలు ఇచ్చే అధికారులు ఈ విషయంలో తీరిక లేదా! అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఎట్టకేలకు మంజూరైన పింఛన్లు పై గోప్యత ఎందుకు పాటించారో ! ఆ అధికారులకే తెలియాలి. దీనిని మూడు రకాలుగా అర్థం చేసుకోవచ్చు. పించన్లు మంజూరు పై ప్రజా ప్రతినిధులుకు తెలియకుండా చేసేందుకైనా అవ్వాలి. లేదా! ప్రభుత్యం చేసే మంచి కార్యక్రమం ను ప్రజలకు తెలియకుండా ఉంచేందుకు అయినా అవ్వాలి. లేదా 24 గంటలు పని ఒత్తిడితో క్షణం తీరిక లేకుండా అయినా ఉండాలి. ఏది ఏమైనా ఎట్టకేలకు మంజూరైన పింఛన్లు మంజూరు వంటి మంచి సమాచారం ను పత్రికలు కు ఇవ్వకుండా తప్పించుకొని సమాచారమును తొక్కిపెట్టడం పై తీవ్ర విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లతో ప్రజలకు నష్టం



**లక్కవరపుకోట, జూలై 31, మేజర్ న్యూస్:** రాష్ట్ర ములో కొత్త గా విద్యుత్ శాఖ ద్వారా గృహలకు బిగి స్తున్న ప్రీ ఫెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లు వలన విద్యుత్ వినియోగ దార్లకు నష్టం తప్పితే లాభం ఏమీ లేదని ఇది కేవలం కార్పొరేట్ కంపెనీలు అయిన అదాని వంటి వారికీ మేలు చేయడానికి తప్పితే ఇంకేం కాదని సి టు నాయకులు పేర్కొన్నారు కేంద్రం లో మోడీ ప్రభుత్వం ఆశ చూపిన కొన్ని రాయితీలకు ఆశ పడి అప్పట్లో జగన్ ప్రభుత్వం వీటిని అమర్చేందుకు ఒప్పుకుంటే వాటిని తిరస్కరించి స్మార్ట్ మీటర్లను తగల బెట్టండి అని పోరాటం చేసిన టీడీపీ పార్టీ కూటమి ప్రభుత్వం అప్పుడు వైసీపీ ని తప్పు బట్టి ఇప్పుడు వారి కంటే అనేక తప్పుడు ఒప్పందాలను ప్రవేట్ వ్యక్తులు తో విద్యుత్ కొను గోళ్లు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు కోసం చేసుకొని ఏమీ తెలియనట్టు వ్యవహారిస్తూ అది క బిల్లులు ట్రూ అఫ్ చార్జెస్ రూపం లో ఇందన సర్దు బాటు చార్జీల రూపం లో వాసులు చేస్తూ ప్రజల నడ్డి విరిచే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని ఇదంతా మోడీ మాయాజాలమని ప్రజలు గ్రహించాలి అని సి ఐ టి యు నాయకులు గాడి అప్పారావు తరిని వెంకట రమణ లు పేర్కొన్నారు వెంటనే ప్రజలపై మోపిన అదనపు చార్జీల విధానాన్ని అపి ఇంత వరకు వసూలు చేసిన డబ్బులు విద్యుత్ వినియోగ దారులకు వెంటనే చెల్లించాలి అని స్మార్ట్ మీటర్ బిగించ వద్దని ప్రజలు అడ్డుకోవడం ద్వారా ఈ మీటర్ల వలన పాడే అదనపు బారాన్ని అప వచ్చని ప్రజల భాగస్వామ్యం తో జరిగే స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమము లో అందరు పాల్గొనాలి అని గురువారం సి టు నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రం అందజేశారు

## పదవికి కళంకం తెచ్చిన పార్వతీపురం మున్సిపల్ చైర్పర్సన్

### ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, జులై 31, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మున్సిపల్ చైర్పర్సన్ ఆ పదవికి కళంకం తెచ్చారని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జరిగిన పార్వతీపురం మున్సిపల్ సమావేశంలో చైర్పర్సన్ తీరు దారుణంగా ఉందని మండిపడ్డారు. సమావేశానికి అధ్యక్షత వహించి అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాల్సిన చైర్పర్సన్ సభ నుండి వాకౌట్ చేయడం విచారకరమన్నారు. చైర్పర్సన్ తన కుటుంబ సభ్యులకు నైట్ షెల్టర్ కావాలని, స్వయంగా ఆదేశాలు జారీ చేయడంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ నుండి వాకౌట్ చేసి వెళ్లిపోయారని ఇది సభా నియమాలకు వ్యతిరేకమని విమర్శించారు. చైర్పర్సన్ గతంలోనూ పలుమార్లు ఇలాగే సభ నుండి వాకౌట్ చేసి ప్రజల చిత్కారాలు అనుభవించారని, అయినా మార్పు రాలేదని దుయ్యబట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు 154 సీట్ల నుండి కేవలం 11 సీట్లకే పరిమితం చేసిన వారిలో పరివర్తన రాలేదని మండిపడ్డారు. ప్రజలు అసహ్యహించుకుంటున్నా వారిలో ఇసుమంతైనా మార్పు రాకపోవడం దురదృష్టకరమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి కనీసం సీట్లు కూడా రావని జోష్యం చెప్పారు. ఇలాంటి చైర్పర్సన్ ఉండటం పార్వతీపురం ప్రజల దౌర్భాగ్యం అని ఆవేదన వెలిబుచ్చారు. ఇకనైనా ప్రవర్తనను మార్చుకుని ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చైర్పర్సన్ కు సూచించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే చైర్పర్సన్ కు ఎంతో గౌరవం ఇచ్చానని, సభ నిర్వహణ బాధ్యతలు ఆమెకే అప్పచెప్పి తాను ఒక సభ్యుడుగా పక్కనే కూర్చున్నానని గుర్తు చేశారు అయినా అహంకార ధోరణితో చైర్ పర్సన్ వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని, పార్వతీపురం ప్రజలను అగౌరపరిచారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆక్షేపించారు.

# ఆర్ఎంపిల ముసుగులో నిలువుదోపిడి

### నకిలీ వైద్యున్ని పట్టుకున్న తహసీల్దార్ రవి బృందం



**పాచిపెంట, జూలై 31, మేజర్ న్యూస్:** అమాయక గిరిజన గిరిజనేతరులును వైద్యం ముసుగులో నిలువు దోపిడీ చేస్తున్న నకిలీ వైద్యుని పాచిపెంట తహసిల్దార్ డి రవి బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తహసిల్దార్ రవి వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలో తాసిల్దారు తో పాటు ఒక బృందాన్న ఏర్పాటు చేసారు. ఈ బృందంలో గురువు నాయుడుపేట ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యాధికారి సురేష్ చంద్రదేవ్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకట సురేష్, డిప్యూటీ తాసిల్దార్ ఉంటారు. ప్రజలకు వైద్యం సక్రమంగా అందుతుందా..? లేదా అన్నది తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు ఉన్నాయి. గురువారం తాసిల్దారు, వైద్యాధికరి సురేష్ చంద్ర దేవ్, తదితరులు హాజరై బీసీ కాలనీలో బంధాన వెంకటరమణ వైద్యం చేస్తుండగా దాడులు నిర్వహించారు. ఒక అమాయక గిరిజనుడికి జ్వరం రావడంతో ఎటువంటి రక్త పరీక్షలు నిర్వహించకుండా జ్వరం అనగానే క్లోరోక్విన్ ఇంజక్షన్, డైక్లో ఫెనైక్ సోడియం ఇంజక్షన్ ఇవ్వడంతో తాసిల్దారు, డాక్టరు పట్టుకొని నువ్వు ఏ నిర్ధారణ చేత ఈ ఇంజక్షన్లు ఇచ్చావని నకిలీ వైద్యున్ని ప్రశ్నించగా ఆ లేదండి జ్వరము అన్నాడు అందుకే ఇంజక్షన్లు ఇచ్చానని సమాధానం చెప్పడంతో ప్రభుత్వ వైద్యాధికారి అవాక్కయ్యారు. సరే నువ్వు ఏమి చదువుకున్నావు, నీకు ప్రభుత్వం ఇచ్చిన సర్టిఫికెట్లు చూపించమని అడుగగా ఆయన దగ్గర ఏటువంటి ప్రభుత్వం నుంచి వచ్చిన సర్టిఫికెట్ లేకపోవడంతో కనీసం ఆర్ఎంపి సర్టిఫికెట్ కూడా లేకపోవడంతో అతనిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ రవి విలేకరులకు తెలిపారు. ఈ విధంగా పాచిపెంట మండలంలో ఎంతోమంది వైద్యం ముసుగులో అమాయక గిరిజనులు గిరిజనతరులని మోసం చేస్తూ అధిక మొత్తంలో(పీజులు) డబ్బులు గుంజుతూ మోసం చేస్తున్నారు. గిరిజన గ్రామాల్లో సంచి వైద్యం పేరుతో గిరిజనులను మోసం చేస్తూ వీరి జేబులు నింపుకుంటున్నారు. వాస్తవాలు చూసిన తాసిల్దార్ రవి జిల్లా కలెక్టర్కు నివేదిక తయారుచేసి ఇక్కడ జరుగుతున్న వైద్యం పేరుతో అక్రమాలు ను అరికట్టేందుకు జిల్లా అధికారులతో కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఆర్ఎంపీ గాని పీఎంపీ గాని ఎటువంటి సర్టిఫికెట్ లేకుంటే ఎంతోమంది చలామణి అవుతూ వైద్యం పేరిట పేదలను దోచుకుంటున్నారు. గురువారం నాడు స్థానిక వైద్యులు కేసి నాయుడు, నాని తదితరుల వైద్య శిబిరాలలో తనిఖీలు నిర్వహించారు. ఇకపై ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ హెచ్చరించారు. ప్రభుత్వ వైద్యాధికారి సురేష్ చంద్ర దేవ్ మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న దారుణాలను జిల్లా వైద్యాధికారికి తెలియజేస్తానని విలేకరులుకు తెలిపారు.

## నేడు తెదేపా మండల కమిటీ ఎన్నికకు సన్నద్ధం



**భోగాపురం, జులై 31: మేజర్ న్యూస్:** భోగాపురం మండల కేంద్రం తెదేపా కార్యాలయంలో శు క్రవారం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నిక జరగనుందని మంలపార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు తో పాటు మండలానికి సంబంధించి మహిళా అధ్యక్షులు, కార్యదర్శులు, తదితర అనుబంధ కార్యవర్గం ఎన్నిక జరగనుందని తెలియజేశారు. దీనికి మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## అల్లాడ పిఏసిఎస్ అధ్యక్షులుగా వెలమల చంద్రభూషణ్..



**జలుమూరు, జూలై 31, మేజర్‌న్యూస్:** మండలంలోని అల్లాడ పిఏసిఎస్ అధ్యక్షులుగా వెలమల చంద్రభూషణ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. చైర్మన్ తో పాటు ఇద్దరు డైరెక్టర్లు సనపల రాంజీ, కొబగాపు వెంకట్రావు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలని, రైతులు సమస్యలపై దృష్టి సారించాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్షలు మేరకు రైతులు శ్రేయస్సు ప్రధాన లక్ష్యంగా చేపట్టి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ సివ్వాల సూర్యం, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, జడ్పిటిసి మెండ విజయశాంతి రాంబాబు, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కింజరాపు సత్యనారాయణ, చల్లవానిపేట పిఏసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు తర్ర బలరాం, బగ్గు గోవిందరావు, మంచి రెడ్డి రామచంద్రరావు తో పాటు సీఈవో గిరిధర్, సిబ్బంది, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్‌లు రెవెన్యూ లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకోవాలి

### –జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జులై 31, మేజర్‌న్యూస్:** సబ్ రిజిస్ట్రార్ లకు నిర్దారించిన రెవెన్యు లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. గురువారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రార్ కార్యాలయాల నందు ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. రీసర్వే అయిన గ్రామాల్లో సమస్యాత్మకంగా ఒకరి పేరు మీద ఉన్న ఆస్తి వేరొకరి పేరు మీద నమోదైందని వెంటనే వేరొకరి పేరు మీద రిజస్ట్రేషన్ చేయడం వంటి సమస్యలపై తరుచూ వినతులు అందుతున్నాయన్నారు. కావున రిజస్ట్రేషన్ సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావుకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎల్ పి ఎమ్ ఆధారంగా రిజస్ట్రేషన్ కు వచ్చిన ప్రతి డాక్యుమెంట్ విషయంలో లింక్ మరియు ఈసి తప్పక చూసి పూర్వ యాజమాన్య హక్కులను రూఢీకరించుకోవాలని ఆదేశించారు. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ విషయంలో ఎక్కడా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమకు నిర్దారించిన కాలములో స్లాట్ పూర్తి కావాలన్నారు. వివాహ రిజిస్ట్రేషన్ విషయం లో కూడా పబ్లిక్ కు ఫెసిలిటేషన్ డెస్క్ చేయాలని సూచించారు. ప్రభుత్వంకు చెల్లించాల్సిన అన్నిరకాల బాకీలను నిర్ణీత సమయంలో వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించాలన్నారు. ఈ విషయంలో అశ్రద్ధ వహించరాదన్నారు. రాబోయే సమీక్ష నాటికి ఈ విషయంలో పురోగతి కనిపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ కె.మన్మధరావు, 10 మంది సబ్ రిజిస్ట్రార్ లు పాల్గొన్నారు.

# 'గారా ' అంటే వైద్య శాఖలో ఓ బ్రాండ్...!

### – సన్మాన సభలో కొనియాడిన వైద్య అధికారులు



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** వైద్య ఆరోగ్య శాఖలో ఏ అధికారిక పనులు చేపట్టాలన్నా గారా సత్యనారాయణ కు ఫైల్ యిస్తే బాగుంటుందని అధి.కారులు భావిస్తుంటారని పలువురు వైద్య అధికారులు పేర్కొన్నారు. కేజీహెచ్ పరిపాలన అధికారి గారా సత్య నారాయణ గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్బంగా కేజీహెచ్ ఆంధ్ర వైద్య కళాశాల గేలరీలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో సత్య నారాయణ సేవలను కొనియాడారు. ఆయన ఏ పని చేసినా ఓ బ్రాండ్ లా గుర్తింపు పొందారని, ఆయన సుధీర్ఘ అనుభవం అంతా కలిపి ఫైల్ ను చక్కగా రూపొందించేవారని వెల్లడించారు. వైద్య శాఖలో ఒక్క మెమో కూడా అందుకోకుండా దాదాపు నాలుగు దశాబ్దాలు సేవలాందించడం అంత సులువు కాదన్నారు. ఒక్క కార్యాలయం లోనే కాకుండా కుటుంబ మొత్తాన్ని అభివృద్ధి చేసిన తీరు అద్భుతంగా పేర్కొన్నారు. కుమారులిద్దరినీ ఉన్నత ఉద్యోగాలు పొందేలా ప్రోత్సహించిన తీరు పలువురు ఉద్యోగులకు ఆదర్శమని కొనియాడారు. ఈ సందర్బంగా సత్య నారాయణ, నిర్మల కుమారి దంపతులను ఘనంగా గజ మాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ వాణి, ఏఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ కే వి ఎస్ సంధ్యా దేవి, డిప్యూటీ కలెక్టర్ బి వి రమణ, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాధకృష్ణ, డిప్యూటీ కమాండర్ జి. అభిలాష్ కేజీహెచ్ లోని అన్ని విభాగాల అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ

### – పీఎం కిసాన్ నిధులు విడుదల

### జిల్లాలో 2,31,688 రైతులకు లబ్ధి


### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 31, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 2వ తేదీ శనివారం నాడు అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున పండుగ వాతావరణంలో ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు,శాసనసభ్యులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. అనకాపల్లి కలెక్టరేట్ వీడియో కన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 46 లక్షల 85 వేల 830 మంది రైతులను అర్హత కలిగిన వారుగా గుర్తించడం జరిగిందని, వీరందరకీ అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 5వేలు, పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం తరపున రూ. 2 వేలు వెరశి రూ. 7 వేలు రైతుల ఖాతాల్లో జమచేయనున్నట్లు చెప్పారు. ప్రతీ జిల్లా కేంద్రంలో ఆగష్టు 2వ తేదీ శనివారంనాడు ఈ కార్యక్రమం ప్రారంభం కావాలని, అన్ని నియోజక వర్గాల్లోని ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని సీఎం ఆదేశించారు. కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకాల క్రింద ఈ రోజు వరకు 2,31,688 మంది రైతులు అర్హులుగా గుర్తించడం జరిగిందని, వీరందరికీ ఆగష్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం క్రింద 5000 – పీఎం కిసాన్ పథకం క్రింద 2000, మొదటి విడత గా మొత్తం ఒక్కొక్క రైతుకి 7000 రూపాయల నిధులు రైతుల ఖాతాలో జమకానున్నాయి కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కె సత్యన్నారాయణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు ఆధ్వర్యంలో జీ రైటర్స్ రూమ్ సెలక్షన్స్..

### ఈ ఆదివారం మన విశాఖపట్నంలో!




**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** ఆసక్తికరమైన, ఆలోచనలు రేకెత్తించే కథలతో బుల్లితెర ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఔత్సాహిక రచయితలకు గొప్ప అవకాశాన్ని అందిస్తోంది. జీ రైటర్స్ రూమ్ కేవలం ప్రతిభను వెలికితీసే ప్రయత్నం మాత్రమే కాదుఇది 'యువర్స్ ట్రూలీ Z అనే కంపెనీ బ్రాండ్తో ప్రారంభమైన ఒక సృజనాత్మక ఉద్యమం. ఈ కార్యక్రమం జీ యొక్క అన్ని ప్లాట్‌ఫామ్‌లలో కథలను మరింత సమర్థవంతంగా మార్చడమే లక్ష్యంగా మొదలైంది. సరికొత్త దృక్పథాల కోసం పెరిగిన డిమాండ్ నేపథ్యంలో, సృజనాత్మకత కలిగిన రచయితలను గుర్తించడంతోపాటు సృజనా సామర్థ్యం, రచయితల వృత్తిగత ప్రపంచం మధ్య అంతరాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఎంపికైన రచయితలకు విస్తృతమైన Z సంస్థలోని టీవీ, డిజిటల్, సినిమా ప్లాట్‌ఫామ్‌ల కోసం సమర్థవంతమైన, ఆకర్షణీయమైన కథలను రూపొందించే అవకాశం లభిస్తుంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న జీ రైటర్స్ రూమ్ కార్యక్రమంలో భాగంగా జీ తెలుగు ఆగస్టు 3న విశాఖపట్నం వేదికగా రచయితలను ఎంపిక చేయనుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని తెలుగు రచయితలను ప్రోత్సహించడమే లక్ష్యంగా జీ తెలుగు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. జీ తెలుగులో రాబోయే సీరియల్స్కి బలమైన కథలను రాసే రచయితలతోపాటు సినిమా కథకులను సైతం ఎంపిక చేయనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు రాత పరీక్షలో పాల్గొనాల్సి ఉంటుంది. ఈ పరీక్షలో ఎంపికైన అభ్యర్థులు రైటర్స్ రూమ్లో చేరే అవకాశం లభిస్తుంది. ఈ జాబితాలో ఎంపికైన రచయితలకు పరిశ్రమ నిపుణులు రచనాశైలిలో మెలకువలు నేర్పిస్తారు. జీ నుంచి రాబోయే ప్రాజెక్టులలో ఈ రచయితలు భాగమయ్యే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమం గురించి జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, జీ తెలుగు, తమిళం, ZEE5 తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడురు మాట్లాడుతూ.. 'జీ రైటర్స్ రూమ్ ఔత్సాహిక రచయితలు వారిలోని సృజనాత్మకతను వెలికితీసే ఒక అద్భుతమైన అవకాశం. ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన రచయితలు మా సంస్థలోని విభిన్న వేదికలపై రూపొందే సీరియల్స్, సినిమాలు, వెబ్సిరీస్లకు కథలను అందిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న రచయితలు తమలోని ప్రతిభకు సానపెట్టి సరికొత్త కథలతో భవిష్యత్తుకు బాటలు వేసుకునే చక్కని అవకాశం. విశాఖపట్నంలో ఈ ఆదివారం జరగనున్న సెలక్షన్స్ను తెలుగు రచయితలు సద్వినియోగపరుచుకోవాలి.' అన్నారు.

# జెడ్పీలో టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్‌ల నుండి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు



**శ్రీకాకుళం, జూలై 31, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ లో టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్ ల నుండి సీనియర్ సహాయకులు గా పదోన్నతులు కల్పిస్తూ జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ గురువారం బంగళాలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీనియర్ సహాయకులుగా పదోన్నతి పొందిన ఉద్యోగులు కష్టపడి పని చేసి జిల్లా పరిషత్ యాజమాన్యానికి మంచి పేరు, ప్రతిష్ట లు తేవాలని ఆకాంక్షించారు అర్హులైన జూనియర్ అసిస్టెంట్ / టైపిస్ట్ లకు సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రాలను అందజేశారు. జి.లక్ష్మణ రావు టైపిస్ట్ మండల ప్రజా పరిషత్ పలాస వారిని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, టెక్కలి లో సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందించియున్నారు. ఆర్.కిషోర్ కుమార్, టైపిస్ట్ మండల ప్రజా పరిషత్, సీతంపేట వారిని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, రేగిడి ఆమదాలవలసలో సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందించియున్నారు. జి. ఈశ్వర రావు, టైపిస్ట్ మండల ప్రజా పరిషత్, జలుమూరును పి.ఆర్.ఐ సబ్ డివిజన్ నరసన్నపేటలో సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందించియున్నారు. ఎస్.సంపత్ కుమార్, జూనియర్ సహాయకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాపరను మండల ప్రజా పరిషత్ కార్యాలయం, భామినిలో సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందించియున్నారు. జె.మీరాభాయ్, జూనియర్ సహాయకులు కార్యాలయం, పాతపట్నంను మండల ప్రజా పరిషత్ కార్యాలయం, కొత్తూరు లో సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందించియున్నారు. సంజయకుమార్ సాహు, టైపిస్ట్, మండల ప్రజా పరిషత్, కంచిలిని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, సోంపేటలో సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందించియున్నారు. బి.శివరాం, జూనియర్ సహాయకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీకూర్మంను మండల ప్రజా పరిషత్ కార్యాలయం, పాలకొండలో సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందించియున్నారు. పి.మాలతి, జూనియర్ సహాయకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మందసను మండల ప్రజా పరిషత్ కార్యాలయం, సీతంపేటలో సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందించియున్నారు. పి.వి.మిశ్రా, జూనియర్ సహాయకులు, జిల్లా పరిషత్ కార్యాలయం, శ్రీకాకుళంను మండల ప్రజా పరిషత్ కార్యాలయం, సంతబొమ్మాళి లో సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందించియున్నారు. జి.వి.రమణ, జూనియర్ సహాయకులు, జిల్లా పరిషత్ కార్యాలయం, శ్రీకాకుళం ను మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఎచ్చెర్లలో సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందించియున్నారు. బి.గిరి,టైపిస్ట్, ఆర్.డబ్ల్యు.ఎస్. %డ% ఎస్ సబ్ డివిజన్, ఎచ్చెర్లను, ఆర్. డబ్ల్యు ఎస్. అండ్ ఎస్ సబ్ డివిజన్(ప్రోజక్ట్)), పలాసలో సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రం అందించియున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఎన్.వి.శ్రీధర్ రాజా , ముఖ్య కార్య నిర్వహణాధికారి, , డి. సత్యనారాయణ, ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి, సి. సెక్షన్ అడ్మినిస్ట్రేటివ్ , సి.సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీమా పై అవగాహన లేక అవస్థలు

-లబ్ధిదారునికి 10 లక్షల చెక్కు అందజేత

-ఏపీజీబీ ఆర్ఎం అర్జునరావు



ఆమదాలవలస, జూలై 31, మేజర్ న్యూస్

బ్యాంకు ఖాతాదారులకు గ్రామీణ బ్యాంక్ సేవలపై స్పష్టమైన అవగాహన లేకపోవడంతో బీమా, ఇతర సదుపాయాలను పొందలేకపోతున్నారని ఏపీ గ్రామీణ బ్యాంక్ పార్వతీపురం రీజినల్ మేనేజర్ కె.అర్జునరావు స్పష్టం చేశారు. బూర్జ గ్రామీణ బ్యాంకులో ఆర్ఎం ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా ఏపీజీబీ బూర్జ శాఖ పరిధిలో ఉన్న అన్నంపేట గ్రామానికి చెందిన బాలి వెంకటరమణ గతంలో బూర్జ ఏపీ గ్రామీణ బ్యాంకులో 500 రూపాయలు ఎస్బిఐ జనరల్ బీమా చెల్లించారు. వెంకటరావు దురదృష్టవశాత్తు ప్రమాదంలో మరణించడంతో ఆయన భార్య బాలి చిన్నమ్మడుకు గురువారం బూర్జ బ్రాంచ్ లో పది లక్షల రూపాయలు విలువచేసే చెక్కును రీజనల్ మేనేజర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ వీటిని సద్వినియోగం చేసుకొని పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నతగా తీర్చిదిద్దాలని, కుటుంబం ఆర్థికంగా ఎదుగుతూ వెంకటరావు ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన కోరారు. అనంతరం ఎఫ్ ఐ సి నోడల్ ఆఫీసర్ ఏం మన్మధరావు, బూర్జ బ్రాంచ్ మేనేజర్ నార్ని కిషోర్ మాట్లాడుతూ టీవీ, ఫ్రిడ్జ్ ,సెల్ వంటి వస్తువులకు, వాహనాలకు ఇన్సూరెన్స్ చేయిస్తున్న ఈ రోజుల్లో, మనకోసం, మన పిల్లల కోసం, తల్లిదండ్రుల కోసం, మన ఆరోగ్యం కోసం ఎటువంటి ఇన్సూరెన్స్ చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మనం చైతన్యవంతులై, కుటుంబాలు వీధిన పడకుండా చిన్న భిన్నం కాకుండా ముందు జాగ్రత్త కోసం ప్రతి ఒక్కరు బీమా చెల్లించాలని వారు కోరారు. ఫీల్డ్ ఆఫీసర్ సతీష్, ఎస్ బి ఐ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్

## మహిళలపై లైంగిక వేధింపుల నివారణపై అవగాహన ర్యాలీ



**పలాస, జూలై 31, మేజర్‌న్యూస్:** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్త్రీలు విద్యార్థినులుగా,విద్య ద్వారా తమను తాము సాధికారంగా మార్చుకుంటే లైంగిక వేధింపుల నుంచి రక్షణ పొందవచ్చు అని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా ఆమె కళాశాల నుండి ఇందిరా గాంధీ చౌక్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.మహిళల సాధికారత కోఆర్డినేటర్ ఏ.సునీత,కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ ర్యాలీలో భాగస్వామ్యం అయ్యారు.కళాశాల మహిళ సాధికారిత విభాగం, విద్యార్థులు కలిసి ఈ చర్యల ద్వారా మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టడంలో భాగంగా ప్రజలకు సరైన సందేశాన్ని అందించడానికి ప్రయత్నించారని ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి తెలిపారు.

## విద్యార్థుల ప్రగతికి కృష్ణారావు మాస్టారు కృషి ప్రశంసనీయం



**పలాస, జూలై 31, మేజర్‌న్యూస్:** విద్యార్థుల ప్రగతికి కృష్ణారావు మాస్టారు కృషి ప్రశంసనీయమని పలువురు వక్తలు ఆయనను కొనియాడారు.వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు హనుమంతు కృష్ణారావు ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ.. కృష్ణారావు ఇదే పాఠశాలలో చదివి,రెండు పర్యాయాలు ఇక్కడే ఉపాధ్యాయులుగా పనిచేసి మళ్లీ ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయం అని అన్నారు.అలాగే విద్యార్థుల ప్రగతిలో, పాఠశాల అభివృద్ధిలో తనదైన శైలిలో చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు తలగాన హేమారావు అధ్యక్షతన జరగగా సర్పంచ్ డి. మధుకేశ్వరరావు,ఎంపీటీసీ బి.మోహన రావు,పీఎంసీ చైర్మన్ బి.లక్ష్మీపతి,హెచ్. వెంకటరావు,జయరాం చౌదరి,ఎందుదొర, ఎం.ఉపేంద్ర గ్రామ పెద్దలు,ఉపాధ్యాయ సిబ్బంది కె.రమణ,టి.యర్రన్న,పి. సోమేశ్వరరావు,కొయ్యల శ్రీనివాసరావు, ఎల్.శ్రీదేవి, ఎన్.మంగరాజు, జి.నిర్మల,జి. యామిని, సీ.హెచ్.ఉమారావు, వై.కాళిదాసు, పి.గజేంద్ర రావు,ఎం.అప్పల రామయ్య,ఆర్.ఇంద్ర సేనరావు,ఎన్.గౌరీ నాయుడు, బి.చంద్రశేఖర్,బి.ఉత్తర కుమారి, జె.నారాయణ,జి.విశ్వనాధం, బి.నాంచారమ్మ,పి. చిన్నారావు,బి.సంజీవరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎదురవాడలో ప్రమాదాన్ని ఆహ్వానిస్తున్న విద్యుత్ స్తంభం!

**అచ్చుతాపురం, జులై 31 ,మేజర్‌న్యూస్:** మండలంలో ఎదుటివాడ పంచాయతీలో గల.మరిడి మాంబ కాలనీలో ప్రహరీలో కలిపి కట్టిన స్తంభంతో స్థానికులు భయాందోళనలో



అనకాపల్లి జిల్లా ఎదురవాడ గ్రామంలోని మరిడి మాంబ కాలనీలో ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే పరిస్థితులు నెలకొన్నాయి. ఇళ్ల ప్రహరీతో కలిపి విద్యుత్ స్తంభాన్ని నిర్మించడంతో అక్కడి నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడుతున్న ఈ సీజన్‌లో విద్యుత్ స్తంభం షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం జరిగే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, గృహిణులు రోజూ ఆ ప్రాంతంలో తిరుగుతుండటంతో ప్రమాద ముప్పు మరింత పెరిగినట్టేనని వారు పేర్కొన్నారు. “ఇలాంటి అనవసర, నిర్లక్ష్య చర్యలు ప్రజల ప్రాణాలను సవాలుగా మారుస్తున్నాయి. వెంటనే అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని సురక్షిత స్థలానికి మార్చాలి” అని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్న ప్రజలు, మరింత ఆలస్యం చేస్తే పెద్ద ప్రమాదం జరగవచ్చన్న భావనతో భయభ్రాంతులకు గురవుతున్నారు. సంబంధిత శాఖ వెంటనే చర్యలు తీసుకొని ప్రాణహాని జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ



**దేవరాపల్లి, జులై 31, మేజర్‌న్యూస్:** మండలంలోని పాత వాలాబు ఎంపియుపి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ స్టడీ మెటీరియల్ , స్పోర్ట్స్ మెటీరియల్ స్టేషనరీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. దండు నాయుడు అధ్యక్షత వహించారు. సర్పంచ్ పోడెల వెంకటలక్ష్మీ (బుజ్జి), ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు, ట్రస్ట్ సభ్యులు కె.దండుము నాయుడు, అప్పారావు మాస్టార్ చేతులు మీదుగా విద్యార్థినీ, విద్యార్థులకు ఈ మెటీరియల్ ను అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు అంతా ప్రణాళికా బద్ధంగా కష్టపడి 100 శాతం మార్కులు సాధించి , తల్లిదండ్రులకు, ఉపాద్యాయులకు మంచిపేరు తేవాలని కోరారు. హెచ్ ఎం, ఉపాధ్యాయ సిబ్బంది కలిసి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు లెక్కల సత్యనారాయణ మాస్టార్, రొంగలి పూజ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బార్క్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి 60 నష్టపరిహారం సిపిఎం



**అచ్చుతాపురం, జులై 31, మేజర్‌న్యూస్:** బార్క్ నిర్వాసితులకు జిరాయితి భూములతో సమానంగా డి పట్టా భూములకి 60 లక్షలు పరిహారం ఇవ్వాలని, బార్క్ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు 25 లక్షల ప్యాకేజీ ఇవ్వాలని రావిపాలెం గ్రామంలో నిర్వాసితులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కో జడ్పిటిసి నార్మల .కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రీ అప్పారావు, సిపిఎం కన్వీనర్ ఆర్ .రాము ,నర్మల మోహన్ రావు మాట్లాడుతూ 2010లో బార్కు భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం జిరాయితి భూములు కోల్పోయి జీవనోపాధి కోల్పోయారు నేడు తమకున్న కొద్ది భూములుతో జీవనం గడుపుతున్న ప్రజలు ఉన్న భూముల్ని అతి తక్కువ రేటు కట్టి బలవంత భూసేకరణ చేస్తున్నారు సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు గ్రామం చుట్టూ ఉన్న భూములు తీసుకొని గ్రామాన్ని వదిలిపెట్టడం అంటే ఉపాధి పోగొట్టడమే కనుక జిరాయితితో సమానంగా డీపట్ట భూములకి ఎకరాకు60 లక్షల నష్టపరిహారం ఇచ్చి,2010 నుండి2024వరకు నిర్వాసిత కుటుంబాల్లో 18 ఏళ్లు ప్రతి ఒక్కరికి 25 లక్షలు ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించి మనవడు ,మనవరాలు అనే తేడా లేకుండా వివాహమైన ఆడపిల్లలకు ఆర్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని, ఆర్ కార్డు ఇచ్చి బార్కులో శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలని గ్రామంలో వృత్తిదారులు ,పశువుల పాకలు ,షేడ్ ,చెరువు,గెడ్డ పోరంబోకు ఇల్లు ,భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహరం ఇవ్వాలని, భూముల్లో చెట్లు, బోర్లు బావులు ఇతర ఆస్తులకు పరిహారం చెల్లించాలని, హాస్పిటల్స్ ,స్కూలు దేవాలయాలు ,చర్చిలు కు స్థలాలు కేటాయించి నష్టపరిహారం ఇవ్వాలని, ఈ అదనపు భూసేకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి శివ, మండల నూకరాజు రావిపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనాథ పిల్లల సమక్షంలో ధర్మ శ్రీ జన్మదిన వేడుకలు



**మునగపాక /అచ్చుతాపురం, జులై 31, మేజర్‌న్యూస్:** కొండకర్ల ఇచ్ఛా ఫౌండేషన్ లో మాజీ శాసనసభ్యులు యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త లికరణం ధర్మశ్రీ జన్మదిన వేడుకలు మునగపాక మండలం యువజన విభాగం ఆధ్వర్యంలో, యువత ప్రధాన కార్యదర్శి శ్రీపతి రామకృష్ణ ఆర్థిక సహకారం తో ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మ శ్రీ తనయుడు కరణం సూర్య పాల్గొని, పిల్లలకు భోజనాలు వడ్డించడం జరిగింది అనంతరం పిల్లల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది, అనంతరం మొత్తం ఇచ్ఛా ఫౌండేషన్ వారికి మెయింటనెన్స్ కొరకు 5000/- రూపాయలు అందించారు, ఈ కార్యక్రమం లో జిల్లా వైసీపీ నాయకులు కాండ్రేగుల రామచంద్రరావు ( చందు),మండల ప్రజా ప్రతినిధులు బొడ్డేడ లిల్లీ, బొడ్డేడ బుజ్జి, మొల్లేటి అభి, మొల్లేటి వరహా అచ్చం నాయుడు, మల్ల వంశి,మొల్లేటి మిదిన్ ,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కనోస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఇన్వెస్టిచర్ సెరమనీ వేడుకలు



**పాయకరావుపేట, జులై 31, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పట్టణంలో ఉన్న కనోస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఇన్వెస్టిచర్ సెరమనీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాయకరావుపేట సబ్ ఇన్స్పెక్టర్ జే.పురుషోత్తం విచ్చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల లీడర్ల ఎన్నికల్లో ఎంపికైన స్కూల్ లీడర్స్,అసిస్టెంట్ స్కూల్ లీడర్స్,హౌస్ కెప్టెన్,వైస్ కెప్టెన్ ఎకో క్లబ్ టీం గా నిలిచిన విద్యార్థులకు ఎస్.ఐ పురుషోత్తం బ్యాడ్జీలు బహుకరించి లీడర్ల యొక్క బాధ్యతలు,విధులు గురించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ తంకమ్,ప్రిన్సిపల్ సంతాన,వైస్ ప్రిన్సిపల్ వేణి,పి.ఈ.టి శ్రీను,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## జి.కోడూరు దళిత రైతుల న్యాయం జరిగే వరకు పరాటం ఆగదు



**నర్సీపట్నం, జులై 31, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం జి.కోడూరు గ్రామ దళిత రైతులు తమ భూములకు అనుకొని ఉన్న క్వారీని రద్దు చేయాలని కోరుతూ నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయం వద్ద చేపట్టిన నిరాహార దీక్ష తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యర్రాపాత్రుడు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా యర్రాపాత్రుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దళిత రైతులపై అన్యాయం చేస్తోందని,9 రోజులుగా నిరాహార దీక్ష జరుగుతున్నా అధికారులు నాయకుల్లో ఎలాంటి స్పందన చూపకపోవడం ఆశ్చర్యకరమని . రెవెన్యూ అధికారులు దళితుల ఆక్రందనలను పట్టించుకోకుండా, మైనింగ్ మాఫియా కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు.గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఈ క్వారీని రద్దు చేయాలని పట్టుబట్టిన టిడిపి నాయకులు, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అదే క్వారీకి అనుమతులు ఇవ్వడం సిగ్గుచేటని యర్రాపాత్రుడు విమర్శించారు.దళిత ఓట్లు కావాలి కానీ,వారి గోడు పట్టించుకోరా అని ప్రశ్నించారు.వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో దళిత రైతులకు తక్షణమే న్యాయం చేయాలని, క్వారీని పూర్తిగా మూసివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళితులతో కలిసి పోటీ చేసి, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. నర్సీపట్నం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఆదిలక్ష్మి దీక్ష స్థలానికి వచ్చి వివరాలు అడిగి సంఘీభావం తెలిపారు. మీ న్యాయమైన డిమాండ్ నెరవేరేవరకు పోరాడండి మా మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలియజేశారు.సమాజ్ వాద్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన గురవయ్య సందర్శించి ఇన్ని రోజులు దళిత రైతులు నిరాహార దీక్షచేస్తున్న పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. క్వారీని రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. సమాజ్వాది పార్టీ పార్టీ తరపున దీక్షకు మద్దతుగా రాష్ట్రంలోని హైకోర్టులోని కేసు వేస్తాం అని హెచ్చరించడం జరిగింది . ఈ దీక్షకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతు రమణ,వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు మట్ల చంటిబాబు కూడా మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జి.కోడూరు, సుభద్రపాలెం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెచప్పుడు "మన ముఖ్యమంత్రి"

## - శాసనసభ్యులు గొండు. శంకర్



**శ్రీకాకుళం, జూలై 31, మేజర్‌న్యూస్:** ప్రజల గుండెచప్పుడు మన ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడని, అని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ రూరల్ మండలం సింగుపురం పంచాయతీ, భైరనాగులపేట, అలికాం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగముగా ప్రతి గడపకు వెళ్లి, ఏడాది పాలానాభివృద్ధి కరపత్రాన్ని అందించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చే ప్రతీ హామీని అమలుచేస్తామని, ఇప్పటికే కొన్ని హామీలను ప్రవేశపెట్టి అండగా నిలిచామన్నారు. అనంతరం సంక్షేమపథకాలు అందరికీ అందుతున్నాయో లేదో తెలుసుకొని, గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుపరిపాలనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధి ప్రదాత, టీడీపీ పార్టీకివెన్నుముక, ప్రజానేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను, తప్పిదాలను పునరావృతం కాకుండా అధినేత జాగ్రత్తవహిస్తూ ప్రజా క్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళు న్నారన్నారు. ప్రజలకుఅండగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సుపరిపాలనకు సోపానాలని, కేంద్ర సహకారంతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. తప్పుడు సమాచారం అందిస్తే వినండి గాని, నమ్మి మోసపోకండని హితవుపలికారు. అనంతరం అలికాం గ్రామంలో సిమెంట్ రోడ్లను ప్రారంభించి, గ్రామ సమస్యలపై ఆరాతీసారు. ప్రతీ సమస్యకు పరిస్కారమందిస్తానని, టీడీపీ పార్టీ పేదప్రజల పార్టీ అని, రాష్ట్రంలో పేదల నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకువెళ్తుందని, ప్రజలందరికీ అందిబాటులో ఉంటానని, ప్రజాసేవకే నాజీవితమని, నేను అందరివాడినని మరచిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నగర, మండల అధ్యక్షబృందం, టీడీపీ నాయకులు, మహిళానాయకులు, స్థానిక ప్రజలు, శంకరన్న అభిమానులు పాల్గొన్నారు.

## మిగులు సీట్లు భర్తీకి స్పాట్ అడ్మిషన్లు...



**నరసన్నపేట, జూలై 31 ,మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం తామరపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో మిగులు సీట్లు భర్తీకి శుక్రవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్ వి కృష్ణతారా తెలియజేశారు. ఎంపీసీ విభాగము నందు ఎస్. సి- 18 సీట్లు, ఎస్టి -3, ఓసి -1, బైపీసీ విభాగము నందు ఎస్టి -5, ఓసీ- 1 సీట్లు భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి గల తల్లిదండ్రులు కళాశాలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అన్ని సర్టిఫికెట్లతో హాజరు కావలసిందిగా ప్రిన్సిపల్ సూచించారు..

## పేట బంగారం షాపులలో మళ్ళీ తనిఖీలు...



**నరసన్నపేట, జూలై 31, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని పలు బంగారు దుకాణాల్లో లీగల్ మెట్రాలజీ అధికారుల గురువారం తనిఖీలు నిర్వహించారు. బంగారు దుకాణాల్లో జరుగుతున్న మోసాలను తనిఖీ నిర్వహించేందుకు అధికారులు సమయుక్తమవుతున్నారు. గురువారం బంగారు నాణ్యత, వినియోగదారులకు చెల్లిస్తున్న రసీదులు, పరిశీలించారు. వినియోగదారులకు ఇస్తున్న రసీదుల్లో తేడాలు ఉన్నట్లు గమనించారు. క్యారెట్ల తూకంలో లోపాలు ఉన్నట్లు అధికారులు వివరించారు. పట్టణంలో జరుగుతున్న వ్యాపార లోపాలపై జిల్లా అధికారులకు తెలియజేసి తదుపరి చర్యలు అధికారులు అన్నారు.

## ఆర్టీసీలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు ఆహ్వానం



**శ్రీకాకుళం జూలై 31, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ ఆధ్వర్యంలో నడపబడుతున్న హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు సంబంధించిన 22 వ బ్యాచ్ ను జిల్లా ప్రజా రవాణా అధికారి (ఇంచార్జి ) రాజు , ప్రారంభించినారు. తదుపరి 23 వ బ్యాచ్ సెప్టెంబర్ నెలలో ప్రారంభం అగునని, బ్యాచ్ కి 16 మందికే అవకాశం ఉంటుందని, చేరుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదిగా జిల్లా ప్రజా రవాణా అధికారి నేడు ఒక ప్రకటన లో తెలిపారు. లైట్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగి 21 సం నిండిన వారు ఈ హెవీ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్ కు అర్హులు. మొత్తము శిక్షణ 40 రోజుల పాటు వుంటుంది. కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరచు కావాలని మనవి. ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం 1 మరియు 2 వ డిపోమేనేజర్లు అమరసింహుడు, శర్మ, పర్సనల్ ఆఫీసర్ శ్రీమతి కృష్ణవేణి, అకౌంట్స్ ఆఫీసర్ రాజు పాల్గొని కొత్తగా జాయిన్ అయిన అభ్యర్థులు కు శుభాకాంక్షలు తెలియచేసారు.ఫీజు మరియు ఇతర వివరములకు ఈ క్రింది ఫోన్ నంబర్స్ ను సంప్రదించగలరు 7382921733.

## కొత్తూరు మండలంలో విస్తృతంగా వైసీపీ నేతలు ప్రచారం



**కొత్తూరు, జులై 31, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలంలో వైసీపీ నేతలు బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం పై మెట్టూరు బిట్ 3 పంచాయతీ, కారిగూడ,మెట్టూరు గూడ గ్రామాల్లో విస్తృతం గా పర్యటించారు. కూటమి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదంటూ వైసీపీ నేతలు పర్యటించారు.

ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. నిత్యావసర వస్తువులు పంపిణీ లో యం డి యు వాహనాలు ద్వారా ప్రజలకు అంద జేశారని, ముఖ్యమంత్రి వాటిని రద్దు చేసి రేషన్ డిపోల ద్వారా పంపిణీ చేయడం వలన గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు కోలోమీటర్లు నడచిన పరిస్థితి కల్పించారని వైసీపి నేతలు అన్నారు. కార్యక్రమం లో వైసీపీ అధ్యక్షులు గండివలస ఆనందరావు, కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్య నారాయణ,సాదుబాబు, లక్ష్మీనారాయణ,సవర రమేష్, తమ్మినాయుడు, యం శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంతలో ఆరు లక్షలతో సిసి రోడ్ నిర్మాణ పనులు



**నరసన్నపేట, జూలై 31, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని గోరువాని చెరువు గట్టు నుండి దండుపాటి భాగ్యలక్ష్మి ఇంటివరకు సిసి రోడ్డు నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ బురల్లి శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు ప్రారంభించారు. గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఈ రోడ్డు నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు కేటాయించింది. ప్రజా అవసరాల మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో సిసి రోడ్ నిర్మాణ పనులను పట్టణంలో చేపడుతున్నట్లు సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బంకుపల్లి లోకనాథ్ శర్మ, అందవరపు పాపారావు, నేతింటి సింహాచలం, దండి భాస్కరరావు, పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## మల్ల భాస్కర్‌ను దాడి రత్నాకర్ పరామర్శ



**మునగపాక, జులై 31, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రపల్లి గ్రామానికి చెందిన మల్ల భాస్కరరావు అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, మాజీ జిల్లా మండల టిడిపి నాయకుడు తల్లి మల్ల అప్పారావుఅమ్మ ఇటీవల అకాల మరణం చెందడంతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ , దాడి రత్నాకర్ మల్ల భాస్కర స్వగృహంలో పరామర్శించారు, ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహా నర్సింగరావు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మల్ల శేషు, గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు విల్లూరు సూరిబాబు పాల్గొన్నారు.

## పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా 138 వితంతు పెన్షన్లు పంపిణీ



**సబ్బవరం, జూలై 31, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం ఎంపీడీవో ఆఫీసు నందు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు రేపు అనగా 01- 08- 25 తేదీ శు క్రవారం నాడు ఉదయం 10 గంటలకు సబ్బవరం మండలంలో కొత్త గా 138 వితంతు పెన్షన్ రావడం జరిగింది కావున ఈ కొత్త వితంతు పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా రేపు %పీూణూ% ఆఫీసులో ఇవ్వడం జరుగుతుంది కావున సబ్బవరం మండలం ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు, ఎలక్ట్రికల్ మీడియా ఫ్రంట్ మీడియా పత్రికా విలేకరులు అందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నారు..

## కలిగొట్లలో వైద్య శిబిరానికి విశేష స్పందన

### - 105 మంది రోగులకు వైద్య పరీక్షలు



**దేవరాపల్లి, జూలై 31, మేజర్‌న్యూస్:** మండలంలోని కలిగొట్ల గ్రామంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి దొగ్గ దేముడు నాయుడు ఆధ్వర్యంలో అనిల్ నీరుకొండ ఆస్పత్రి వారి సౌజన్యంతో గురువారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు కస్పా జగన్నాధపురం కొండలరావు మాస్టారు నేతృత్వంలో జరిగిన వైద్య శిబిరంలో 105 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కాళ్లు, గుండె మరియు జనరల్ సర్జన్ స్పెషలిస్టులు వచ్చే వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, టీడీపీ నాయకులు పైలా ప్రసాదరావు వైద్య శిబిరం సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మునగపాకలో ధర్మ శ్రీ జన్మదిన వేడుకలు



**మునగపాక, జులై 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక బొడ్డేడ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ప్రభుత్వ విప్, కరణం ధర్మ శ్రీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు, మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు, మల్ల సంజీవరావు, మొల్లేటి నారాయణరావు, కాండ్రేగుల నూకరాజు చేతుల మీదుగా కేక్ కట్ చేసి, సంబరాలను నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వైసీపీ పార్టీ నూతన ఉత్సాహంతో పనిచేస్తున్నారని, రాబోయే స్థానిక ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించే విధంగా మనందరం కలిసి కొట్టుగా పనిచేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు దిమ్మల అప్పారావు, బీసెట్టి గంగప్పలనాయుడు, బొడ్డెడ శ్రీనివాసరావు, పిట్ట చిన్నమంగారెడ్డి, దొడ్డి వరాహ,కాండ్రేగుల జగన్,ఇల్ల నాగేశ్వరరావు, ఆడారి లక్షణరావు, మల్ల కృష్ణ, నరాలశెట్టి సూర్యనారాయణ, నెట్ శ్రీనివాస్, బీసెట్టి ధన శ్రీను, సమ్మెంగ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కళాశాలలో లసైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు





**మునగపాక, జులై 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక నేషనల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలకు ఎస్సై పి ప్రసాదరావు సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు, ప్రతి విద్యార్థినికి మీ యొక్క మొబైల్ లో పోలీస్ యాప్ అనుసంధానం చేయాలని, ఎవరైనా ఈవిటీజింగ్ చేసిన, మీ యొక్క మొబైల్ లో ఓటిపి చెప్పమని వచ్చిన మా దృష్టికి తీసుకురావాలని, మీ యొక్క గ్రామాలలో మహిళా పోలీస్ యొక్క ఫోన్ నెంబర్ ఉండాలని, అలాగే నా ఫోన్ నెంబర్ కూడా మీ దగ్గర ఉండాలని, మీకు ఏ సమస్య వచ్చినా నేరుగా నన్ను సంప్రదించాలని అన్నారు, డిగ్రీలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, మీ తల్లిదండ్రులకు, కాలేజీకి, గ్రామానికి పేరు ప్రతిష్టలు సంపాదించాలన్నారు, ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ కాండ్రేగుల ఈశ్వరరావు, డైరెక్టర్స్ ఎస్ ఎం ప్రసాద్, వేగి శ్రీను, బీసెట్టి రమేష్, కశి రెడ్డి బాల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏ. కొత్తపల్లి పంచాయతీలో గ్రామసభ



**దేవరాపల్లి, జూలై 31, మేజర్‌న్యూస్:** మండల రెవెన్యూ అధికారి వారి ఆదేశాల మేరకు మండలంలోని ఏ కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ అధ్యక్షతన గురువారం గ్రామసభ జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి హాజరయ్యారు. గ్రామపంచాయతీలో గల స్మశాన భూములు వర్గీకరణ, అంగన్వాడీలు, భూమి పన్నులు, ఇంటి పన్నులు వసూలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ పందూరి సర్వు నాయుడు, పంచాయతీ మెంబర్స్, వీఆర్వో కనకారావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రావికమతం నూతన ఎండిఓగా సీతారామస్వామి



**రావికమతం, జూలై 31, మేజర్‌న్యూస్:** నూతన ఎంపీడీవో గా ఎన్.వి సీతారామస్వామి (ఎఫ్ఎసి ) శుక్రవారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో కే వెంకన్న బాబు శుక్రవారం పదవి విరమణ చేశారు. ఈ కారణంగా ఖాళీ అయిన స్థానములో మండల పరిషత్ లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామిని ఎండిఓగా( ఎఫ్ ఎస్ సి) నియమిస్తూ విశాఖపట్నం జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈనాటి నుంచి మండల పరిషత్ అధీనంలో ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరెందుకు , మండల పరిషత్ అధీనంలో ఉన్న పాఠశాలల్లో విద్యాభివృద్ధికి, అన్ని గ్రామాలలో సురక్షితమైన త్రాగునీరు సరఫరాకు సచివాలయం పంచాయితీ సిబ్బంది సహకారంతో చర్యలు తీసుకుంటారని ఎండిఓ సీతారామస్వామి తెలిపారు.

## డిగ్రీ కళాశాల భవనాలకు పొంచి ఉన్న ప్రమాదం




**అరకులోయ, జూలై 31, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలకు ప్రమాదం పొంచి ఉన్నట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు పి.రామన్న తెలిపారు.డిగ్రీ కళాశాల భవనాలకు మరమ్మత్తులు చేయకపోవడం వల్ల ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు ఆయన విలేకరులకు గురువారం చెప్పారు.వందలాదిమంది గిరిజన విద్యార్థినీ,విద్యార్థులు ఈ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని,వీరికి ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందో చెప్పలేని పరిస్థితి ఇక్కడ నెలకొని ఉందని ఆయన వాపోయారు. కళాశాల భవనాల గోడలు బీటలు భారిపోయి పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్నట్టు ఆయన తెలిపారు.ఈ సంఘటనలతో ఇప్పటికే చాలామంది గిరిజన విద్యార్థులు గాయాలకు గురై ఆసుపత్రి పాలయ్యారన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఉన్నతాధికారులు,గిరిజన ప్రజా ప్రతినిధులు తక్షణమే తగు చర్యలు తీసుకొని డిగ్రీ కళాశాల భవనాలకు వెంటనే మరమ్మత్తులు చేయించి పొంచి ఉన్న ప్రమాదం నుంచి విద్యార్థులను కాపాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు పి.రామన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు అనూష,శ్రీనిజ, మోనిమా,రుక్మిణి,విజయ, మధన్ తదితరులు పాల్గొన్నారు.

# కింజరాపు ఇంత పెళ్లి సందడి

## - నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు రాజకీయ, పారిశ్రామిక ప్రముఖులు

## - అంగరంగ వైభవంగా వివాహ మహోత్సవం



**కోటబొమ్మాళి, జూలై 31, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి మండలానికి చెందిన నిమ్మాడ గ్రామం మరోసారి ఉత్సాహానికి, ఆనందానికి వేదికైంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోదరులు కింజరాపు ప్రభాకర్ పెద్ద కుమారుడు అశోక్ మరియు శ్యామల ప్రణవి ల వివాహం శుక్రవారం తెల్లవారుజామున వైభవంగా జరిగింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలోని రాజకీయ, పారిశ్రామిక, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు, కుటుంబ స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వివాహ వేడుకలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, అభిమానులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పెళ్లి పందిరి సందడి, సాంప్రదాయ సంగీతం, మంగళ వాయిద్యాల మధ్య ఘనంగా సాగిన ఈ వేడుక అన్ని వర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చింది. కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న అశోక్ – ప్రణవి దంపతులకు భవిష్యత్తులో ఆనందం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు కలగాలని అందరూ ఆకాంక్షించారు. సంప్రదాయాల పరిరక్షణతో పాటు ఆధునికతకు ప్రాధాన్యతనిచ్చిన ఈ పెళ్లి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. హాజరైన వారిలో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభ్యులు బి. జగదీశ్వరి, పంచకర్ల రమేష్, బండారు సత్యనారాయణ మూర్తి, లలిత కుమారి, పల్లా శ్రీనివాస్ గణబాబు, నమ్మక జయ కృష్ణ, లోకం మాధవి, విష్ణు కుమార్ రాజు, శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాస నాయుడు, వేపాడ చిరంజీవి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిధి సచివాలయ కార్యదర్శులు



**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సచివాలయాల కార్యదర్శులు పనిచేయాలని జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, 35 వ వార్డు కార్పొరేటర్ భాస్కర్ రావు పిలుపునిచ్చారు. ఇటీవల బదిలీల నేపథ్యంలో 35వ వార్డు పరిధిలోని సచివాలయం కార్యదర్శులుగా బదిలీపై వచ్చిన వారంతా గురువారం కార్పొరేటర్ ఇల్లూరి భాస్కరరావుకు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారందరికీ ఇల్లూరి శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సేవలను సర్వీసులు అందించాలన్నారు. అలాగే రాబోయే పి 4 బంగారు కుటుంబాలు సర్వే విజయవంతంగా జరగాలని సూచించారు.

# అన్ని సంక్షేమ పాఠశాలలు,కళాశాలలో శతశాతం ప్రవేశలు కల్పించాలి



**అనకాపల్లి ప్రతినిధి ,జూలై 31, మేజర్‌న్యూస్:** జిల్లాలో అన్ని సంక్షేమ పాఠశాలలు, కళాశాలలో శతశాతం ప్రవేశలు కల్పించాలని, అన్ని సంక్షేమ వసతి గృహాల్లో ప్రతి రోజు పక్కాగా మెనూ అమలు చెయ్యాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కాలేజీ, మోడల్ కాలేజీ, మహాత్మా జ్యోతి రావ్ పూలె వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల మరియు మోడల్ స్కూల్స్ లొ శతశాతం సీట్ల భర్తీ మరియు వసతి గృహాల్లో మెనూ అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కాలేజీ, మోడల్ కాలేజీ, మహాత్మా జ్యోతి రావ్ పూలె వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల మరియు మోడల్ స్కూల్స్ లొ శతశాతం సీట్ల భర్తీ చెయ్యేలాని మరియు డైట్ మెనూ చార్ట్ ప్రకారం రోజా క్రమం తప్పకుండా రుచికరమైన భోజనం వండి విద్యార్థులకు పెట్టాలన్నారు. విద్యార్థులను క్రమశిక్షణ గా ఉంచుతూ, పరిసరాలు పరిశుభ్రముగా ఉండేలా, మరియు డ్రైన్ వాటర్ నిల్వ లేకుండా, విద్యార్థులు గంజాయి, మత్తు పదార్ధాలకు బానిసకాకుండా వాటికి దూరముగా ఉంచే బాధ్యత వసతిగృహ అధికారులదేనన్నారు. అవసరమైతే పోలీస్ వారితో మాట్లాడి అవగాహనా తరగతులు నిర్వహించి వారిలో గంజాయి, మత్తు పదార్ధాలకు బానిసకాకుండా అవగాహన కల్పించవలసినదిగా జిల్లా విద్యాశాఖా అధికారి, గిడ్డి అప్పారావు నాయుడు కి ఆదేశించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలల కన్వినర్ మాణిక్యం , మోడల్ స్కూల్స్ కన్వినర్ కె సత్య సునీల్, మహాత్మా జ్యోతి రావ్ పూలె వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ స్కూల్స్ కన్వినర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# నేడు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

## ప్రజలు సహకరించాలని

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు విజ్ఞప్తి



**నర్సీపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం విద్యుత్ డివిజన్ కార్యాలయం పరిధిలోని కొన్ని ప్రాంతాలలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగ దారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని నర్సీపట్నం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ వి ఎస్ ఎం అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మాకవరపాలెం మండలంలోని మాకవరపాలెం 33/11 కె.వి సబ్ స్టేషన్ పరిధిలోని బూరుగుపాలెం11 కె.వి ఫీడర్ పరిధిలో లైన్ మరమ్మత్తులు , మరియు జంగిల్ క్లియరెన్స్ కారణంగా ముసిడిపాలెం, బుచ్చన్న పాలెం, పాపయ్య పాలెం, వీరపరాజుపేట, తాడపాల, కే తాడపాల, తూటిపాల, కే తూటిపాల, జంగాల పాలెం, మామిడిపాలెం, అడిగర్ల పాలెం, అప్పన్న దొరపాలెం, పైలవాడ, పోతలూరు, గ్రామాలలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, రోలుగుంట మండలంలో రోలుగుంట సెక్షన్ 11 కె.వి చెట్లుపల్లి ఫీడర్ పరిధిలో సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా రోలుగుంట, కొమరవోలు, కొంతలం, కే నాయుడుపాలెం, చెట్లుపల్లి గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వెంపాడు వెల్ఫేర్ సొసైటీకి, ఓ.ఎస్.జి. తల్లి జ్ఞాపకార్థం స్టీల్ కంచాలు అందజేత



**భీమునిపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** వైస్సార్సీపీ యువత నాయకులు రాంభక్త ప్రభాకర నాయుడు అమ్మ గారైన కీ.శే.రాంభక్త భూలక్ష్మి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు వెంపాడ వెల్ఫేర్ సొసైటి మరియు ఓ. ఎస్. జి. ఫౌండేషన్ కి స్టీల్ ప్లేట్ లు ఇవ్వడం జరిగింది.

# చనిపోయిన వారి భార్యలకు పెన్షన్ల మంజూరు



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 31, మేజర్‌న్యూస్:** జిల్లా పరిధిలో ఏప్రిల్ 2019 నుండి నేటివరకు ఎన్టీఆర్ భరోసా పించను పొందుతూ చనిపోయిన వారి భార్యలకు వితంతువు పించను మంజూరు చేసామని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లాకి జూలై 2025 నెల నుండి కొత్తగా 4,596 మందికి వితంతు పింఛన్లు మరియు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న 26 మందికి కలిపి రూ. 1.86 కోట్లులతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ కొత్త పింఛన్లతో పాటు, ఇప్పటికే పింఛన్లు పొందుతున్న 2,53,498 మందికి వివిధ సామాజిక భద్రతా పింఛన్ల రూపంలో రూ.107.04 కోట్లు విడుదల చేశారని తెలిపారు . అనకాపల్లి జిల్లా మొత్తం మీద 2,58,120 లబ్ధిదారులకు రూ. 108.91 కోట్లు విడుదల కావడం జరిగిందన్నారు.ఈ పింఛన్లను ఆగస్టు 1వ తేది శుక్రవారం ఉదయం 6.30 గంటలకు మీ ఇంటి వద్దకు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తీసుకుని వచ్చి పంపిణీ చేస్తారని తెలిపారు. ఏదైనా కారణంతో ఆ రోజు పింఛన్ పొందలేని లబ్ధిదారులకు ఆగస్టు 2వ తేదీ నాడు కూడా పంపిణీ కొనసాగుతుందని అన్నారు.

# కేంద్ర మంత్రికి వివాహ ఆహ్వాన పత్రిక ను అందచేసిన మాజీ మంత్రి అవంతి



**భీమునిపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమారుడు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు వివాహానికి హాజరు కావాలని బుధవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శ్రావణ్ కుమార్. రామ్మోహన్ నాయుడు నందీష్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు.

# భూదాతలకు నష్టపరిహారం చెల్లించాలి

## ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్




**అరకులోయ, జూలై 31, మేజర్‌న్యూస్:** గిరిజన భూదాతాలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర డిమాండ్ చేశారు. మండలంలోని బొండాం పంచాయతీ,మజ్జివలస గిరిజన గ్రామంలో ఆయన విలేకరులతో గురువారం మాట్లాడుతూ ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి భూములు ఇచ్చిన గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించడంతోపాటు ఉపాధి కల్పించాలన్నారు. 2018బి 19వ సంవత్సరంలో మజ్జివలస గిరిజన గ్రామంలో ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన 18 ఎకరాల భూములను 16 మంది గిరిజన రైతులు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. అప్పటి పాడేరు ఐటీడీఏ ప్రభుత్వ ఉన్నతాధికారుల హామీ మేరకు గిరిజన రైతులు ముందుకు వచ్చి వారి సాగు భూములను ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి ఇచ్చారన్నారు. అయితే మజ్జివలస గ్రామంలో ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించి నప్పటికీ ఇంతవరకు భూములు ఇచ్చిన గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించక పోవడమే కాక కనీసం ఆ భూదాతలకు ఉపాధి కల్పించలేదని ఆయన విమర్శించారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూములు ఇచ్చిన గిరిజన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలనే నిబంధన ఉన్నప్పటికీ, ఆదిశగా ప్రభుత్వ ఉన్నతాధికారులు నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాక రమని ఆయన వాపోయారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టి గిరిజన భూదాతలకు నష్టపరిహారం చెల్లించి ఉపాధి కల్పించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడ తామని కిల్లో.సురేంద్ర హెచ్చరించారు. అంతకు ముందు ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల ముంగిట పాలకులు, అధికారుల వ్యవహార తీరుపై భూదాతలైన గిరిజన రైతులు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమ ంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా,మండల స్థాయి నాయకులు పొద్దు. బాలదేవ్, జి.బుజ్జిబాబు, కిండంగి.రామారావు, మజ్జివలస పెసా కమిటీ నాయకుడు అప్పన్న, గ్రామ పెద్దలు పరశురాం,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవి విరమణ సన్మానం



**డుంబ్రిగుడ, జూలై 31, మేజర్‌న్యూస్:** మండలంలోని గేదలబంధమజ్జిపుట్టు ఎంపీపీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు పీతల రజిత గురువారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు దంపతులైన పీతల రజిత, విలియం కేరిలకు ఆ గ్రామస్తులు, మండల విద్యాశాఖ అధికారి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎస్ సుందర్ రావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు నుంచి విధులు నిర్వర్తిస్తూ గిరిజన విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని ఆయన కొనియాడారు. ఉద్యోగ విరమణ పొంది శేష జీవితంలో కుటుంబ సమేతంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్టిఏ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి కే సుబ్బారావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు కే సంజీవరావు ఎం శ్రీను ఎం సత్యనారాయణ, గ్రామస్తులు, విద్యార్థుల ,తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ భీమిలి మండల నూతన కార్యవర్గం ఎన్నిక.



**భీమునిపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** భీమిలి మండలంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల సర్వసభ్య సమావేశం బుధవారం నాడు భీమిలిలో గల ఎన్జీవో కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భీమిలి మండల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం కోసం ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఎన్నికలలో మండల అధ్యక్షులుగా ఈ. మహాలక్ష్మి నాయుడు గారిని, ప్రధాన కార్యదర్శిగా కరుభుక్త సన్యాసినాయుడు గారిని కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి తో పాటు 20 మంది కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం పలు అంశాల పైన తీర్మానాలను చేయడం జరిగింది. అలాగే ఇటీవల బదిలీల్లో మండలం నుంచి ఇతర మండలాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు మండల ఏపీటీఎఫ్ పక్షాన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే బదిలీలపై ఇతర మండలాల నుంచి భీమిలి మండలానికి వచ్చిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల అధికారిగా కొటాన శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకులుగా బి. ముత్యాల నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు డి. దాలయ్యబాబు, సీనియర్ కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ప్రధాన కార్యదర్శి కె .సన్యాసినాయుడు మాట్లాడుతూ మండలంలో ఏ ఒక్క ఉపాధ్యాయునికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు సహాయ సహకారాలు అందిస్తుందని, ఉపాధ్యాయులకు రావలసిన అన్ని బకాయిలను వచ్చే విధంగా మండలం తరఫునుంచి సరైన ప్రాతినిధ్యాలు చేస్తామని తెలియజేయడం జరిగింది.

## వైసీపీ పంచాయతీ అధ్యక్షుడిగా విజయదశమి



**డుంబ్రిగుడ, జూలై 31, మేజర్‌న్యూస్:** వైసిపి పోతంగి పంచాయతీ అధ్యక్షుడిగా కమ్మిడి విజయదశమిని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు పి పరశురాం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పంచాయతీ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనను ఏకగ్రీవంగా కార్యకర్తలు ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు పి పరశురాం ప్రకటించారు అనంతరం నూతనంగా ఎన్నికైన విజయదశమి మాట్లాడుతూ పంచాయతీలో పార్టీ బలోపేతానికి తన వంతు నిరంతరం పనిచేసే తోడ్పాటు అందిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరావు వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్ ,మాజీ జెడ్పిటిసి ఎం శ్రీరాములు, ఉప సర్పంచ్ జగ్గు నాయుడు, వైసిపి నాయకుడు శంకర్, గణపతి అ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మెళియాపుట్టిలో విద్యుత్ సరఫరా కట్

**మెళియాపుట్టి, జులై 31, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టెక్కలి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరహింహకూమార్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. 33/11 %ఖఎ% లైన్ సిస్టమ్ పనుల నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకుగ తిడ్డిమీ రూరల్ ఫీడర్ పెద్ద పద్మాపురం, కోసమాల బందపల్లి, పెద్దమడి, మెళియాపుట్టి మండల కేంద్రంలో ఇండస్ట్రీ ఫీడర్, చాపర, జాడుపల్లి, తదితర గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పదవీవిరమణ చేసిన వేణు గోపాలనాయుడుకు ఘన సన్మానం

### శాలువ కప్పి సన్మానించిన సత్యన్నారాయణ మాస్టారు



**గరుగుబిల్లి, జూలై 31, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావివలస ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో సీఈవోగా పనిచేస్తూ గురువారం పదవీ విరమ ణ చేసిన మద్రాపు వేణుగోపాల నాయుడును ఘనంగా సన్మానిం చారు. ఈసందర్భంగా పదవీ విర మణ చేసిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సి ఈ ఓ మద్రాపు వేణుగోపాలనాయుడుకు తోటపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ మద్రాపు సత్యన్నారాయణ మాస్టారు, పార్వతీపురం మన్యం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మేనేజర్ చౌక్కాపు రవికుమార్, తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనం తరం జరిగిన సమావేశంలో దేవస్థా నం మాజీ చైర్మన్ సత్యన్నారాయణ మాస్టారు, డి సి సి బి మేనేజర్ రవి కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు తాము పనిచేసిన సమయంలో అందించిన సేవలే మంచి గుర్తింపు నిస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగము అనేది ఒక బాధ్యత మాత్రమేనని అయితే ఉద్యోగ బాధ్యతలు నిర్వ హించిన సమయంలో అందించిన సేవలే మంచి గుర్తింపు నిస్తాయని పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన వేణుగోపాలనాయుడు తన ఉద్యోగ బాధ్యతలను ఎంతో బాధ్యతగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందా రని ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది






**విశాఖపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:**మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ .ఎస్. వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో వివిధ హొదాలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ డి. లక్ష్మి , స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందుతున్న పర్యవేక్షకులు వై.మంజుల, సీనియర్ అసిస్టెంట్ కె . వసంతలతో పాటు మరో 12 మంది ఉద్యోగులను యుసీడి ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎం సత్యవేణి లతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీలో జూనియర్ అసిస్టెంట్ గా చేరి అంచెలంచెలుగా పదోన్నతులను, అందరి మన్ననలను పొందుతూ నేడు గ్రేడ్ 1 మున్సిపల్ కమిషనర్ స్థాయిలో ఉద్యోగ విరమణ పొందుతున్న డి. లక్ష్మి సేవలను గుర్తించి ప్రభుత్వం నేడు స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా ఆమెకు పదోన్నతిని కల్పించడం అందరికీ ఆనందదాయకంగా ఉన్నప్పటికీ నేడు జీవీఎంసీ నుండి ఉద్యోగ విరమణ పొంది ఆమె వెళ్తున్నందుకు బాధగా ఉందని అదనపు కమిషనర్ ఆమె సేవలను ప్రశంసిస్తూ ఆమె శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నానని తెలిపారు. అలాగే సుదీర్ఘకాలం జీవీఎంసీలో పనిచేసి నేడు సూపరింటెండెంట్ గా స్వచ్ఛంద పదవీ విరమణ పొందుతున్న వై.మంజుల సేవలు ఎనలేనివని, ఆమె ఏ విభాగంలో పనిచేసిన చిత్తశుద్ధితో విధులు నిర్వహించే వారని, అలాగే జీవీఎంసీలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న కె.వసంత సేవలు కూడా ఎనలేనివని వారిని అదనపు కమిషనర్ ప్రశంసించారు. నేడు జీవీఎంసీలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న వాచ్మెన్ వై. అప్పారావు,పబ్లిక్ హెల్త్ వర్కర్లు ఎం .రాము, బి .నారాయణరావు, ఎ .శ్రీరాములు, జి లక్ష్మి ,జి వీర్రాజు, ఔట్సోర్సింగ్ పిహెచ్ వర్కర్లుగా జి ,భూలోకమ్మ, ఎల్ .దుర్గారావు ,ఆర్, రమణమ్మ ,పి .రామయ్యమ్మ, పి.అప్పలనరసమ్మ, , బాల్యం టీచరు యు .మేనకా దేవి లు ఇకపై సమయాన్ని, ఆరోగ్యం కొరకు వ్యాయామం ,ధ్యానం పై దృష్టి సారించాలని, ఆహార నియమాలు పాటిస్తూ ఆనందంగా కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నానని అదనపు కమిషనర్ తెలిపారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో తన కుటుంబం కంటే అధిక కాలాన్ని సంస్థ కొరకు పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న 15 మంది శేష జీవితాలు ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణి మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక్కరికి తప్పదని ఈరోజు ఉద్యోగ విరమణ పొందుతున్న అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వారి శేష జీవితం ఆనందంగా గడపాలని కోరుకుంటున్నానని ఆమె తెలిపారు. అనంతరం అదనపు కమిషనర్ ఉద్యోగ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించి , పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఉద్యోగులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ ను సుమారు రూ ఒక కోటి 39క్షలను అందించడం జరుగుచున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె .కనకమహాలక్ష్మి, యుసిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ పి ప్రసన్న వాణి ,డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శాంతి కుమారి, ఎ . ఒ.అప్పలనాయుడు, ఏపీడీలు, సూపరింటెండెంట్లు సన్యాసిరావు ,రియాజ్ అధికారులు ,ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ నగదు బహుమతులు




**సంతబొమ్మాళి, జులై 31, మేజర్‌న్యూస్:** బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 2024-25 సంవత్సరాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు తరగతి వారీగా ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందినవారికి 5500 రూపాయలు నగదు బహుమతులు సంస్థ ప్రాజెక్ట్ చైర్మన్ సి వి రాజా, డైరెక్టర్ జయకృష్ణ రెడ్డి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మాధవరావు, ఉపాధ్యాయ సిబ్బంది, చేతులపై ఇవ్వడం జరిగింది. అలాగే ప్రతి ఏడాది 15 మంది అనాథ నిరుపేద, దివ్యంగా, క్రీడా, ప్రతిభ విద్యార్థులకు జూన్ నెల వస్తువులుగా స్టేషనరీ ఐటమ్స్ ఇవ్వడం జరిగింది. ఈ ఏడాది నుండి ప్రతి ఎక్సమ్ లో ప్రతిభ చూపిన వారికీ తరగతి వారీగా బెస్ట్ 10 కు బహుమతులు గోల్డ్ స్టార్ అవార్డ్స్ ఇస్తామని ప్రకటించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి అడుగు...

### - ఎమ్మెల్యే ఎంజీఆర్



**మెలియాపుట్టి, జులై 31, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెలియాపుట్టి మండలంలో కోసమాల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని అన్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలు నమ్మి మోసపోవద్దు అన్నారు. పేద ప్రజల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కోసమాల పిఎసిఎస్ అధ్యక్షులు. సలాన మోహనరావు, మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, బైరసింగి దినకర్, బొచ్చు ప్రసాదరావు, బసవ పరమేశ్వర రెడ్డి, వెంకటరావు , రవ్వల గణపతి రావు,తదితరులు పాల్గొన్నారు.

## మంచివాడు సీనియర్ అసిస్టెంట్ తిరుపతిరావు



**మెలియాపుట్టి, జులై 31, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల ప్రజా పరిషత్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఎస్. తిరుపతి రావు గురువారం పదవీ విరమణ పొందారు. ఆయనకు ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఎస్. తిరుపతిరావు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఆయనకు సాలువుతో సత్కరించి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు.ఎంపీడీవో నర్సింగ్ ప్రసాద్ మాట్లాడుతూ.. సీనియర్ అసిస్టెంట్ తిరుపతిరావు మంచివాడని తన విధులు అంకితభావంతో పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో. తారకేశ్వరి , సూపర్డెంట్ రాజేశ్వరి, గౌరీ నాయుడు, మురళి, శాంతి ,భాస్కరరావు తదితరులు ఉన్నారు.

## డా బి ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్స్ కొరకు దరఖాస్తులు

ఈ క్రింది విధముగా ఖాళీల వివరాలు :

| వ.సం | జిల్లా | పాఠశాల/కళాశాల పేరు | 5 వ తరగతి | జూనియర్ ఇంటర్ |
|---|---|---|---|---|
| 1 | విశాఖపట్నం | శ్రీకృష్ణాపురం (బాలురు) | 29 | MPC – 15, BiPC - 21 |
| 2 | విశాఖపట్నం | మేఘాద్రిగెడ్డ (బాలికలు) | 40 | MPC – 13, BiPC - 0 |
| 3 | విశాఖపట్నం | సి.ఒ.ఇ. మధురవాడ (బాలికలు) | 54 | MPC – 20, BiPC - 09 |
| 4 | అనకాపల్లి | దేవరాపల్లి (బాలురు) | 37 | MPC – 11, BiPC - 22 |
| 5 | అనకాపల్లి | సబ్బవరం (బాలురు) | 32 | MEC – 32, CEC - 17 |
| 6 | అనకాపల్లి | గొలుగొండ (బాలురు) | 58 | MPC – 07, BiPC - 14 |
| 7 | అనకాపల్లి | నక్కపల్లి (బాలికలు) | 37 | MPC – 21, BiPC - 0 |
| 8 | అనకాపల్లి | కోనాం (బాలికలు) | 53 | MPC – 31, BiPC - 14 |
| 9 | అనకాపల్లి | నర్సీపట్నం (బాలికలు) | 0 | MPC – 05, BiPC - 05 |
| 10 | అనకాపల్లి | తాళ్ళపాలెం (బాలికలు) | 24 | MPC – 09, BiPC - 0 |
| 11 | అనకాపల్లి | కొక్కిరాపల్లి (బాలికలు) | 29 | MPC – 05, BiPC - 0 |

ప్రవేశము కోరు SC విద్యార్థిని విద్యార్థులు మాత్రమే పైన తెలిపిన Dr B.R. అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాలల్లో నేరుగా సంప్రదించి ప్రవేశము పొందగలరు.

**సబ్బవరం, జూలై 31, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం లో డా బి ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి మరియు జూనియర్ ఇంటర్మీడియట్ SC విద్యార్థిని విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్ కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల వారి ఆద్వర్యంలో నడపబడుచున్న డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాలల్లో 2025-26 విద్యాసంవత్సరమునకు గాను విశాఖపట్నం జిల్లా పరిధిలో గల 3 గురుకులాల్లో మరియు అనకాపల్లి జిల్లా పరిధిలో గల 8 గురుకులాల్లో 5వ తరగతి లో మరియు ఇంటర్మీడియట్ లో SC విద్యార్థిని విద్యార్థుల మిగుల సీట్ల భర్తీ కొరకు సంబందిత ప్రిన్సిపాల్స్ స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు ఈ రెండు జిల్లాల గురుకులాల సమన్వయకర్త యన్. రామకృష్ణ గారు తెలిపారు.

## సమయపాలనతో విది నిర్వహణ, నిబద్ధత అప్పలనాయుడు సొంతం ...



**జలుమూరు, జూలై 31, మేజర్‌న్యూస్:** జలుమూరు ఎంపీడీవో కొమరాపు అప్పలనాయుడు పదవీ విరమణ సందర్భముగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆయనకు దుస్సాలవులతో గణముగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమయపాలనతో కూడిన విధులను నిర్వహించిన వ్యక్తి అప్పలనాయుడు అని కొనియాడారు. తన విధి నిర్వహణలో అంకితభావంతో సేవలు చేయడం వలన ప్రజలు మన్నలను పొందినట్లు పేర్కొన్నరు. పదవీ విరమణ పొందిన అప్పలనాయుడు తండ్రి కొమరాపు భాస్కరరావు ఉపాధ్యాయ వృత్తిలో వృత్తే ధర్మముగా పాటించి అనేకమందికిత్రోవలు చూపెట్టారు. తండ్రికి మించిన తనయుడిగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించాడు అని పలువురు కొనియాడారు. అప్పలనాయుడు ఇక్కడ సూపరిండెంట్ గా అనంతరం ఎంపీడీవో గా అందరి మన్నలను పొందారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వెలమల రాజేంద్ర నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, మార్కెట్ కమిటీ అధ్యక్షులుతత్ర బలరాం, సర్పంచ్ లు పంచ రెడ్డి రామచంద్ర రావు, తమ్మన్న గారి సతీష్, బగ్గు గోవిందరావు, అధికారులు జిల్లా విజిలెన్స్ అధికారి లవ రాజు, ఎమ్మార్వో జే రామారావు, డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వివిధ మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ అవుతున్న వైసిపి టిడిపీలోకి వలసలు



**ఆనందపురం, జూలై 31 మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని భీమిలి నియోజకవర్గం గంటా శ్రీనివాసరావు నాయకత్వంపై విశ్వాసంతో పలువురు నాయకులు పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. గురువారం రామవరం గ్రామంలోని కాకర్లపూడి వరహాల రాజు, శ్రీకాంత్ రాజు స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. గంటా శ్రీనివాసరావును నాయకత్వంలో పని చేయాలనే నిశ్చయంతో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నేలతేరు గ్రామానికి చెందిన పాలవలస ఎంపీటీసీ రైతు శ్యామల, వెంకట్రావు దంపతులు, గండిగుండం మాజీ పార్టీ అధ్యక్షుడు మధుపాడ శ్రీనివాసరావు, మాజీ వార్డు మెంబర్ కరకాన సత్తిబాబు, పాలవలస ఎంపీటీసీ సభ్యురాలు రౌతు శ్యామల, ఉపసర్పంచ్ చందక ఎల్లారావు, సీనియర్ నాయకులు రౌతు పెద్ద వెంకట్రావు, కంచి బోయిన తమ్ము నాయుడు తదితరులు వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గన్ రెడ్డి రమేష్, మాజీ సర్పంచ్ కాకర్లపూడి సీతారామరాజు, కనమాం సర్పంచ్ ఆబోతు అప్పలరాము, మదపాడ సత్తిబాబు, నిమ్మల అప్పలరాజు రెడ్డి, సబ్బవరపు శ్రీను, కొయ్య శ్రీను తదితర నాయకులు సమక్షంలో పార్టీలోకి కొత్తగా చేరిన నేతలకు వారు స్వాగతం పలికారు.

## సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి షియాజ్ ఖాన్



**నర్సీపట్నం, జూలై 31, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్) పి షియాజ్ ఖాన్ గురువారం నర్సీపట్నం సబ్ జైలును సందర్శించారు. సబ్ జైలులోని ఖైదీలతో ఆయన మాట్లాడి వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు రెగ్యులర్ గా వస్తున్నారా? మంచి భోజనం అందిస్తున్నారా? ఇక్కడ వసతులు ఏ విధంగా ఉంటున్నాయి అనే విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. కేసు వాదించడానికి లాయర్ ను పెట్టుకునే స్తోమత లేని వారు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కి తెలియజేస్తే ఉచితంగా లాయర్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట న్యాయ సేవా సంస్థ అధికారిణి, వాలంటీర్లు పి ఎల్ వి లు శివ ప్రసాద్ , జయప్రకాష్ , ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంచి వైద్యుల అక్రమాలపై ప్రత్యేక బృందం దాడులు



**జిల్లా కలెక్టర్ అందిన సంచి వైద్యుల నివేదిక**

**జిల్లాలో దాడులు విస్తృతం చేస్తున్న బృందం**

**ఏ అర్హతలు లేకుండా వైద్యం పేరుతో దోపిడీ**

**తెలిసి తెలియని వైద్యంతో ప్రాణాలహరిస్తున్న సంచి డాక్టర్లు.?**

**లిపలుచోట్ల కేసు నమోదు , కలెక్టర్కు నివేదిక**

**మక్కువ , జూలై 31, (మేజర్ న్యూస్):** కనీస అర్హత లేకుండా , వైద్యంపై పరిజ్ఞానం లేకుండా అమాయకులను దోచుకోవడమే కాకుండా , తెలిసి తెలియని వైద్యంతో వారి ప్రాణాలను హరిస్తున్న సంచి వైద్యులపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రత్యేక బృందం దాడు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికీ మన్యం జిల్లాలో మండలాల వారి సంచు వైద్యుల నివేదిక జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ కు చేరింది. కలెక్టర్కు అందరు నివేదికపై ఇప్పటికే సంచి వైద్యులు పై దాడి నిర్వహించేందుకు మండలాల వారి ప్రత్యేక బృందాన్మి జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ బృందంలో మండల మేజిస్ట్రేట్ (తహసిల్దార్) తో పాటు , సంబంధిత పిహెచ్సి వైద్యాధికారి , పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు ఉంటారు. కొంతమంది సంచి వైద్యులు కనీస అర్హత లేకుండా ఇష్టారాజ్యంగా అమాయకులకు వైద్యం చేస్తూ , దోపిడీ చేయడమే కాకుండా , వారి ప్రాణాలను హరిస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో అయితే ఈ దోపిడీకి అంతేలేకుండా పోతుంది. ఇందులో కొంతమంది పి ఎం పి, ఆర్ఎంపి సర్టిఫికెట్లు పొంది తమకున్న పరిజ్ఞానంతో ప్రథమ చికిత్స చేస్తున్నప్పటికీ , మరి కొంతమంది కనీస పరికరం లేకుండా సంచిని చేతబట్టి , తెలిసి తెలియని వైద్యం చేస్తూ దారిదోప్పిడికి పాల్పడ్డమే కాకుండా, వారి ప్రాణాలను హరిస్తున్నారు. ఇటువంటి సంఘటనలు మండలాల్లో కో కోలాలుగా ఉన్నాయి. అంతేకాకుండా వీరి సంచుల్లో కనీస పరిజ్ఞానం లేని మందుల కిట్లుగా ఉంటున్నాయి. దోపిడీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న సంచి వైద్యులపై దాడులకు కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సంచి వైద్యుల ఆగడాలను అరికట్టేందుకు ప్రత్యేక వైద్య బృందాలతో దాడులు నిర్వహిస్తున్నారు. ఈ దాడులు ఇప్పటికే కొన్నిచోట్ల సంచి వైద్యులు అక్రమాలు బయటపడటంతో కేసులు నమోదు చేస్తున్నారు.

## సుపరిపాలన తొలి తెలుగు కార్యక్రమంలో పాల్గొన్న సుజయ్ నాయన



**బొబ్బిలి, జూలై 31: మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం కొత్తపెంట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మాజీ మంత్రివర్యులు, జోన్ 2 కోఆర్డినేటర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు చేపట్టారు. తొలి అడుగు కార్యక్రమంలో పెద్దఎత్తున తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు. సుజయ్ కృష్ణ రంగారావు కొత్తపెంట గ్రామంలో ఇంటింటికి చేరుకొని ఏడాదిలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కచ్చితంగా పెన్షన్లు ఒకటో తారీకుకి ఇవ్వటమే కాకుండా ఆగస్టు ఒకటో తేదీ నుంచి అనేక కొత్త పెన్షన్లు కూడా పెద్ద సంఖ్యలో మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదానీ సుజయ్ అన్నారు.ప్రజలు సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి పూర్తి దృష్టి సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం బలంగా పనిచేస్తుందని అన్నారు. జగన్ హయంలో జరిగిన మద్యం కుంభకోణం అతిపెద్ద కుంభకోణమని సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసిన నిర్వాహకం ఇప్పటికే నిరూపణ చేయడం జరిగిందని తెలిపారు. పెద్ద మొత్తంలో నగదు హైదరాబాదులో ఒక ఫామ్ హౌస్ లో దొరకటం దానికి ఉదాహరణని అన్నారు. వేలాది కోట్లు కుంభకోణనికి పాల్పడ్డ సంబంధిత వ్యక్తులతో పాటు జగన్మోహన్ రెడ్డిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అధికారుల్ని బెదిరించే స్తితికి జగన్ చేరుకున్నాడని. కాబోయే సీఎం అంటూ పగటికలలు జగన్ కంటున్నాడని సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్లాడ భాస్కరరావు, వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ

**ప్రజలకు ముంచిన చంద్రబాబు ప్రభుత్వం: జోగారావు**



**పార్వతీపురం, జులై 31, మేజర్ న్యూస్ :** చంద్రబాబు ప్రభుత్వం నమ్మించి ముంచిన ప్రభుత్వం అని పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఏద్దేవా చేసారు. జోగారావు సారధ్యంలో పార్వతీపురం మండలం, తాళ్ళబురిడి గ్రామంలో నేడు స్థానిక జడ్పీటీసీ బలగ రేవతమ్మ, బలగ నాగేశ్వరరావు ల అధ్యక్షతన ఇంటింటికి వంచన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుపుకుని వారికి కూటమి ప్రభుత్వం 14నెలల పాలనలో సూపర్ సిక్స్ హామీలు అన్నీ అందాయా లేదా అని అడగగా అందలేదు అని, ఏ పథకమూ రాక తామంతా చాలా ఇబ్బందుల్లో ఉన్నామని వాపోయారు, మీ పక్షాన నిలిచి, మీ తరుపున పోరాడి మీకు న్యాయం జరిగేలా చూడాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మమ్మల్ని మీ వద్దకు పంపించి మీ తరఫున పోరాడి మీకు ఈ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి మీకు న్యాయం చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రతిపక్షంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరుగుతుందని అందుకే ఈరోజు నేను మా పార్టీ నాయకులు అంతా మీ ఇల్లవద్దకు రావడం జరిగినది అని తెలిపారు.అనంతరం గ్రామంలో ప్రజల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో జోగారావు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ఇంటింటికి వంచన చేసింది అని, 143 మోసపూరిత హామీలతో గెలిచిన అంతరం హామీల అమలు చేయకుండా ప్రజలను మభ్య పెట్టారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, జడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ బి రవికుమార్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి మువ్వల సత్యం నాయుడు, గ్రామ సర్పంచ్ చప్ప రామకృష్ణ, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు మడక విశ్వనాథం, యాండ్రాపూ తిరుపతిరావు, బంకపల్లి వాసుదేవరావు, చందాన శివాజీ, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు బలగ నాగేశ్వరరావు, ఏస్ వెంకటరమణ, వివిధ గ్రామాల సర్పంచ్లు యాళ్ళ ప్రతాప్, గండి శంకరరావు, పెండ రమణ, బడే శ్రీరంజన్, గొర్జి రాజు, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు, ఎగిరెడ్డి రమణ, మర్రాపు వాసుదేవరావు, ఎస్ కృష్ణ, తాడూరు సోములమ్మ, మండల పార్టీ ప్రజా ప్రతినిదులు మజ్జి శేఖర్, భూపతి శేఖర్, చింతల ప్రసాద్, తొడబండీ రవికుమార్, మహాపాత్రూ గణేష్, భూతల వెంకటరమణ, తేల్లి రామస్వామి, ఉరిటి అప్పల నాయుడు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పెద్దలు తదితరూలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉద్యోగ విరమణ సత్కారం



**బొబ్బిలి, జూలై 31: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండల విద్యాశాఖాధికారిగా సుదీర్ఘ కాలం గా పనిచేసి పదవీవిరమణ పొందిన చల్ల లక్ష్మణరావు దంపతులకు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు దుస్సాలువాలతో సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియచేసారు ఈ నేపథ్యంలో ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు మాట్లాడుతూ మండల విద్యా శాఖాధికారిగా ఆయన చేసిన సేవలు పూడ్చలేనివాని అవి చిరస్మరణీయంగా ఉపాధ్యాయుల హృదయాల్లో నిలిచి ఉంటాయనిఅన్నారు. వారి సేవలను కొనియాడారు కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్,, మోసెస్, శివ, మహేష్, రామా రావు, కృష్ణ దాస్, అర్ ఎన్ రాజు ,చిన్నా రావు చెంచు నాయుడు ఎపిటీఎఫ్,యు టి ఎఫ్, యెస్ టి యు తదితర శ్రేణులు పాల్గొన్నారు.

# 109 ఎకరాల భూమి ఉందంట- కానీ నేనైతే మత్స్యకారినే!

**- నా భూమి రెవెన్యూ అధికారులు నాకు వెంటనే అప్పజెప్పాలి**

**- లేకుంటే నాకు మత్స్యకారుల భరోసా ఇప్పించండి**



**అచ్చుతాపురం, జులై 31, మేజర్‌న్యూస్:** మండలంలో పూడిమడక, గ్రామంలో వేట నిషేధ కాలంలో ప్రభుత్వం అందించే మత్స్యకార భరోసా రాలేదని పూడిమడక గ్రామానికి చెందిన కొవిరి బండయ్య పూడిమడక సచివాలయం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. బండయ్య తెలిపిన వివరాల ప్రకారం, ఆయన భార్య దేవి పేరున చోడపల్లి రెవెన్యూ కార్యాలయంలో ఆన్లైన్‌లో 109 ఎకరాల భూమి నమోదు అయిందని, అయితే ఆయనకు మత్స్యకార భరోసా ఇప్పటివరకు లభించలేదని వాపోయారు. "నా భార్య పేరున ఉన్న 109 ఎకరాల భూమి ఆన్లైన్‌లో కనిపిస్తుంది. కానీ నాకు మత్స్యకార భరోసా ఎందుకు రాదు? ఇది అధికారుల నిర్లక్ష్యం" అని బాధ వ్యక్తం చేశారు. భూమి నమోదు లోపం వల్ల ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడినట్లు తెలిపారు. ఈ సమస్యపై అనేకసార్లు సంబంధిత అధికారుల వద్దకు వెళ్లినా, ఎలాంటి పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానికులు, మత్స్యకార సంఘాలు ఈ వ్యవహారాన్ని గమనించి, వెంటనే తగిన చర్యలు తీసుకొని, న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నారు. "పేద, సాధారణ మత్స్యకారుల హక్కులను ఎప్పటికీ కాపాడాలి. నిర్లక్ష్యం మళ్లీ మళ్లీ అడ్డుకోవాలి" అని వారు పేర్కొన్నారు. ఈ సమస్య వెంటనే పరిష్కారమై, వేట నిషేధ కాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాస్తవ మత్స్యకారులకు తగిన భరోసా అందించాలని ప్రజలు, మత్స్యకారులు గట్టిగా కోరుతున్నారు.

## పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**కశింకోట, జులై 31, మేజర్‌న్యూస్:** కశింకోట మండలం లోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11కెవి నరసింగపల్లి సబ్ స్టేషన్ మరియు 33/11కెవి కన్నురుపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని ప్రీ మాన్సూన్ ఇన్స్పెక్షన్ చెట్లు తొలగించే పనులు కారణంగా 1వ తేదీన శుక్రవారం పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ ఎస్. రామకృష్ణ తెలిపారు. ఉదయం 08గంటల నుండి 2 గంటల వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని చింతల పాలెం, నరసింగపల్లి, జె తుని, ఎన్ జి పాలెం, త్రిపురువానిపాలెం, అచ్యుతాపురం చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమ్మదలపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవాని పాలెం,ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగు తుని, చిన్న యెనుగుతుని, కన్నురుపాలెం,పాత కన్నురుపాలెం, తీడ, చరకం,జి.భీమవరం, సింగవరం,అచ్చెర్ల, కొత్త అచ్చెర్ల,మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాల పరిధిలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ వినియోగదారులకు విద్యుత్ వేళలు మార్పులు ఉదయ 4 గంటల నుండి 8 గంటల వరకు మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఇవ్వబడిందని తెలిపారు. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందని రామకృష్ణ కోరారు.


## మహిళా రైతు బజార్లను సందర్శించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంబాయి



**గాజువాక, జులై 31, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజవర్గంలో ఉన్నటువంటి మహిళా రైతుబజార్లను గురువారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి సందర్శించారు. గాజువాక మహిళా రైతుబజారు మరియు స్టీల్ ప్లాంట్ టౌన్షిప్‌లో గల మహిళా రైతు బజార్ ను సందర్శించారు ఈ కార్యక్రమంలో రైతులు, వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క షాపుకెళ్లి సమస్యలను అడిగి మహిళా రైతుబజార్లో సదుపాయాల గురించి మౌలిక వసతుల గురించి మాట్లాడడం జరిగినది గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ నాయకత్వంలో రైతు బజార్లు ఇంకా మెరుగుపడతాయని స్వర్ణపుడి రాంబాయి చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, 66 వార్డు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, మైనార్టీ సెల్ నాయకులు ఆన్సర్ వల్లి, సాయిరాం, 78వ వార్డు ఇన్చార్జి దీప్తి, కొనగంటి లెనిన్ బాబు, మోతి, గుమ్మడి నరేంద్ర కుమార్, అర్గుల మణికుమార్, స్వర్ణపుడి సత్యనారాయణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ





**ఆరిలోవ, జులై 31, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా చిన్నంశెట్టి రాజు, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, విశాఖపట్నం వారి సూచనల మేరకు కార్యాచరణ ప్రణాళిక 2025-2026 లో భాగంగా సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విశాఖపట్నం ఆర్. సన్యాసినాయుడు గురువారం ఓల్డ్ డైరీ ఫార్మ్, విశాఖపట్నం దగ్గర గల బాలికల గృహం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహం ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, అక్కడి వసతులు, పరిస్థితులను నిశితంగా పరిశీలించారు.కార్యదర్శి ముందుగా బాలికల గృహాన్ని సందర్శించి, అక్కడ నివసిస్తున్న బాలికలకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. వారికి అందిస్తున్న ఆహారం, పరిశుభ్రత, వైద్య సేవలు, విద్యా సౌకర్యాలు, భద్రత తదితర అంశాలను క్షుణ్ణ క్షుణ్ణంగా పరిశీలించారు. బాలికలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, హాస్టల్ నిర్వహణ తీరుపై తీరుపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా, బాలికలకు పౌష్టికాహారం అందించాలని, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని, అత్యవసర సమయాల్లో వైద్య సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహం ను సందర్శించిన కార్యదర్శి, అక్కడ విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, ఆహారం, పారిశుధ్యం, విద్య, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. హాస్టల్ వార్డెన్తో మాట్లాడి, విద్యార్థుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా 'లోపాలు లోపాల ఉంటే వాటిని వెంటనే సరిదిద్దాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

## ఘనంగా కరణం ధర్మశ్రీ జన్మదిన వేడుకలు



**అచ్చుతాపురం, జూలై 31, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ మంత్రి కరణం ధర్మశ్రీ 56వ జన్మదిన వేడుకలు గురువారం అచ్చుతాపురం మండలంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మాజీ ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తి రాజు కార్యాలయంలో మండల వైసీపీ అధ్యక్షుడు దేశం శెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదినాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కరణం ధర్మశ్రీ చేపట్టిన సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసలు కురిపించారు. ఆయన నాయకత్వాన్ని కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, జడ్పిటిసి లాలం రాంబాబు, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు సియద్రి బుజ్జి, మండల యువజన అధ్యక్షుడు గొంగోలి శీను, ఎంపీటీసీలు శనివాడ జువ్వల నాయుడు, రావి నాగలక్ష్మి శోభన్ బాబు, సర్పంచులు పంచదార్ల పైడిరాజు, మోటూరు సంజీవ్, పీల నర్సింగరావు, రాజాన నాయుడు బాబు, భీమిలి వెంకటేశ్వరరావు, మాజీ డిసిసిబి చైర్మన్ శెట్టి నాగేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సుదర్శన హోమం



**గాజువాక, జులై 31, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు గాజువాక గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన శ్రీ సుదర్శనుల తిరునక్షత్ర మహోత్సవము వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో సుదర్శన హోమం, అభిషేకం, ప్రత్యేక పూజలు వేద పండితులు మంత్రోచ్చారణలతో అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూ ధర్మ రక్షణ సమితి అధ్యక్షురాలు కొత్తలంక భువనేశ్వరి శర్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ముఖాన వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయాలలో గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటి అని అన్నారు. స్వామివారికి సుదర్శన హోమం అభిషేకాలు చేయడం ద్వారా భక్తులకు, గ్రామానికి ఎంతో శుభదాయకమని అన్నారు. వెంకటేశ్వర స్వామి కురిసిన వారికి కోరిన కోర్కెలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లాభాల భవాని ప్రసాద్, ఉషారాణి, హిమజ, చిట్టమ్మ, సత్యవతి, నాగమణి, చిన్నమ్మలు, పెంటకోట రాజు, సంతోష్ మరియు భక్తులు పాల్గొన్నారు